15-11Pg1exHMNWJQEBPRCKLTV.qxd:15-11Pg1exHMNWJQEBPRCKLTV.qxd 1/1/02 8:19 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

పద్మావతి డిగ్రీ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య 2లో

నటి కస్తూరికి మద్రాసు హైకోర్టు బెయిలు తిరస్కృతి 5లో

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

15-11-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 287 పేజీలు: 14 వెల: 6.50



## ప్రధాని మోడీకి డొమినికా అత్యున్నత పురస్కారం

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ప్రధాని నరేంద్రమోడీకి మరో అరుదైన పురస్కారం లభించింది. నరేంద్ర మోడీకి కామన్వెల్త్ ఆఫ్ డొమినికా తమ దేశ అత్యున్నత జాతీయ అవార్డును వెల్లడించింది. కొవిడ్ సమయంలో డొమినికాకు అందించిన సహకారాన్ని గుర్తిస్తూ ఈపురస్కారాన్ని అందచేయ నున్నట్లు తెలిపింది. ఇరు దేశాలమధ్య సంబంధాలను బలోపేతంచేయడానికి మోడీ విశేష కృషి చేసినట్లు ఆదేశం ప్రకటించింది. గయానాలో జరిగే ఇండియా కరికోమ్ సదస్సులో ఆ అవార్డును ప్రధానం చేస్తామని తెలిపింది. ఈనెల 19 నుంచి 21 మధ్య ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. 2021 ఫిబ్రవరిలో ప్రధానిమోడీ డొమినికాకు 70వేల డోసుల కొవిడ్‌వ్యాక్సిన్‌ను పంపించారు. >>2

# పదవికి గౌరవం రఘురామ



గురువారం రఘురామకృష్ణరాజును పోడియం వద్దకు తీసుకుని వెళ్లి అభినందిస్తున్న సిఎం చంద్రబాబు

### డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన కనుమూరు రాఘురామ కృష్ణరాజును అభినందించిన సిఎం చంద్రబాబు

### కక్ష సాధింపులతో ఏ నాయకుడిని ఎవరూ బెదరించలేరు..

### అన్ని కష్టాలను ఎదుర్కొని ఉన్నత స్థాయికి రఘురామ వచ్చారు: సిఎం

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** కక్ష సాధింపులు, దౌర్జన్యాలతో ఏ నాయకుడిని ఎవ్వరు బెదిరించలేరని సిఎం చంద్రబాబు అన్నారు. చట్టాలను అక్రమంగా దుర్వినియోగం చేసిన వారు అందుకు ఫలితం అనుభవించాల్సి ఉందేన్నారు. ఎటువంటి అడ్డంకి, కష్టం, వేధింపులు వచ్చినా తట్టుకునే వారే రాజకీయాల్లో మంచి నాయకునిగా ఎదుగుతారన్నారు. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా టీడీపీ శాసనసభ్యుడు రఘురామకృష్ణ రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన ప్రసంగంలో చంద్రబాబు... రఘురామను ఒక పోరాట యోధుడిగా, ధైర్యసాహసాలకు మారుపేరుగా అభివర్ణించారు.

అనంతరం సిఎం చంద్రబాబుమాట్లాడుతూ.. తాను జైల్లోఉన్న సమయంలో.. తనరూంలో సిసి టీవీలు పెట్టి రిమోట్ ద్వారా చూడాలనుకున్నారన్నారు. అయితే గతంలో రఘురామరాజు విషయంలో ఆయన్ను కొడుతూ వీడియో కాల్‌లో చూసారన్నప్పుడు అలా జరగుతుందా? అని అనుకున్నానని చెప్పారు. కానీ తనకు అదే జరిగే సరికి నమ్మాల్సి వచ్చిందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ తరహా ఘటనలు ఎక్కడైనా చోటు చేసుకున్నాయా? అని పరిశీలిస్తే.. ఇటువంటి వ్యక్తి కొలంబియాలో ఉన్నాడని తెలిసిందని.. అతడి పేరు ప్యాబ్లో ఎస్కోబార్ అని చెప్పారు.ఆ దేశంలోనే అత్యంత ధనికుడిగా, దుర్మార్గుడిగా ఖ్యాతి గాంచాడన్నారు. ప్రపంచంలో 80 శాతం కొకైన్ ఆయనే తయారు చేసి.. సరఫరా చేసే వాడని తెలిపారు. ఇక్కడ ఈయన్నిచూస్తే.. డ్రగ్స్, గంజాయి వచ్చిందని వివరించారు. రానున్న రోజుల్లో >>2

## జూ. కాలేజిల్లో ఉత్తీర్ణత పెంచుతాం

### - మంత్రి నారాయణ



**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వజూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు పూర్తి సహకారం అందిస్తామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఇందుకు నారాయణ విద్యాసంస్థలు నుంచి పూర్తి మద్దతును ఇస్తామని, వారికి పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ కూడా నారాయణ గ్రూప్ నుంచి అందిస్తామని అన్నారు...ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృతికాశుక్లా వినతి మేరకు మంత్రి నారాయణ ఈ నిర్ణయం తీసుకున్నారు. విజయవాడలోని మేరీస్‌స్టెల్లా కాలేజీలోని ఆడిటోరియంలో ఇంటర్ బోర్డు నిర్వహించిన వర్క్ షాప్‌లో మంత్రి నారాయణ పాల్గొని అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృతికా శుక్లాతో పాటు రీజినల్ జాయింట్ డైరెక్టర్లు, ఆర్ ఐవోలు, జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు, ఐదు రీజినల్ సెంటర్లలోని కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులను ఎలా చదివించాలి... ర్యాంకుల సాధనకు ప్రణాళికలు ఎలా ఉండాలి..పోటీ పరీక్షలను తట్టుకునేలా విద్యార్థుల్లో నైపుణ్యాలను ఎలా పెంపొందించాలనే అంశాలపై మంత్రి నారాయణ అధ్యాపకులకు సూచనలు చేశారు.

గతేడాది ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు సాధించిన మార్కులను అడిగి తెలుసుకున్న మంత్రి నారాయణ మార్కులు తగ్గడానికి గల కారణాలేంటని ఆరా తీసారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని...దానికి తగ్గట్లుగానే విద్యార్థులకు అవసరమైన విధంగా విద్యా బోధన చేయాలని సూచించారు. విద్యా >>2

## నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఖరారు అయింది. శుక్రవారం మధ్యాహ్నం 1.00 గంటకు సిఎం చంద్రబాబు ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. అందుకోసం వెలగపూడిలోని సచివాలయం ఎదురుగా ఉన్న హెలి ప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీకి వెళ్లనున్నారు.సాయంత్రం 3:45 గంటలకు ఢిల్లీ చేరుకుంటారు. ఈ ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో ఆయన భేటీ కానున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారితో ఆయనచర్చించనున్నారు.అలాగే ఢిల్లీలోని బిజెపి పెద్దలతో సైతం ఆయన సమా >>2

## ఓఆర్ఆర్, తూర్పు బైపాస్‌కు సీనరేజ్ మినహాయింపు

**విజయవాడ నవంబరు 14ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి చుట్టూ నిర్మిస్తున్న బాహ్య వలయ రహదారి విజయవాడ తూర్పు బైపాస్‌లకు వినియోగించే చిన్నతరహా ఖనిజాలకు సీనరేజ్ ఫీజు తదితరాలను మినహాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. వివిధమెటీరియల్స్‌కు వసూలు చేసే జిఎస్టీలో రాష్ట్ర జిఎస్టీ కేంద్రానికి వెనక్కి ఇచ్చేందుకు వీలు కల్పించారు. ఈ మేరకు రవాణా, ఆర్‌అండ్‌బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే బుధవారం ఉత్తర్వులిచ్చారు. 189 కి.మీ.మేర ఓఆర్ఆర్ 50 కి.మీ మేర విజయవాడ తూర్పు బైపాస్ నిర్మించనుండగా వీటికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించే పరిస్థితి లేదని, భూసేకరణ నిధులనూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కేంద్ర రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ భరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ప్రత్యామ్నాయంగా వీటి నిర్మాణంలో వినియోగించే చిన్నతరహా ఖనిజాలైన మట్టి, గ్రావెల్ ఇసుక, కంకర తదితరాలకు సీనరేజ్‌తోపాటు దానికి అనుబంధంగా ఉండే జిల్లా ఖనిజ నిధి ఖనిజాన్వేషణ నిధి నుంచి మినహాయింపును ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ సమ్మతించింది. అలాగే ఈ రెండు రహదారుల నిర్మాణంలో వినియోగించే స్టీల్, సిమెంట్ తదితరాలకు రాష్ట్ర జీఎస్టీని మినహాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. అయితే రాష్ట్ర జీఎస్టీ మినహాయింపుపై జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో ఆయా మెటీరియల్‌పై వసూలు చేసే జీఎస్టీలో రాష్ట్ర జీఎస్టీ వాటా మన ప్రభుత్వానికి వచ్చాక దాన్ని తిరిగి కేంద్రానికి చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.








1.2L Z Series Engine | Segment-First Electric Sunroof | SmartPlay Pro+ & 360° View HD Camera | Automatic Gear Shift Technology | 6 Airbags Standard Across all Variants

DZIRE

VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP AND BOOK THE DAZZLING - NEW DZIRE TODAY I CALL 1800 102 1800 I WWW.MARUTISUZUKI.COM/DZIRE

**MARUTI SUZUKI AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI**: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Fuel efficiency as certified by test agency under Rule 115 of CMVR 1989. #The claim 'India's Most Fuel-Efficient Sedan' is supported by JATO Dynamics certificate dated 08th October 2024. Terms & Conditions apply. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only. Black glass on the vehicle is due to lighting effect. Car colour shown may vary from actual body colour due to printing on paper. **3 years or 100 000 km whichever is earlier.

15-11pg2exHMNWJQE.qxd:15-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:34 AM Page 1



# అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ ఎన్నిక



డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామరాజును అభినందిస్తున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ నవంబరు 14ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ విషయాన్ని ప్రకటించారు. బుధవారం ఈ పదవికి ఒక్క నామినేషనే దాఖలు కావడంతో రఘురామ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. రఘురామ 2019 ఎన్నికల్లో లోక్‌సభ స్థానం నుంచి వైకాంగ్రెస్‌పార్టీ తరపున గెలిచారు. తర్వాత కొద్ది రోజుల్లోనే వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసారు.అధికారపక్షంలో ఉంటూనే స్వపార్టీ విధానాలపై అభియోగాలు చేసారు.ప్రభుత్వంపై పలు కేసులు ఆయన న్యాయస్దానంలో వేసారు.అప్పటి సిఎం జగన్‌పై పలు అభియోగాలు చేసారు. రచ్చబండ పేరుతో ఎప్పటికప్పుడు అధికార పార్టీ నేతల అవినీతి అక్రమాలపై బహిరంగ ఆరోపణలు చేసారు.దీంతో ఆగ్రహించిన వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఆయనపై రాజద్రోహం కేసు నమోదు చేసి కస్టడీలో చిత్రహింసలు పెట్టిందని ఆరోపణలు వెల్లువెత్తాయి.. జగన్ వ్యవహారాలపై మాట్లాడడం మొదలుపెట్టినప్పటి నుండి ఆయన్ను వైకాంగ్రెస్‌పార్టీ నాయకులు రాష్ట్రంలోకి అడుగుపెట్టనీయకుండా అడ్డుకున్నారు.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పోలీసులచేత పలు కేసులు నమోదు చేసారని రఘురామ న్యాయస్థానంలో ఫిర్యాదు చేసారు.ఆ పరిస్దితుల్లో ఆయన అధిక సమయం దిల్లీకే పరిమితమయ్యారు. 2024 ఎన్నికలకు ముందు వైకాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరిన రఘురామ ఉండి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రఘురామకృష్ణరాజు తనను గతంలో చిత్రహింసలకు గురి చేసిన పోలీసులపై గుంటూరులో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో అప్పట ముఖ్యమంత్రి జగన్‌తోపాటు పోలీసు ఉన్నతాధికారులు నిందితులుగా ఉన్నారు. మరోవైపు జగన్ అక్రమాస్తుల కేసుపై విచారణ వేగవంతం చేయాలని తెలంగాణ హైకోర్టు నుంచి మార్చాలని సుప్రీంకోర్టులో రఘురామ న్యాయపోరాటం చేస్తు న్నారు. ఉపసభాపతిగా ఎన్నికయిన రఘురామ కృష్ణరాజును స్పీకరు అయ్యన్నపాత్రుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్ననాయుడు,సత్యకుమార్ యాదవ్ హోంమంత్రి వంగలపూడి అనిత ,పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్,విద్యామంత్రి లోకేష్ ఎంఎల్‌ఏ విష్ణుకుమార్ రాజు తదితరులు అభినందించారు.వారంతా ఆయనను స్వయంగా పోడియంకు తీసుకుని వెళ్ళడం విశేషం.

## పదవికి గౌరవం రఘురామ

>>గంజాయి విక్రయించినా.. పంట పండించినా తమ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తుందని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో ఎంతో మంది విద్యార్థులు గంజాయి తీసుకొని నాశనం అయిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా నాటి సీఎం వైఎస్ జగన్ మాత్రం స్పందించలేదన్నారు.ఇక 1985లో సుప్రీంకోర్టులో గెరిల్లా దాడులు చేసి 11 మంది న్యాయమూర్తులను సైతం దారుణంగా చంపేశారని గుర్తు చేశారు. అలాగే నాటి ఈ ఎంపీ ట్రిపుల్ ఆర్‌ని సైతం అలాగే చంపేవారన్నారు. కానీ కోర్టులు ఉండ బట్టే ఈయన తప్పించుకో గలిగారని చెప్పారు. ఓ మంత్రి పార్లమెంట్‌లో మాట్లాడాడన్నందుకు అతన్ని చంపేశాడని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో సైతం ట్రిపుల్ ఆర్ ఎదురొడ్డి నిలబెడ్డారన్నారు. ఒక పోరాటం చేసి.. పోరాట యోధుడుగా గెలిచి ఈ కుర్చీలో కుర్చున్నందుకు ట్రిపుల్ ఆర్‌ను ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు.గతంలో ఎవరెంత భయపెట్టాలని చూసినా, వెనుకంజ వేయకుండా, తాను నమ్ముకున్న సిద్ధాంతం ప్రకారం ముందుకెళ్లారని కొనియాడారు. ఆ సమయంలో ఏమాత్రం భయపడి ఉన్నా రఘురామ పరిస్థితి ఎలా ఉండేదో అని వ్యాఖ్యానించారు. కానీ అన్ని కష్టాలను నిబ్బరంగా ఎదుర్కొన్నారని ప్రశంసించారు. ఆనాడు ఎలాంటి కుట్రలు చేయకపోయినా, ఏకపక్షంగా వ్యవహరించి రఘురామపై రాజద్రోహం కేసు పెట్టారని చంద్రబాబు వెల్లడించారు.

2021 మే 14న రఘురామను అరెస్ట్ చేశారని, ఆ రోజు ఆయన పుట్టినరోజు అని తెలిపారు. పుట్టినరోజునే అరెస్ట్ చేసిన పైశాచిక ఆనందం పొందారని, ఒక ఎంపీని అరెస్ట్ చేసి కస్టడీలో చిత్రహింసలకు గురిచేయడం దేశంలో సంచలనం సృష్టించిందని వివరించారు. హార్ట్ సర్జరీ చేసిన వ్యక్తిని ఆ విధంగా టార్చర్ చేయడం గతంలో జరగలేదని అన్నారు. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను... ఇలాంటి ఘటనను ఎప్పుడూ చూడలేదు, వినలేదు... బహుశా ఇదే మొదటిది, చివరిది అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

"ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కుట్ర చేశారంటూ రఘురామపై నాడు రాజద్రోహం కేసు పెట్టారు.కొన్ని మాధ్యమాలతో కలిసి కుట్ర చేశారని ఆరోపణలు మోపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా రఘురామ ఆత్మస్థైర్యం కోల్పోలేదు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో నాటు నాటు పాట ఎంత హిట్టయిందో... రాజకీయాల్లో రఘురామ రచ్చబండ కార్యక్రమాలు కూడా అంతే హిట్టయ్యాయి. ఆయన డిప్యూటీ స్పీకర్ గా నిబద్ధతతో పనిచేస్తారని విశ్వసిస్తున్నాను" అంటూ చంద్రబాబు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## ఉత్తీర్ణత పెంచుతాం

>> ర్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ ఏడాది ఇఎపిసెట్ రాసే విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల నుంచి కోచింగ్ మెటీరియల్ అందిస్తానని చెప్పారు...స్వతహాగా లెక్కల అధ్యాపకుడు అయిన మంత్రి నారాయణ...విద్యార్థులకు లెక్కలు ఎలా బోధించాలనే దానిపై వర్క్ షాప్‌కు హాజరైన అధ్యాపకులకు ఉదాహరణలతో వివరించారు..ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం పెంపునకు మంత్రి నారాయణ సూచనలు ఇంటర్ తరగతుల నిర్వహణ ఎలా ఉండాలి, విద్యార్థులను ఎలా చదివించాలి, సబ్జెక్టుల వారీగా తీసుకోవలసిన ప్రాధాన్యత అంశాలపై సూచనలు చేసిన మంత్రి నారాయణ ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృతికా శుక్లా వినతి మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులకు వర్క్ షాప్‌లో పాల్గొని సూచనలు చేసిన మంత్రిప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా నారాయణ గ్రూప్ నుంచి సహకారం అందిస్తామని వెల్లడించారు.

## ఢిల్లీలో గుండెలు పిండేస్తున్న వాయు కాలుష్యం

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ఢిల్లీలోని వాయునాణ్యత రానురాను తీవ్రస్థాయికి చేరింది. ఇప్పటికీ కూడా తీవ్రస్థాయి కేటగిరీలోనే ఉంది. గురువారం కూడా ఇదేపరిస్థితి నెలకొనడంతో ప్రజలు శ్వాసకోస ఇబ్బందులు, ఆస్తమా వంటి వాటితో విషమపరిస్థితులు ఎదుర్కొంటున్నారు. దట్టమైన పొగమంచు రాజధానిని కమ్మేసింది. ముఖ్యమంత్రి అతిశి సోషల్‌మీడియా పోస్టుపెడుతూ ఐదోతరగతి లోపు స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. ప్రాథమిక పాఠశాలలు ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలని ఢిల్లీప్రభుత్వం నిర్ణయించింది. అలాగే అత్యవసరం కాని నిర్మాణాలు కూల్చివేతలపై నిషేధం ఉంటుంది. దట్టమైన మంచు కురుస్తున్న కారణంగా ఢిల్లీలో ఐదులోపు విద్యార్థులందరికీ సెలవులు ప్రకటిస్తున్నట్లు ముఖ్యమంత్రి అతిశి తన సోషల్‌మీడియా పోస్టులో వివరించారు. పర్యావరణ మంత్రి గోపాల్‌రాయ్ మాట్లాడుతూ కాలుష్యం కట్టడిచేసేందుకు అమలుచేస్తున్న గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్‌ప్లాన్ (గ్రాప్-3)ని అమలు చేస్తున్నట్లుప్రకటించారు. గడచిన రెండురోజులుగా ఈ సీజన్‌లో మొదటిసారి వాయునాణ్యత సూచీ 400కి నమోదయింది. అక్టోబరు 14వ తేదీనుంచి కూడా ఢిల్లీలో వాయునాణ్యత అధమంగాను, అత్యంత అధమంగాను ఉన్నట్లు నమోదయింది. ఇపుడు రానురాను మరింత అధ్వాన్నంగా మారి తీవ్రస్థాయి కేటగిరిలోకి చేరుకుంది. వాతావరణశాస్త్రవేత్తలు కూడా పర్వతశ్రేణుల్లోని హిమపాతాల కారణంగా ఢిల్లీలో అత్యంత కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, దీనివల్ల రాజధాని నగరంలో ఉదయం, సాయంత్రం మొత్తం ఉత్తరభారతంలో తేమస్థాయి పూర్తిగా తగ్గిపోయిందని వెల్లడించారు. సిపిసిబి అంచనాలప్రకారం ఎయిర్‌క్వాలిటీ సూచీ ప్రకారం ఉదయం 9 గంటలకు 428గా నమోదయి తీవ్రస్థాయి కేటగిరికిచేరింది. దట్టమైన మంచు కారణంగా కనీసం 300కుపైగా విమానసర్వీసులు ఆలశ్యం అయ్యాయి. ఫ్లైట్‌రాడార్‌సంస్థ వెల్లడించిన వివరాలప్రకారం 115 ఢిల్లీకి రావాల్సిన విమానాలు,అక్కడినుంచి బయలుదేరవలసిన 226 సర్వీసులకు బ్రేక్‌పడిందని వెల్లడించింది. వాయుకాలుష్యపరంగా చూస్తే మొత్తం ఢిల్లీలోని 39 పర్యవేక్షణ కేంద్రాల్లో 32 ఎక్యూఐ స్థాయిలు 400కిపైబడి ఉన్నాయి. ఆనంద్‌విహార్,ఐజిఐ ఎయిర్‌పోర్టు, మందిర్‌మార్గ్, పట్‌పార్‌గంజ్ వంటిప్రాంతాల్లో 400కిపైబడింది. 24 గంటల ఎక్యూఐ సూచీని చూస్తే 418గా బుధవారం నమోదయింది. అంతకుముందురోజు 334 పాయింట్లు నమోదుకాగా మరింతగా పెరిగింది. ఇప్పటివరకూ నిబంధనలప్రకారంగ్రాప్2 అమలు చేసామని, ఇకపై తీవ్రత దృష్ట్యా గ్రాప్3అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

### THE GOVERNMENT OF BODOLAND
Results of 14/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 058005
2nd Prize Rs.7000/- 26720
3rd Prize Rs.3500/-
04888 06348 14291 23912 31169
33724 57820 72625 87674 91737
4th Prize Rs.200/-
1565 4733 5375 6529 6603
6921 7298 9000 9605 9646
5th Prize Rs.100/-
1011 1994 4420 4791 6236
7212 7985 8264 8810 9254
6th Prize Rs.50/-
0152 1771 4080 6081 7514 8704
0170 1807 4098 6281 7525 8765
0249 1918 4373 6337 7598 8887
0315 1961 4428 6490 7680 8991
0334 2059 4546 6565 7727 9081
0467 2071 4593 6616 7794 9096
0474 2841 4652 6708 7875 9114
0816 2883 4678 6939 7904 9142
0882 3073 4694 6958 7924 9320
0984 3449 4765 6959 7926 9396
1390 3504 4823 6977 7995 9544
1405 3630 4877 7019 8134 9547
1581 3700 4990 7112 8348 9606
1598 3805 5438 7135 8359 9972
1607 3943 5632 7175 8548 9983
1686 3995 5790 7251 8589
1713 4041 5928 7274 8686

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 974457
2nd Prize Rs.7000/- 43931
3rd Prize Rs.3500/-
02411 29629 30156 63827 64885
69163 69949 78473 83838 92006
4th Prize Rs.200/-
0040 0395 2860 2916 3434
4659 4689 4899 5433 9725
5th Prize Rs.100/-
1638 2815 3338 3372 4038
4049 4398 5848 5909 6888
6th Prize Rs.50/-
0186 1692 3146 5140 6715 8234
0267 1701 3169 5161 6772 8668
0285 1833 3297 5190 6960 8710
0432 1978 3395 5356 7044 8748
0494 2053 3508 5416 7069 8780
0640 2098 3816 5539 7310 8887
0700 2105 3824 5593 7349 8922
0923 2110 3916 5625 7371 9195
0962 2329 3961 5804 7425 9275
0975 2482 4248 5819 7669 9312
1095 2517 4296 6070 7743 9322
1232 2749 4300 6089 7876 9455
1368 2922 4577 6192 7893 9490
1520 2963 4638 6196 7924 9704
1533 2972 4701 6223 8040 9730
1648 3068 4709 6312 8041
1677 3074 4838 6541 8233

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 119562
2nd Prize Rs.7000/- 23879
3rd Prize Rs.3500/-
06806 16668 27749 32164 58697
62034 62158 71099 92297 93908
4th Prize Rs.200/-
0237 2683 4064 4215 4602
4745 4898 7847 9062 9356
5th Prize Rs.100/-
2280 3341 4927 5013 5550
5589 5723 5937 7246 8149
6th Prize Rs.50/-
0201 2015 3408 5016 6678 8289
0227 2067 3422 5157 6837 8627
0361 2072 3591 5382 7105 8772
0373 2302 3648 5404 7134 8891
0687 2359 3783 5666 7157 8932
0879 2414 3970 5687 7277 9077
0982 2485 4101 5702 7311 9115
1034 2669 4141 5760 7405 9189
1154 2783 4142 5934 7425 9284
1182 2899 4148 6371 7480 9489
1431 2927 4166 6376 7657 9498
1468 3034 4201 6421 7731 9553
1647 3070 4206 6423 7881 9560
1663 3124 4465 6590 7939 9894
1748 3188 4581 6636 7945 9927
1835 3309 4902 6655 8063
1982 3393 4970 6662 8230

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 637322
2nd Prize Rs.7000/- 16601
3rd Prize Rs.3500/-
06508 10317 20200 33620 52070
60580 77776 84267 89680 90998
4th Prize Rs.200/-
2116 2618 4073 4123 5406
7540 7625 9158 9296 9784
5th Prize Rs.100/-
0968 1188 2992 3200 3923
6701 7413 8897 9109 9727
6th Prize Rs.50/-
0007 1174 2667 4777 6967 8520
0147 1221 2850 4828 7037 8556
0269 1418 2948 4835 7222 8574
0283 1498 3244 5018 7439 8682
0323 1586 3288 5133 7576 8690
0361 1821 3635 5398 7715 9051
0438 1921 3806 5553 7724 9061
0465 1952 4104 5594 7759 9209
0480 1978 4153 5665 7826 9272
0541 2107 4233 5724 7863 9462
0684 2136 4348 6037 7925 9502
0690 2268 4512 6268 8009 9686
0710 2288 4539 6357 8057 9733
0735 2384 4633 6386 8153 9758
0783 2484 4676 6438 8212 9839
0885 2541 4681 6723 8237
1003 2543 4682 6909 8492

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 352624
2nd Prize Rs.7000/- 96075
3rd Prize Rs.3500/-
02076 02348 04119 40321 42131
56028 59278 69016 78759 82313
4th Prize Rs.200/-
1467 2082 2584 2866 3685
4219 6846 7881 9346 9769
5th Prize Rs.100/-
0438 1621 1977 2260 2665
3097 6931 8751 9180 9811
6th Prize Rs.50/-
0027 1683 3041 5391 6954 8280
0067 1684 3226 5433 7084 8387
0078 1752 3340 5519 7281 8674
0153 1895 3388 5591 7323 8763
0260 2117 3507 5636 7397 8847
0333 2144 3595 5702 7474 8900
0421 2231 4125 5704 7522 8915
0636 2280 4169 5720 7608 9040
0670 2330 4322 5947 7626 9208
0712 2342 4390 6065 7785 9256
0815 2432 4450 6465 7821 9463
0969 2670 4587 6603 7873 9578
0981 2685 4637 6632 7890 9635
1169 2686 4785 6673 7951 9696
1193 2798 4862 6811 8039 9921
1228 2823 4933 6936 8051
1412 2893 5236 6937 8057

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 574637
2nd Prize Rs.7000/- 40057
3rd Prize Rs.3500/-
00793 03904 19814 23540 44721
55806 71925 76563 89395 94871
4th Prize Rs.200/-
1049 1590 2236 2836 2911
2926 4117 5997 6381 8755
5th Prize Rs.100/-
1449 2436 2788 3008 3698
4729 5109 5688 8213 9844
6th Prize Rs.50/-
0073 1826 3358 5229 6912 8297
0100 1842 3369 5360 6954 8315
0413 1865 3378 5578 7059 8616
0464 1954 3431 5606 7069 8639
0574 2024 3560 5610 7170 8649
0803 2217 3663 5739 7218 8752
0922 2275 3936 5745 7290 8787
0964 2619 3991 5985 7302 9040
1025 2711 4164 6087 7451 9041
1329 2735 4480 6112 7591 9160
1330 2749 4487 6203 7671 9190
1334 2853 4679 6266 7784 9245
1402 2880 4809 6422 7859 9275
1464 2956 5017 6429 7944 9822
1524 2987 5049 6434 8025 9960
1662 2996 5059 6755 8058
1744 3150 5087 6809 8145

### THE GOVERNMENT OF BODOLAND
Results of 14/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 489841
2nd Prize Rs.7000/- 13061
3rd Prize Rs.3500/-
29473 30008 43353 59932 61666
69039 74467 77085 87173 95445
4th Prize Rs.200/-
0032 0664 2776 3199 3509
4547 4742 7668 8010 8527
5th Prize Rs.100/-
0765 0860 0964 2245 2633
2672 3652 4804 5708 5896
6th Prize Rs.50/-
0029 1210 3290 4579 6555 8239
0156 1318 3313 4948 6624 8241
0361 1395 3377 4964 6965 8284
0370 1396 3400 4973 7135 8478
0446 1582 3807 5055 7255 8515
0481 1832 3829 5118 7563 8550
0620 2176 3889 5284 7572 8559
0643 2197 3954 5337 7636 8800
0660 2215 3992 5395 7803 9052
0678 2362 4022 5465 7875 9071
0772 2456 4056 5641 7917 9120
0892 2617 4136 5792 8050 9461
1025 2629 4336 6237 8054 9539
1040 2693 4401 6242 8080 9550
1045 2960 4452 6303 8130 9705
1163 2981 4487 6352 8203
1209 3140 4502 6487 8227

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 341811
2nd Prize Rs.7000/- 14077
3rd Prize Rs.3500/-
03724 04907 05473 31043 31242
66884 68415 78197 83608 87231
4th Prize Rs.200/-
0812 1910 2272 2320 4560
5086 6887 7163 7356 9288
5th Prize Rs.100/-
1060 2312 2819 3282 4229
4268 5725 7359 8241 9320
6th Prize Rs.50/-
0049 2343 4558 5914 7601 9296
0069 2546 4583 6301 7676 9329
0142 2575 4647 6344 7694 9384
0149 2630 4755 6383 7740 9491
0252 2714 4888 6388 7867 9507
0411 2729 4906 6472 7972 9542
0528 3214 4932 6498 7977 9548
1055 3416 4942 6769 8230 9556
1102 3538 4944 6850 8231 9631
1107 3705 5031 6892 8402 9686
1373 3758 5089 6998 8620 9823
1529 3810 5429 7036 8677 9876
1571 4121 5435 7065 8844 9878
1743 4124 5451 7199 8964 9911
1946 4167 5576 7445 9023 9931
2003 4400 5626 7566 9057
2033 4409 5816 7592 9205

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 859505
2nd Prize Rs.7000/- 52568
3rd Prize Rs.3500/-
16408 21297 21973 34494 39199
63230 82868 89236 93971 96995
4th Prize Rs.200/-
0333 0929 1758 2970 3410
3816 4475 8547 9354 9905
5th Prize Rs.100/-
1902 4107 4571 4823 5988
6157 7972 8698 9752 9953
6th Prize Rs.50/-
0033 1346 2899 4926 6709 8475
0084 1348 2962 5038 6986 8498
0194 1391 2998 5163 7089 8529
0208 1547 3123 5171 7226 8571
0272 1624 3214 5351 7406 8605
0455 1854 3355 5437 7439 8715
0462 1991 3449 5520 7478 8765
0515 2091 3505 5722 7625 8956
0664 2207 4113 5730 7758 9056
0726 2263 4270 5766 7773 9084
0815 2391 4470 5914 7781 9085
0841 2414 4472 6082 7805 9301
0901 2428 4497 6102 7848 9491
1125 2454 4541 6156 7853 9514
1143 2457 4643 6461 7919 9909
1191 2762 4692 6562 8229
1315 2821 4790 6654 8325

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 546515
2nd Prize Rs.7000/- 36292
3rd Prize Rs.3500/-
08128 24037 60533 73647 88261
91070 93268 93400 97575 99058
4th Prize Rs.200/-
0770 1797 5156 5315 5706
7239 9106 9438 9504 9703
5th Prize Rs.100/-
0250 0358 1975 4857 5407
5873 6535 7144 8419 9383
6th Prize Rs.50/-
0017 1636 3284 5026 6912 8598
0135 1649 3378 5312 6984 8629
0180 1690 3404 5316 7063 8793
0249 1696 3465 5325 7163 8918
0289 1730 3509 5394 7288 9116
0332 1973 3527 5467 7325 9161
0349 1991 3606 5704 7613 9381
0368 2020 3725 5772 7637 9436
0419 2194 4240 5814 7706 9448
0602 2282 4343 6014 7716 9539
0650 2468 4533 6096 7784 9611
0921 2826 4616 6181 7841 9625
1043 2845 4652 6260 7881 9713
1076 2922 4871 6370 7996 9919
1262 2992 4900 6573 8000 9982
1416 3105 4919 6867 8061
1549 3121 5013 6897 8483

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 564549
2nd Prize Rs.7000/- 75224
3rd Prize Rs.3500/-
18600 29232 29880 31299 31543
42285 64781 75624 86225 97372
4th Prize Rs.200/-
0263 0471 1061 2537 2657
2754 3745 5320 6300 6581
5th Prize Rs.100/-
0759 1442 1579 2168 2296
3034 4997 7122 7428 8759
6th Prize Rs.50/-
0079 1714 2711 4477 6839 8225
0124 1717 2774 4606 6958 8287
0197 1723 3012 4846 7092 8315
0280 1726 3077 4936 7153 8350
0358 1886 3318 5193 7241 8383
0490 1952 3327 5321 7261 8716
0501 2007 3422 5714 7411 8931
0550 2090 3424 5746 7663 8963
0962 2167 3812 5899 7677 9011
0997 2237 3813 6072 7824 9045
0998 2298 3993 6145 7885 9326
1005 2318 4088 6323 7926 9330
1010 2377 4098 6515 7982 9460
1161 2424 4219 6622 8004 9526
1205 2502 4257 6634 8013 9568
1264 2592 4326 6692 8168
1332 2595 4426 6792 8203

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 241905
2nd Prize Rs.7000/- 52259
3rd Prize Rs.3500/-
17531 28518 39418 41505 52526
63645 74377 74834 85692 96182
4th Prize Rs.200/-
0154 1547 1957 2082 2702
3304 4405 4768 5453 7766
5th Prize Rs.100/-
1344 1367 1498 2498 4297
4399 5165 5953 7198 8339
6th Prize Rs.50/-
0011 1206 3007 4531 6532 8816
0048 1429 3215 4555 6626 8959
0186 1546 3359 4566 6739 9050
0292 1557 3600 4712 6750 9071
0314 1602 3783 4819 6805 9080
0638 1618 3858 5053 6900 9088
0737 1630 3880 5127 6942 9106
0769 1705 3945 5222 7218 9132
0773 1894 3946 5246 7437 9247
0820 1912 3971 5424 7466 9460
0828 2024 4070 5649 7585 9500
0888 2494 4161 5665 7592 9588
0941 2506 4269 5833 7702 9658
0943 2522 4330 5869 7943 9722
1167 2553 4395 6135 8306 9728
1181 2648 4417 6198 8593
1195 2985 4430 6291 8724



ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్‌ను సత్కరిస్తున్న చంద్రబాబు

## సిఎం చంద్రబాబుతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ భేటీ

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రవిశంకర్‌కి సాదర స్వాగతం పలికిన ముఖ్యమంత్రి ఆయనని సత్కరించారు. ఈ సందర్భంగా వారి మధ్య జరిగిన భేటీలో శాంతి,సహనం.నైతిక విలువలకు ప్రాధాన్యతను ఇచ్చే రీతిలో కార్యచరణతో కూడిన ప్రణాళిక అవసరమని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచశాంతి కోసం ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సహకరిస్తోంద న్నారు.ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా అంతా మంచే జరుగుతుందన్నారు.విజయవాడలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యక్రమానికి విస్తృత ప్రచారం ఇవ్వాలన్నారు.

**రవిశంకర్‌తో డిప్యూటీ సిఎం పవన్ భేటీ**

నిత్యం శాంతి,సహనంతోను నిర్మలమైన మనస్సుతో ఉండాలంటే అందుకు ఎంతో సాధన అవసరమని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రపంచ శాంతికి, భారతదేశ ఆధ్యాత్మిక విశిష్టత ప్రాచుర్యానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ గొప్ప మార్గం చూపించారని, ఆ మార్గంలో మనస్ఫూర్తిగా ముందుకెళ్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆధునిక యోగ ప్రక్రియల్లో సుదర్శన క్రియ ఎంతో విశిష్టమైనదనిన్నారు. అలాంటి యోగ ప్రక్రియను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి శ్రీశ్రీ రవిశంకర్ గారని అన్నారు.గురువారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## నా భార్యను తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టారు

### కర్ణాటక సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, నవంబరు 14:** తప్పుడు కేసులతో నా భార్యను ఇబ్బంది పెట్టారని, నేను 40 యేళ్ల క్రితమే మంత్రిని అయ్యానని, 14 ఇంటి స్థలాల కోసం ఎందుకు తప్పు చేస్తానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రశ్నించారు. టి నరసీపురలో బుధవారం రూ. 470 కోట్లతో అభివృద్ధి పనులు, సంక్షేమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇడి, సిబిఐ, ఐటిలను దుర్వినియోగం చేస్తోందన్నారు.

అప్పటి ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఇబ్బంది పెట్టారని ప్రస్తుతం నన్ను, నా భార్యను టార్గెట్ చేశారన్నారు. బిజెపి రాష్ట్రంలో ఇప్పటి వరకు సొంత మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. ఆపరేషన్ కమల ద్వారా మాత్రమే అధికారంలోకి వచ్చిందని, ఈసారి 50 మంది ఎమ్మెల్యేలకు తలా రూ. 50 కోట్లు ఆఫర్ ఇచ్చారని ఆరోపించారు. యడియూరప్ప, బొమ్మై, అశోక్‌లకు ఇంత సొమ్ము ఎక్కడి నుంచి వచ్చిందని, వారేమైనా ప్రింట్ వేశారా? అంటూ ప్రశ్నించారు.

## నేడు ఢిల్లీకి సిఎం

>> వేశం కానున్నారు. ఇక శనివారం ఢిల్లీ నుంచి మహారాష్ట్రకు సిఎం చంద్రబాబు బయలుదేరి వెళ్లనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల ప్రచారంలో సిఎం చంద్రబాబు పాల్గొనున్నారు. ఎన్డీయే తరఫున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.మహారాష్ట్రలో ఎలాగైనా అధికారాన్ని నిలుపుకోవాలని మహాయుతీ కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. దీంతో బిజెపి, బిజెపి సంకీర్ణ ప్రభుత్వంలోని భాగస్వామ్య పక్ష పార్టీల అధినేతలు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ.. సూడిగాలి ప్రచారం నిర్వహిస్తున్నారు.

## అత్యున్నత పురస్కారం

>> ఈ అపురూప కానుకవల్ల మేం మా పొరుగుదేశాలకు అండగా నిలిచామని మప్రధానిమోడీ నాయకత్వంలోఆరోగ్యం, విద్య, ఐటి రంగంలో భారత్ మాకు ఎంతో మద్దతుఇస్తోందని, భారత్ మాకు అత్యంత విలువైన భాగస్వామి అని అందుకే ఆ దేశ ప్రధానిని మా దేశంలోని అత్యున్నత పురస్కారంతో సతనకరించాలనినిర్ణయించామని డొమినికా ప్రధానికార్యాలయం వెల్లడించింది.

## అమరావతిలో 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' ధ్యాన సాధన కేంద్రాలు: రవిశంకర్

**విజయవాడ నవంబరు 14ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాజధానిలో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ధ్యానసాధన కోసం ఇక్కడ 10 కేంద్రాలను ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ పేర్కొన్నారు. కృష్ణానది పున్నమిఘాట్ వద్ద గత రాత్రి ఏర్పాటుచేసిన మహా సత్సంగం ధ్యాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హాజరైన వారందరితో కృష్ణాతీరాన ధ్యానం చేయించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆహ్వానితులు అడిగిన ప్రశ్నలకు రవిశంకర్ స్పందించారు. ఆయన మాటల్లోనే జీవితం చాలా చిన్నది. ఈ చిన్న జీవితాన్ని ఆనందంగా ఎలా ఉంచుకోవాలనేది చాలా ముఖ్యం. సంతోషం ,ఆనందం ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం చేయాలి. ఆర్ట్ ఆఫ్ లివింగ్ 43 ఏళ్లకిందట ప్రారంభమైంది.

ప్రస్తుతం 35వేల మంది గురువులు, వాలంటీర్లు న్నారు. చిన్నారులకు మాతృభాష తప్పనిసరిగా నేర్పించాలి. జీవితాల్లో నిరాశ, నిస్పృహ గొడవలు పెరిగి ఆత్మహత్యకు దారితీస్తున్నాయి. ఇవన్నీ తగ్గాలంటే సమాజంలో ఆధ్యాత్మిక శక్తి పెరగాలి. ఏ వ్యక్తిలోనైనా ఒత్తిడి లేకపోతేనే మంచితనం, మానవత్వం బయటపడతాయి. రెండు రోజులు నిద్ర లేకపోతే ఎంత శాంతస్వభావులైనా ఆగ్రహంగా ప్రవర్తిస్తారు. యువత మత్తుబారిన పడుతోంది. ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లోని సుదర్శనక్రియ ఇలాంటి వారందరికీ ఉపయోగపడుతుంద. పిల్లల్లో సెల్‌ఫోన్ అలవాటును మాన్పించడానికి ఏకైక మార్గం ఓ రెండు రోజులు ఛార్జింగ్ ఆపేయడమే. ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు వికసించేలా చేయాలన్నదే. తన ముందున్న లక్ష్యమన్నారు.

## పద్మావతి డిగ్రీ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య

**తిరుపతి విద్య, నవంబరు14 ప్రభాతవార్త:** ఏ కష్టమొచ్చిందో తెలియదు..చదువులోనూ, క్రీడలలోనూ, క్విజ్ పోటీలలోనూ ప్రతిభ చూపుతూ అధ్యాపకుల దృష్టిలో మంచి గుర్తింపు తెచ్చుకుంటోంది. ప్రతిభగల విద్యార్థిని కళాశాల హాస్టల్లో విగతజీవిగా పడిఉండటం చూసి హాస్టల్ సిబ్బంది,తోటి విద్యార్థులు బోరున విలపిస్తున్నారు. వివరాలలోకి వెళితే అన్నమయ్య జిల్లా గుర్రంకొండకు చెందిన ఓ విద్యార్థిని పద్మావతి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ బయోకెమిస్ట్రీ రెండవ సంవత్సరం చదువుతోంది. గురువారం ఉదయం అందరితో చలాకీగా గడిపింది.తోటి విద్యార్థులు హాస్టల్ రూమ్ నుంచి తరగతి గదులకు వెళ్లిన సమయంలో ఒంటరిగా హాస్టల్‌లో ఉన్న ఆ విద్యార్థిని ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని తనువుచాలించింది. వెంటనే గుర్తించిన హాస్టల్ సిబ్బంది ఆమెను పరీక్షించగా అప్పటికే మరణించినట్లు ధృవీకరించి కళాశాల అధికారులకు సమాచారం ఉందించారు. కళాశాల విజిలెన్స్ సిబ్బంది యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం రుయా ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్య కారణాలు తెలియాల్సి ఉంది. తోటి విద్యార్థుల సమాచారం మేరకు తమ సొంత ఊరిలో ఓ యువకుడు బుధవారం చనిపోయాడని తెలిసి కలతచెంది ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో వివరాలు తెలియాల్సి ఉంది.

**ఆత్మహత్య కారణాలు వెల్లడించాలని విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్**

విద్యార్థిని ఆత్మహత్య కారణాలు వెల్లడించాలని విద్యార్థి సంఘాల నాయకులు కళాశాల ఎదుట నిరసనకు దిగారు.. వారు మాట్లాడుతూ రాయలసీమకే తలమానికంగా నిలిచిన పద్మావతి కళాశాలలో ఇలాంటి సంఘటలను జరగడమేమిటని ప్రశ్నించారు.కళాశాలలో విద్యార్థినులకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. టిటిడి అధికారులు చొరవ చూపి మెరిట్ విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలను వెలికితీసి తల్లిదండ్రులకు తగిన న్యాయం చేయాలని డిమాండు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 15-11-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
చతుర్దశి ఉ.6.19, పౌర్ణమి రా.2.58
భరణి రా.9.54
వర్జ్యం:ఉ.9.06-10.31
దు.ఉ.8.36-9.21, 2) మ.12.23-1.08
శుభసమయం:ఉ.6.30-7.15, సా.5.30-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృషభం :** విలువైన వస్తువులు భద్రంగా చూసుకోండి. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కర్కాటకం :** సంఘంలో గౌరవం పొందుతారు. ప్రత్యర్థులపై ఆధిపత్యం సాధిస్తారు. స్వల్ప ధనలాభం.

**సింహం:** వృత్తి-వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి. వివాహయత్నాలు సాగిస్తారు.

**కన్య :** రుణాలు కొంతవరకు తీరుతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**తుల :** సంతానంనకు నూతన విద్యావకాశాలు పొందుతారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్యం వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాలవారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** సంతానంనకు అనుకోని అవకాశాలు లభిస్తాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**కుంభం:** ముఖ్యమైన పనులు సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు. వస్తు, వస్త్రాల లాభాలు.

**మీనం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. మీ నైపుణ్యానికి గుర్తింపు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత ప్రభుత్వం చంపేసింది

**- శాసనమండలి పక్ష నేత యనమల**

**సచివాలయం,నవంబర్ 14,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిని గత వైకాపా ప్రభుత్వం చంపేసిందని శాసనమండలి పక్షనేత యనమల రామకృష్ణుడు మండలిలో తెలిపారు. గురువారం శాసనమండలి చైర్మన్ కె.మోషన్ రాజు అధ్యక్షతన జరిగిన బడ్జెట్‌పై చర్చా కార్యక్రమంలో యనమల పై విధంగా స్పందించారు. 2019నుంచి 2024వరకు ఏపి చరి త్రలో జరగమని అప్పులు 5సంవత్సరాల్లోచేశారని, రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై లక్ష 92000 అప్పులు ఉన్నాయంటే ఇందుకు కారణం వైకాపా ప్రభుత్వం అని చెప్పారు. రాష్ట్రంలో ఆక్వా వ్యవసాయం పారి శ్రామికరంగం పూర్తిగా మెరుగుపరచలేక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు అధికారం చేపట్టి అప్పులన్నీ తీర్చుకుంటూ రా ష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్ళేందుకు చర్యలు చేపడుతుంటే ప్రతిపక్ష సభ్యులు విమర్శించడం సరికాదన్నారు. రైతు సంక్షేమం ఉద్యోగ కల్పన పారిశ్రామిక రంగాభివృద్ధి ద్వారా రాష్ట్రం రానున్న నాలుగేళ్ళలో అన్ని విధాలుగా దేశంలోనే మొదటిసా ్థనంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. బడ్జెట్ అంశాలకుసంబంధించి మా సభ్యులు వరుద కళ్యాణి అడిగిన ప్రశ్నలు సమాధానం చెప్పలేక చర్చను పక్కదారి పట్టించడం సరికాదని బొత్స తెలిపారు. బడ్జెట్లో కేటాయింపులు చేశామని మూడు పథకాలు ఇప్పటికే అమలుచేసినప్పటికీ నిధులు కేటాయింపు పై వైకాపా సభ్యురాలు వరుద కళ్యాణి నిధుల కేటాయించలేదని సభలో చెప్పటం శాసనమండలి నియమాలు తెలుసుకోవాలని సాంప్రదాయాలను గౌరవించాలన్నారు. అధికార పక్ష మహిళా మంత్రులు వంగలపూడి అనిత గుమ్మడి సంధ్యారాణి సవిత కల్పించుకోవడంతో చైర్మన్ కల్పించుకొని సభ్యులను శాంతింప చేశారు. రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ సభా సాంప్రదాయాల గురించి మాట్లాడే మండల ప్రతిపక్షనేత గతంలో మా సభ్యులను అవమానించినప్పుడు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. అదికారం ఉన్నప్పుడు ఇష్టానుసారం వ్యవహరించి ఓటమి చెందిన తర్వాత కనీసం గెలిచిన ఎమ్మెల్యేలు కూడా అసెంబ్లీలోకి రాకుండా చేస్తున్న వైసీపి అధినేత జగన్మోహనరెడ్డి తీరుపై ప్రస్తావించడంతో సభలో నెలకొంది. దీంతో సభ్యుల ను అదుపు చేసే క్రమంలో శాసనమండలిని వాయిదావేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించి తిరిగి శుక్రవారం శాసనమండలి ప్రారంభమవుతుందని వెళ్ళిపోయారు.



# భయం అనేది ఆర్ఆర్ఆర్ బయోడేటాలో లేదు

**- యువ శాసనసభ్యులకు రఘురామకృష్ణరాజు ఆదర్శం**
**- డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామ్‌కు అభినందనలు తెలిపిన మంత్రి లోకేష్**

**మంగళగిరి,నవంబర్ 14,ప్రభాతవార్త :** డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేరొ ్కన్నారు. డిప్యూటీ సీ ్కర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆర్ఆర్ఆర్‌కు మంత్రి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు త్రిపుల్ ఆర్ సినిమా గురించి, మీ గురించి చెప్పారు. నాకు ఆర్ఆర్ఆర్ అంటే రియల్,రెస్పాని ్బబుల్, రెబలియన్, రియల్ అని ఎందుకు అన్నానంటే మీ మనసులో ఏముంటే అది చెబుతారు బోళా శంకరుడు .తప్పుని తప్పని చెబుతారు. కరెక్ట్ అయితే కరెక్ట్ అని చెబుతారు. గత ప్రభుత్వం చేసేతప్పుల్ని ముందే గ్రహించారు. కేంద్రంలో గత ప్రభుత్వంపై పోరాడి,ఏపి ఇప్పటికే అప్పుల్లో కూరుకుపోయిందని,ఇక అప్పులు ఇస్తే రాష్ట్ర ం ఇబ్బందులు పడుతుందని ఆనాడు పోరాడిన వ్యక్తి మీరు. ఉండి ఎమ్మెల్యే ్య అయినప్పటి నుంచి నేను చూస్తున్నా సొంతి నిధులు,సిఎస్ఆర్ నిధులు తీసుకొచ్చి పార్యులు అభివృద ్ధి చేయడం,ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మత్తులు చేయడం గర ్వకారణం,యువ శాసనసభ్యులకు ఆదర్శంగా ఉన్నారు. రెబలియస్ నేచర్,నిర్మోహమాటంగా గత ప్రభుత్వం చేసిన తప్పులు గురించి ఆనాడు చెప్పారు. అర్ధరాత్రి అమరావతి తీసుకొచ్చి మీపై కస్టోడియల్ టార ్చర్‌కు పాల్పడ్డారు. టివిలో స్రో ్కలింగ్ వస్తే నేనైతే నమ్మలేదు. ఒక ఎంపిని కస్టోడియల్ టార్చర్ చేస్తారా, చరిత్రలో ఎప్పుడూ ఇది జరగదు, సొంత పార్టీ ఎంపిని ఈ విధంగా టార్చర్ చేస్తారా అని ఆశ్చర్యపోయా, చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు నాకు అండగా నిలబడ్డారు. ఐటీ శాఖ మంత్రిగా పక్క రాష్ట్రాల్లో శాసనసభలను చూశా. అక్కడ పెద్దఎత్తున డిజిటలైజేషన్ చేశారు. మన సభలో కాగితాలు ఇంకా కనిపిస్తున్నాయ. అయ్యన్న పాత్రుడు, మీ ఆద్వర్యంలో మొత్తం డిజిటలైజేషన్ చేయాలని కోరుతున్నాఅన్నారు. డిబేట్, బిల్లు ప్రవేశపెడితే చర్చ, సవరణలు, ఓటింగ్ జరగాలని బలంగా నమ్మే వ్యక్తిని, దానికి మీ డైరెక్షన్ ఉంటుందని కోరుకుంటున్నాను. మిమ్మల్ని అక్కడ కూర్చోబెటా ్టరు అంటే మీ నోరు కట్టేశారనే బాధ ఉంది, అధ్యక్ష అని మిమ్మల్ని పిలిచే అవకాశం ఇచ్చిన చంద్రబాబు నాయుడుకి, పవనన్నకి, బిజెపి నేతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



షార్‌లో వరల్డ్ క్వాలిటీ డే ప్రారంభించిన డైరెక్టర్ రాజరాజన్

# అంతరిక్ష ప్రయోగ కేంద్రంలో ప్రపంచ నాణ్యతా దినోత్సవం

**శ్రీహరికోట (తడ), నవంబర్ 14 ప్రభాతవార్త** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో గురువారం ప్రపంచ నాణ్యతా దినోత్స వం నిర్వహించారు. అన్ని విభాగాలలో నాణ్యత ప్రమాణాల ప్రాముఖ్యతను ఉద్దేశించి ఈ వరల్డ్ క్వాలిటీ డేను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. గురువారం స్థానిక బ్రహ్మప్రకాష్ హాలులో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎఫ్ఎఫ్‌సి డిప్యూటీ డైరెక్టర్ గీతాకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొని భారత గగన్‌యాన్ కార్యక్రమంలో క్వాలిటీ స్టాండర్డ్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ షార్‌లో క్వాలిటీ ప్రమాణాలు ఎప్పుడూ మెరుగ్గా ఉంటాయని తెలిపారు. అసోసియేట్ డైరెక్టర్ సయ్యద్ హామీద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్వాలిటీ ప్రమాణాలు పాటించిన పలువురికి బహుమతులు అందజేశారు.

# రైల్వే కార్మిక సమస్యలపై మజ్దూర్ యూనియన్ నిరంతర పోరాటం

- మజ్దూర్ యూనియన్‌ను గెలిపించండి
- జోనల్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు



రైల్వేలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మజ్దూర్ యూనియన్

**గుంతకల్లు రైల్వే,నవంబరు 14,ప్రభాతవార్త** రైల్వే కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్న అఖీల భారత రైల్వే కార్మిక సమాఖ్య, దక్షిణ మద్య రైల్వే మజ్దూర్ యూనియన్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలని జోనల్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు కోరారు. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు నిమిత్తం ప్రస్తుతం జరుగుతున్న రహస్య బ్యాలెట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి విజయకుమార్, కోశాధికారి శ్రీనివాస శర్మ, సహాయ కార్యదర్శులు అశ్వినీ,నారాయణ, రైల్వే రిటైర్డ్ కార్మికుల సంక్షేమ సంఘం డివిజనల్ కార్యదర్శి యస్ మస్తాన్‌వలి, యూనియన్ శ్రేణులతో కలిసి స్థానిక రైల్వే డీజిల్ షెడ్, డివిజనల్ ఆసుపత్రి, డిఆర్ఎం కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించారు. మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించారు. మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయంలో స్థానిక బ్రాంచ్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారానికై ఎఐఆర్ఎఫ్, మజ్దూర్ యూనియన్‌లు నిరంతరం అలుపెరగని పోరాటాలను చేస్తూ కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరే విధంగా చేసిన ఉద్యమాలు రైల్వే కార్మికోద్యమ చరిత్రలో నిలిచిపోయాయన్నారు. 1960లో కరువు భత్యం కోసం, 1968లో కనీస వేతనాల కోసం, 1974లో బోనస్ సాధన కోసం చేసిన ఉద్యమాల ఫలితంగానే నేడు రైల్వే కార్మికులు వీటిని పొందుతున్నారన్నారు. రైల్వే కార్మికులకు తమ ప్రయోజనాలనే కాకుండ రైల్వే ప్రయోజనాలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని కావున ఒకే ఒక యూనియన్‌ను గుర్తింపు కలిగించేందుకు ఈ ఎన్నికలు మరోసారి అవకాశం కల్పిస్తున్నాయన్నారు. రైల్వే కార్మికులు న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేవరకు తాము నిరంతరం పోరాడుతూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా బ్రాంచిల నాయకులు రమణ, సుధాకర్, యల్లప్ప, శివ, రమేష్, పఠాన్, జాఫర్ ఖాన్, జీఎం భాషా, ఎస్ఎం భాషా, రమేష్, జీవన్ బాబు, మేఘశ్యాం పాల్గొన్నారు.

# వేదవతి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి 2019లో 1,942 కోట్లతో పాలన అనుమతులు

## ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ నవంబర్ 14ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడరోజున బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఈ చర్చలో ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వేదవతి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి 2019 జనవరి 29న 1942 కోట్లతో పాలన అనుమతులు ఇచ్చామని తెలిపారు. వేదవతి లిఫ్ట ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం 4819 ఎకరాలు భూసేకరణ చేయాల్సి వస్తే వైసిపి కేవలం 9 ఎకరాలు మాత్రమే సేకరించిందని 2019-24 వైసీపీ పాలనలో వేదవతి ప్రాజెక్ట్ కు ఒక్కరూపాయి కూడా విడుదల చేయకపోవడంతో పనులు నిలిపివేసింది. మేఘా సంస్థ అని ఆయన వివరించారు. భూసేకరణకు 384 కోట్లు , సివిల్ వర్క్స్ కు 1456 కోట్లు ఖర్చవుతుందని గుర్తించామని గుండ్రేవులు సమీపంలో కోట్ల విజయభాస్కర రెడ్డి సుంకేశుల బ్యారేజ్ నిర్మాణానికి 2890 కోట్లతో 2019 ఫిబ్రవరి లోనే డీపీఆర్ సిద్ధం అయిందని ఆయన వెల్లడించారు. అంతర్రాష్ట్ర ప్రాజెక్ట్ కావడంతో డీపీఆర్ ను తెలంగాణకు వేదవతి గుండ్రేవుల పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు మంత్రి రామానాయుడు. నిన్న జూన్ 2028 నాటికి చింతలపూడి ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టును పూర్తిచేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. బుధవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాద్ అడిగిన ప్రశ్నకుమంత్రి సమాధానమిచ్చారు. 2014-19 మధ్య నిర్ణయించిన వ్యయంతో 40 శాతం నిధులతో 39 శాతం పనులు జరిగాయని తెలిపారు. అయితే వైసీపీ పాలనలో కేవలం 7 శాతం నిదులతో 5 శాతం మాత్రమే పనులు సాగాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు వేగంగా పూర్తిచేసేందుకు ప్రత్యేక శ్రద్ద వహించారని పేర్కొన్నారు. మరో సభ్యుడు బొలిశెట్టి శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల సమాధానమిస్తూ తాడేపల్లిగూడెం ప్రాంతంలోని ఎర్రకాలువకు పెద్ద నష్టం కలిగిందని దీని ఆధునీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు అని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు.



# సివిల్ సర్వీస్ పరీక్షలకు విద్యార్థులకు ఉచిత కోచింగ్

## బిసి సంక్షేమ శాఖ సంచాలకులు: మల్లిఖార్జున

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** యుపిపిఎస్సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షల కొరకు అర్హత గల బిసి విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బిసి సంక్షేమ శాఖ సంచాలకులు డా. ఏ. మల్లిఖార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం విద్యార్థులకు ప్రత్యేకమైన ఏపి స్టడీ సర్కిల్ బిసి భవన్ గొల్లపూడి విజయవాడ నందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా ఎంపికైన 100 మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబడు తుందన్నారు. అభ్యర్థులను రిజర్వేషన్ ప్రకారం బిసి 66 , ఎస్సీ 20 , ఎస్టీ 14 ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు శిక్షణ ప్రాంగణంలో ఉచిత బస, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. బిసి, ఎస్సి, ఎస్టీ కమ్యూనిటీ లకు చెందిన సమర్ధవంతమైన అర్హత కలిగిన విద్యార్థులు ఈనెల 24వ తేదీ లోపు దరఖాస్తులను సమర్పించాలన్నారు. దరఖాస్తు లను జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి కార్యాలయం నందు సమర్పించాలి. దరఖాస్తుతో పాటు పుట్టిన తేదీ, 10వ తరగతి మార్కుల జాబితా, విద్యార్హత వివరాలు (డిగ్రీ వివరాలు) కమ్యూనిటీ (కుల ధ్రువీకరణ పత్రం) మొదలైన ధ్రువపత్రాల నకళ్ళు సమర్పించాలి.

# శ్రీకాళహస్తి విద్యుత్ సబ్‌డివిజన్‌లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు

## ప్రభుత్వ కార్యాలయాలకు ఏర్పాటు పూర్తి, త్వరలోనే వాణిజ్య విభాగాలకు



**శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ శాఖ ముందుకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి విద్యుత్ సబ్‌డివిజన్‌లోని శ్రీకాళహస్తి అర్బన్‌లో 39వేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో కేటగిరి 1 అంటే డొమెస్టిక్, కేటగిరి 2 అంటే కమర్షియల్, కేటగిరి 3లో రైసు మిల్లులు ఉన్నాయి. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పుణ్యక్షేత్రంలోని శ్రీకాళహస్తి అర్బన్‌లో అమలు చేస్తున్నారు. విద్యుత్ శాఖ గత ప్రభుత్వ హాయాంలో రూ.14కోట్లువెచ్చించి నాలుగుమాడావీధుల్లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు చేసారు. భవిషత్తులో విద్యుత్ పోల్స్ కనబడకూడదనే యోచనతో అప్పటి ఎంఎల్ఏ విద్యుత్‌శాఖాధికారులపై వత్తిడి తెచ్చి నిధులు సాదించారు. మరో రెండు కోట్లతో నాలుగుమాడావీదుల్లో ధార్మికత ఉట్టిపడేటట్లు విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో మొత్తం 39వేల విద్యుత్ మీటర్ల కనెక్షన్లు ఉన్నాయి. అ యితే మున్సి పల్ లెక్కల ప్రకా రం సుమారు 21 వేల అసెస్ మెంట్లు ఉండగా విద్యుత్ శాఖ 39వేల విద్యుత్ మీటర్లు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నారు. అంటే ఒక్కొక్క ఇంటికి రెండు మూడు మీటర్లు ఏర్పాటు చేసి ఉన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలకు ఇప్పటి వరకు 1329 మీటర్లు ఏర్పాటు చేసినట్లు విద్యుత్ అధికారులు చెబుతున్నారు. కాగా శ్రీకాళహస్తి రూరల్, కెవిబిపురం, ఏర్పేడు మండలాల్లో 4వేల మీటర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 2700 స్మార్ట్ మీటర్లు బిగించినట్లు అధికారులు చెబుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్లును బిగించిన అధికారులు ఇక క్యాటగిరి 1,2లు ఇళ్ళు దుకాణాలకు బిగించటానికి సన్నాహాలు చేస్తున్నారు. స్మార్ట్ మీటర్ల వాడకంతో కొన్ని చోట్ల అక్రమ వాడకానికి బ్రేక్ పడుతుందని అధికారులు భావిస్తున్నారు. దీని వల్ల విద్యుత్‌శాఖకు ఎ ంతో ఆదా అవుతుందని భావిస్తున్నారు. అంతేకాక వినియోగదారుడు ఎంత విద్యుత్ వాడుతున్నారు?అనే అంశాన్ని తెలుసుకోవచ్చునని అధికారులు చెబుతున్నారు. విద్యుత్ శాఖ బిల్లింగ్ చేయటం ఉండదు. సెల్‌ఫోన్లో చూసుకొని బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. ఈ అంశాలకు సంబంధించి వినియోగదారులకు అవగాహన కల్పించుటకు త్వరలోనే సమావేశాలు నిర్వహిస్తామని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో విద్యుత్‌శాఖకు బిల్లింగ్ సిబ్బంది అవసరముండదు!ఆదా అవుతుంది. ఇక వినియోగదారుడు తాను ఎంత విద్యుత్ వాడుకున్నాడో తనే తెలుసుకునే వీలుంటుంది.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**రహదారులు మరియు భవనముల శాఖ**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన**

నిట్ నెం.63/DB/EE/R&B/SKL/2024-25, తేది: 12.11.2024
శ్రీకాకుళం డివిజన్ కార్యాలయం పరిధిలో గల ఆముదాలవలస ఉప కార్యాలయము పరిధిలో "రోడ్ల మరమ్మతులు" చేయుటకు సుమారు రూ.2.00 లక్షలు విలువ గల పనికి కాంట్రాక్టర్ల నుండి tender.apeprocurement.gov.in ద్వారా టెండర్లు కోరడమైనది. ఫోన్ నెం.9440818048.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం
DIPR.No.14546/CL/Advt/1/1/2022-23, తేది: 14.11.2024



**యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్**
(భారత ప్రభుత్వ సంస్థ)
(CIN : U 12000 JH 1967 GOI 000806)
PO: జడుగుడ మైన్స్, జిల్లా: ఈస్ట్ సింఘ్‌భుమ్, జార్ఖండ్-832 102

**ప్రకటన నం.09/2024**

అణుశక్తి విభాగం యొక్క పాలనా స్వాధీనంలోని పబ్లిక్ సెక్టార్ సంస్థ అయిన UCIL, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తుమ్మలపల్లి గనులకు **33 (ముప్పై మూడు) మైనింగ్ మేట్,** 03 (మూడు) సంవత్సరాల కాలానికి పూర్తి కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకానికి ఉద్దేశిస్తోంది. మరియు 02 (రెండు) సంవత్సరాల పొడిగింపు ఏర్పాటు కంపెనీ యొక్క అవసరం మరియు అభ్యర్థుల విధి నిర్వహణపై ఆధారపడి ఉంటుంది. అవసరమైన అర్హతా ప్రమాణం ఈ క్రింద పేర్కొనబడిన విధంగా:- **అర్హత & అనుభవం:** ఇంటర్మీడియట్‌తో చెల్లుబాటు కలిగిన పరిమితిలేని మైనింగ్ మేట్, అధీకృత ధృవీకరణ పత్రం లేదా అధీకృత పరిమితులు లేని ఫోర్‌మెన్ ధృవీకరణ పత్రం లేదా అధీకృత సెకండ్ క్లాస్ మేనేజర్ ధృవీకరణ పత్రం లేదా పరిమితులు లేని అధీకృత ఫస్ట్ క్లాస్ మేనేజర్ యొక్క ధృవీకరణ పత్రం, DGMSచే జారీ చేయబడిన మెటాల్లి ఫెరస్ గనులకు సంబంధించి అభ్యర్థికి మెటాల్లి ఫెరస్ గనుల భూగర్భంలో 03 (మూడు) సంవత్సరాల అండర్ గ్రౌండ్ అనుభవం తప్పక కలిగి ఉండాలి. అభ్యర్థులు తెలుగు భాష చదవడం, రాయడం మరియు మాట్లాడే సామర్థ్యం కలిగి ఉండాలి. **నెలవారీ స్థిరమైన జీత భత్యాలు:** రూ.40,866/-, **ఉద్యోగాల సంఖ్య మరియు కేటగిరీ:** 33 (UR-15, EWS-03, OBC(NCL)-08, SC-05, ST-02), **30.11.2024 నాటికి వయోపరిమితి:** UR / EWS - 50 సంవత్సరాలు, OBC (NCL) - 53 సంవత్సరాలు, SC / ST - 55 సంవత్సరాలు, **ఎంపిక పద్ధతి:** రాత పరీక్ష/ట్రేడ్ పరీక్ష/నైపుణ్య పరీక్ష.

పై ప్రకటన యొక్క వివరాలు మా వెబ్‌సైట్ **www.uraniumcorp.in** పై అందుబాటులో ఉన్నాయి.

CBC 48134/12/0039/2425


# తూర్పు గోదావరి జిల్లాలో వైఎస్సార్సీకి భారీ షాక్

**- టిడిపిలో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్సార్సీ మాజీ సలహాదారు ఎస్.రాజీవ్ కృష్ణ**
**- పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్**



**మంగళగిరి,నవంబర్ 14,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వ సమర్థ పాలనలో భాగస్వామ్య మయ్యేందుకు పలువురు వైసీపీ నేతలు టిడిపిలో చేరుతున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. ప్రముఖ పారి శ్రామికవేత్త, వైకాపా ప్రభుత్వంలో మాజీ సలహాదారుగా పనిచేసిన ఎస్.రాజీవ్ కృష ్ణ,మంత్రి నారా లోకేష సమక్షంలో టిడిపిలో చేరారు. రెండు రోజుల క్రితం ఆయన వైసీపీకి రాజీనామా చేశారు. 2014ఎన్నికల్లో నిడదవోలు నియోజక వర ్గం నుంచి వైసీపీ తరుపున పోటీ చేశారు. రాజీవ్ కృష్ణతో పాటు చాగల్లు జెడ్పిటీసీ విజయదుర్గా శ్రీనివాస్, నిడదవోలు జడ్పిటీసీ కొయ్యా సుబ్బారావు, కొవ్వూరు జెడ్పిటిసి బొంత వెంకటలక్ష్మీ ్మ, ధర్మవరం ఎంపిటీసీ జొన్నకూటి కోమలి, తాళ్ళపూడి ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, తాళ్ళపూడి సర ్పంచ్ నక్కా చిట్టిబాబు, దొమ్మేరు సొసైటీ మాజీ అధ్యక్షులు గారపాటి వెంకటకృష్ణ, ధర్మవరం సొసైటీ మాజీ అధ్యక్షులు ముళ్ళపడి కాశీ విశ్వనాథ్, దాపర్తి శివప్రసాద్, మర్ని తారక రాము, వల్లూరి సత్యవరప్రసాద్, నీలం వీరభద్రరావు, ఉప్పులూరి రాజేంద్రకుమార్, ఇమ్మని వీరశంకరం, బండి అశోక్, నల్లా రామకిషోర్, పామెర్ల నగేష్ కుమార్, నామా సురేంద్ర, వేణుకుమార్ దొప్పలపూడి, ఎన్.దిలిప్ కుమార్, బొల్లిన సతీష్, గారపాటి అభిరామ్, 50మంది వరకు వైసీపీ నేతలు టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికి పసుపు కండువాలు కప్పి మంత్రి నారా లోకేష్ సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లా డుతూ ...బూతులకు, అసభ్యకర పోస్టులకు వైసీపీ ఒక మోడల్, ప్రజా వ్యతిరేక విధానాలతో ఆ పార్టీ 11స్థానాలకు పడిపోయిందన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా పనిచేస్తున్నాం. నేనే రాజు, నేనే మంత్రి అనుకోకూడదన్నారు. టిడిపి క్రమశిక్షణ గల పార్టీ, నేతలు స్థానికంగా అందర్నీ సమన్వయం చేసుకొని పనిచేయాలి. అందరం కలసికట్టుగా రాష్ట్రాభివృద్ధికి కృషిచేద్దామని పిలుపు నిచ్చారు. రాజీవ్ కృష్ణ భవిష్యత్ నేను చూసుకుంటా. పార్ట ీకోసం కష్టపడి పనిచేసిన వారికి సముచిత గౌరవం కల్పిస్తామని, ప్రజల మెప్పు పొందాలన్నారు. రాజీవ్ కృష్ణ మాట్లాడుతూ...అందరి ్ని సమన్వయం చేసుకుంటూ పనిచేస్తాం, పార్టీకి అస్తిగా మారతాం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ వారికి అన్ని విధాల అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపి మతుకుమిల్లి శ్రీభరత్, తణుకు ఎమ్మెల్యే అరిమి ్లి రాధాకృష్ణ, పశ్చిమగోదావరి జెడ్పి మాజీ చైర ్మన్ ముళ్ళపూడి బాపిరాజు, కొత్తపల్లి లాల్, అల్లూరి విక్రమాదిత్య తదితరులు పాల్గొన్నారు.


Ministry of Information and Broadcasting
Government of India

కవరింగ్ 230+ కొత్త నగరాలు FM రేడియో ద్వారా

భారతదేశ వ్యాప్తంగా FM ఫేజ్-III యొక్క మూడవ బ్యాచ్‌లో
ఇ-వేలం కొరకు 234 కొత్త కవర్ కాని నగరాలలో
730 ప్రైవేట్ FM రేడియో ఛానల్స్ అందుబాటులో ఉన్నాయి



దరఖాస్తు చేయండి
www.mib.gov.in వీక్షించండి
లేదా
మరిన్ని ఎక్కువ వివరాలకు QR కోడ్ స్కాన్ చేయండి

CBC 22201/13/0032/2425

దరఖాస్తుల దాఖలుకు చివరి తేది
9 డిసెంబర్, 2024 వరకు పొడిగించబడింది

15-11pg6exHMNWJQE.qxd:15-11pg6exHMNWJQE.qxd 1/1/02 7:21 AM Page 1



# ఆలయంలో సంస్కరణలు

## భక్తుల మనోభావాలకనుగుణంగా పాలన

## ఆలయ ఆదాయాల పెంపునకు ప్రణాళికలు

**ప్రభాతవార్తతో ఇఒ ప్రత్యేక మాటా మంతి**

**శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నూతన సంస్కరణలతో పారదర్శక పాలనతో పాటు ఆలయ ఆదాయాలను పెంచుకుంటూ భక్తుల మనోభావాల కనుగుణంగా పరిపాలన సాగించాలన్నదే లక్ష్యం అని శ్రీకాళహస్తీశ్వరాలయ నూతన ఇఒ టి.బాపిరెడ్డి అన్నారు. గురువారం ఆయన వార్త ప్రతినిధితో ప్రత్యేకంగా మాటామంతి సాగించారు. ఈ సందర్భంగా వారం రోజుల్లో చేపట్టిన సంస్కరణలు అలాగే రోజుకు రూ.70వేలు ఆదాయం పెరిగిందని వివరించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయం అభివృద్ధితోపాటు సంస్కరణలతో ముందుకుసాగాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని ఇఒ టి బాపిరెడ్డి వివరించారు. ఆయన మాటల్లో చూద్దాం:

**ప్రభాతవార్త: ఆలయంలో ఆచరించే సంస్కరణలేవి?**

**ఇఒ :** తాను ఇఒగా బాధ్యతలు చేపట్టి కేవలం వారం అయ్యిందని ఇప్పటి వరకు గతంలో అమలు చేసిన సంస్కరణలను వివరించారు. మొదటి సంస్కరణ విఐపిలుకూడా టిక్కెట్లు తీసుకునే సంప్రదాయాన్ని అమలు చేస్తున్నామన్నాము. ఇందుకు సంబంధించి పిఆర్ఒ కార్యాలయంలోనే కంప్యూటర్ బిల్లింగ్ ఏర్పాటు చేసాం. ఎవరు విఐపినో ఎవరు కాదో తెలియని స్థితి చోటు చేసుకుంది. కాబట్టి ఇక మీదట ప్రోటోకాల్ విఐపిలకు గుర్తింపు ప్రాధాన్యత ఉంటుంది. కానీ ప్రతి ఒక్కరు టిక్కెట్లు కొనుగోలు చేసియే ప్రవేశించాలన్నారు. దీని వల్ల ఇప్పటికే రోజుకు రూ.70వేలు పెరిగిందన్నారు.

**ప్రభాతవార్త : అతిథి గృహాల వద్ద పలు సమస్యలున్నాయి? చర్యలేమిటి?**

**ఇఒ :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి తాను బాధ్యతలు చేపట్టిన తరువాత ఒక్కొక్కటి పరిశీలించాను. ఏ అతిథి గృహంలో కూడా వేడి నీళ్ళకు గీజర్లు లేదు. వెంటనే ఏర్పాటుకు ఆదేశించాను. ప్రతి అతిథి గృహం గదిలో తప్పని సరిగా వేడినీళ్లు అందించేందుకు గీజర్లు ఏర్పాటు చేయటానికి ఆదేశించాను. ఇక ప్రసన్న వరదరాజస్వామి అతిథి గృహంలో నేటికి సాధారణ లెట్రిన్ బేసిన్‌లు ఉన్నాయి. వాటిని మార్చమన్నాను. అంతేకాక ప్రతి అతిథి గృహం వద్ద భద్రతను పర్యవేక్షించుటకు ప్రత్యేక సిబ్బందిని నియమించాము.


ఇఒ టి.బాపిరెడ్డి

**ప్రభాతవార్త: దర్శ నాలకు స్థానికుల సమస్యపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నారు?**

**ఇఒ :** శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్మించినప్పటి నుంచి స్థానికులు స్వామి అమ్మవార్లకు ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తున్నారు. ఆలయాభివృద్ధికి సహకరిస్తున్నారు. కొందరు ప్రతి రోజూ స్వామి అమ్మవార్ల దర్శనాలకు వస్తుంటారు. అలాంటి వారి మనోభావాలను దెబ్బతీయరాదు. ఇఒలు వస్తుం టారు! పోతుంటారు! కానీ ఆది నుంచి ఆలయాన్ని ఆర్థికంగా ఆదుకుంటున్న వారిని విస్మరించ రాదు. కాబట్టి వారికి ఉదయం 7.30గంటల వరకు అవకాశం కల్పిస్తున్నాము.

**ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారుల దందా అరికట్టలేకపోతున్నారు? మీరేం చర్యలు తీసుకుంటారు?**

**ఇఒ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల్ని టూరిస్టుబస్టాండు, కార్‌పార్కింగ్ వద్ద మభ్య పెడుతున్నారు. కొందరుదళారులు, ఆలయంలో పని చేసే కొందరితో సంబంధా లున్నాయి. అలాంటి వారికి చెక్‌పెడుతున్నాను. కార్‌పార్కింగ్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయించాను. వారికి చెక్‌పెడుతున్నాను. సంస్కరణలు ఒక్కరోజులో చేపట్టలేము కదా? దశల వారిగా అమలు చేస్తాను.

**ప్రభాతవార్త : అసౌకర్యాలపై మీ స్పందన ఏమిటి?**

**ఇఒ :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామాన్యభక్తులు ఎన్నో సమస్యలు ఎ దుర్కొంటున్నారు. తాను స్నానఘట్టాలను పరిశీలించాను. ఇక్కడ కొళాయిలున్నాయి. కానీ చల్లనీళ్ళు ఉండటంతో అక్కడ వేడినీళ్ళ కోసం గీజర్లు ఏర్పాటుకు ఆదేశించాము. ఆలయంలో దళారుల దందాకు చెక్‌పెడితే భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనం వీలౌతుంది. రాబోవు రోజుల్లో ఆలయానికి వచ్చే భక్తులు మళ్ళీ మళ్ళీ వచ్చేలా నిర్ణయాలు ప్రణాళికలు రూపొంది స్తున్నాను. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహు కేతుదోష నివారణ పూజలు, అభిషేకాలకు సంబంధించి పలు సంస్కరణలు చేపట్టనున్నాను. అంతేకాక వచ్చిన ప్రతి భక్తునికి నిత్యాన్న ప్రసాదంలో అవకాశం కల్పించనున్నట్లు వివరించారు.


మంత్రి సవితను సత్కరిస్తున్న ఆర్యవైశ్యకార్పోరేషన్ చైర్మన్ పారేపల్లి(దూండి) రాకేష్

# ఆర్యవైశ్యుల అభివృద్ధే మా ధ్యేయం

## బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్యవైశ్యుల అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్, డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పారేపల్లి (దూండి)రాకేష్ నియమితులయ్యారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు పారేపల్లి సాయిబాబు కుమారుడైన రాకేష్ సుదీర్ఘకాలం నుంచి టీడీపీ కార్యకర్త, ఆ పార్టీ వాణిజ్య విభాగం అధ్యకుడుగా వ్యవహరించారు. గురువారం రాకేష్ తాడేపల్లిలోని మంత్రి సవిత క్యాంపు కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా తనకు బాధ్యతలు అప్పగించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ తో పాటు మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందేలా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యక్రమాలనూ విజయవంతం చేస్తానని తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన దూండి రాకేష్ మంత్రి సవిత అభినందించారు. రాష్ట్రంలో ఆర్య వైశ్యుల అభివృద్ధికి ఆది నుంచి సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ను చంద్రబాబు ఏర్పాటు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. 201419 మధ్య ఆర్యవైశ్యుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.30కోట్ల మేర నిధులు వెచ్చించారన్నారు. ప్రస్తుత బడ్జెట్ లోనూ రూ.168 కోట్లు కేటాయించారన్నారు. ప్రభుత్వం అందజేసే పథకాలకు క్షేత్ర స్థాయిలోకితీసుకెళ్లాని దూండి రాకేశ్ కు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఆర్సీ అమలు చేయాలంటూ హైకోర్టు ఉద్యోగులు సిఎం చంద్రబాబుకు లేఖ

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీహైకోర్టు ఎంప్లాయూస్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారంలేఖ రాశారు. గత ప్రభుత్వం పీఆర్సీ కమిటీ వేసినా... నివేదిక ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి, కొత్త పీఆర్సీని ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో తమకు మంజూరు చేయాలని తాము కోరుతున్నామని అన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచేలా చూడాలని కోరారు. హైకోర్టు విభజన సమయంలో, తక్కువ వ్యవధిలో, తెలంగాణ నుంచి ఉద్యోగులందరూ కుటుంబాలను విడిచిపెట్టి ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చారని తెలిపారు. వారికి తగిన వసతి కల్పించడంలో చాలా ఇబ్బందులు ఉన్నాయన్నారు. హైకోర్టు ఉద్యోగులకు నామమాత్రపు చెల్లింపు ప్రాతిపదికన ఇంటి స్థలాలను కేటాయించడానికి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రోజువారీ జీవన వ్యయంలో భారీ పెరుగుదల దృష్ట్యా పెండింగ్‌లో ఉన్న డీఏలను వీలైనంత త్వరగా విడుదల చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# డిప్యూటి సిఎం పవన్‌తో తమిళనాడు తెలుగు ప్రతినిధుల భేటీ


ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారితో తమిళనాడు తెలుగు పీపుల్ ఫౌండేషన్ ప్రతినిధులు

**విజయవాడ.నవంబరు14.ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారితో తమిళనాడు తెలుగు పీపుల్ ఫౌండేషన్ ప్రతినిధులు గురువారం ఉదయం భేటీ అయ్యారు. మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రివర్యుల క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు తమిళనాడులో చెన్నై, కోయంబటూరు, కాంచి, మధురై, చెంగల్పట్, మధురై, తిరువళ్ళూరు, తిరుత్తణి ప్రాంతాల్లో తెలుగువారు అధికంగా ఉన్నారు. వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. చెన్నైలో తెలుగు భవనం నిర్మాణం చేపట్టాల్సి ఉంది. జయలలిత గారు ఈ భవనం నిర్మాణానికి అంగీకారం తెలిపారని కాలక్రమంలో ఆ ప్రాజెక్ట్ ముందుకు వెళ్లలేదు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలుగు భవనం నిర్మాణంపై చర్చించాల్సని విజ్ఞప్తి చేశారు. తమ ఫౌండేషన్ తరఫున చేస్తున్న సామాజిక సేవలను, తెలుగు భాష, సంస్కృతుల కోసం చేస్తున్న కృషిని వివరించారు. ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఉప ముఖ్యమంత్రివర్యులు అభినందించారు. ఈ భేటీలో ఫౌండేషన్ ప్రతినిధులు దేవరకొండ రాజు, ప్రొఫెసర్ కె.శ్రీనివాసరావు, ఎ.ఎం.మనోజ్, శ్రీమతి ప్రియా శ్రీధర్, బి.రఘునాథ్ పాల్గొన్నారు.

# మండలిలో వైఎస్సార్సీ నేతల తీరుపై మంత్రి లోకేష్ ఆగ్రహం

**మంగళగిరి,నవంబర్ 14,ప్రభాతవార్త :** గత వైసిపి పాలనలో చంద్రబాబు ప్రతిరోజు అసెంబ్లీకి వచ్చారని, నా తల్లిని అవమానించిన తర్వాతే బాయ్‌కాట్ చేశారని విద్య ఐటి శాఖలమంత్రి లోకేష్ పేర్కొన్నారు. శాసనమండలిలోవైసీపీ దుష్ప్రచారం పై ఆగ్రహం వ్యక్తంచేశారు. మండలిలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ 2014 నుంచి 2019వరకు చంద్రబాబునాయుడు పారిపోయారని వైసీపీ సభ్యులు మాట్లాడు తున్నారు. చంద్రబాబు హౌస్‌కు వచ్చారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. అది గుర్తు పెట్టుకోండి మీరు గౌరవ సభ అయిన తర్వాత వస్తాఅన్నారు. నా తల్లిని అవమానించారు. ఈ రోజు కావాలని సోషల్ మీడియాలో పోస్టులుకూడా అదేవిధంగా పెడుతున్నారు. మీరున్నారా హౌస్‌లో షర్మిల గారిని అవమానిస్తారు. విజయలక్ష్మీగారిని అవమానిస్తారు. నాతల్లిని అవమానిస్తారు. నేను కూడా మాట్లాడవచ్చు కానీ ఏనాడు మేం మాట్లాడలేదు. నా తల్లిని అవమానించారు. గనుకనే బాధ తట్టుకోలేక సభను బాయ్‌కాట్‌చేసి బయటకు వెళ్ళారు. మాఎమ్మెల్యేలు ఉన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదని అడుగుతున్నా...జగన్‌రెడ్డి కకాకుండా 10మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారు రాలేదు. మాతల్లిని అవమానిస్తే కూర్చోమంటారా. మాట్లాడవద్దా మేము. మేం మనుషులం కాదా? తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడు తున్నారు. అయితే ఎవర్ని అవమానించినా ఎట్టి పరిస్థితుల్లో ను తాము సమరి ధంచడం లేదని బొత్స అన్నారు. మంత్రి స్పందిస్తూ సమర్థిం చడం లేదని బొత్స మాట్లాడుతున్నారు. ఎవరైతే ఆ రోజు అవమానించారో వారికి టిక్కెట్లు ఇచ్చారు కదా..అది సమర్థించడం కాదా? వైసీపీ మండలి పక్ష నేత బొత్స ఆలోచించాలి. రాష్ట్రప్రజలు ఆనాడు చూశారు. అన్ని రికార్డెడ్‌గా ఉన్నాయి. బొత్స ఎందుకు సమరి ధస్తున్నారో నాకు అర్థం కావడం లేదన్నారు.

# తిరుమల ఘాట్‌లో బండరాళ్ల భయం

## - జోరు వానొస్తే కొండల్లోంచి జారిపడే ప్రమాదం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఎడతెరపి లేకుండా వరుసగా రెండుమూడురోజులు జోరువానొస్తే కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందనే భయం అటు టిటిడి అధికారుల్లో ఇటు భక్తుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటివరకు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో భారీ వర్షాలకు కొండల్లోంచి జారిపడిన భారీ బండరాళ్ళు వల్ల ఎవరికీ ప్రాణనష్టంగానీ, ప్రమాదం గానీ తలెత్తకపోయినా ఘాట్‌లో ప్రయాణం చేయాలంటే వాహనదారులకు, భక్తులకు భయం వీడటం లేదు. ఎప్పుడు... ఎక్కడ..... ఎలా కొండలపైనుండి జారిపడుతాయనేది అంచనా వేయలేకపోతున్నారు. పైగా ఇప్పుడు వర్షాకాలం ఆరంభమవడం...ఆపైన బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో వరుసగా భారీ వానలు కురుస్తున్నాయి. గత అక్టోబర్‌నెల 13,14,15తేదీల్లో వరుసగా కురిసిన భారీ వర్షాలకు తిరుపతి నుండి తిరుమలకు వచ్చే రెండో ఘాట్‌లో భారీగా బండరాళ్ళు జారిపడిన విషయం విదితమే. ముందుగానే అప్రమత్తంగా వ్యవహరించిన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఇంజనీరింగ్ అధికారులు. అటవీఅధికారులు ఎప్పటికప్పుడు జారిపడిన మట్టి, బండరాళ్ళను తొలగించారు. ఇలాంటి సందర్భాలు భారీగా నాలుగురోజులు వర్షాలు కురిస్తే ఎదుర్కోకతప్పడంలేదు. ఇప్పుడు మళ్ళీ అల్పపీడనం ప్రభావంతో రెండురోజులుగా జోరువానలు కురుస్తున్నాయి. ఈ వానలకు కొండల్లోంచి ఎప్పుడు బండరాళ్ళు జారిపడతాయనేది అందరిలోనూ నెలకొన్న సందిగ్ధత, భయం. తిరుమలకు చేరుకునే రెండోఘాట్ ప్రమాదకరమని, ఈ మార్గంలో కొన్నిచోట్ల మట్టిజారిపడి బండరాళ్ళు పడేప్రమాదం లేకపోలేదని దశాబ్ధకాలంక్రిందటే ఐఐటి నిపుణులు, ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరించారు. ఇందుకు ప్రత్యామ్నాయం సూచించినా కొంతవరకే పనులు చేపట్టారు. గత ఏడాది కూడా రెండోఘాట్‌లో దాదాపు కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే



ప్రమాదం ఉందని గుర్తించిన ప్రాంతాల్లో ఇంజనీరింగ్ అధికారులు గోడలను ఎత్తు పెంచడం, ఇనుప కంచెగ్రిల్స్ వేయడం చేశారు. అయినా కొండల్లో ఎక్కడ బండరాళ్ళు జారుతాయనేది నిర్దిష్టంగా గుర్తించలేకపోతున్నారు. రెండోఘాట్‌లో అలిపిరి వినాయకస్వామి గుడి దాటిన తరువాత లింకురోడ్డు మధ్య వరకు కొండచరియలు విరిగి పడే ప్రాంతాలను సూచాయప్రాయంగా గుర్తించిన ఇంజనీరింగ్ అధికారులు అందుకు తగ్గట్లు దాదాపు 15కిపైగా అటవీప్రాంతంలో పనులు మొదలుపెట్టారు. ఇవి ఇంకా జరుగుతూనే ఉన్నాయి.

**-భక్తుల భద్రతపై దృష్టి పెట్టాలి:** శేషాచలంకొండల్లో దట్టమైన అటవీప్రాంతాన్ని విడదీసి నాలుగుదశాబ్దాల క్రిందట రోడ్డుమార్గం నిర్మించిన తిరుమల తిరుపతి దేవస్థానం ,ప్రస్తుత పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. తిరుమలకు రెండవ ఘాట్‌రోడ్డు 18 కిలోమీటర్లు అటవీప్రాంతంలోనే నిర్మించారు. ఇందులో తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలుపులు, పూర్తిగా కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న ప్రాంతాలు ఉన్నాయి. వరుసగా రెండు,మూడురోజులు జోరు వర్షాలు కురిస్తే ఘాట్‌లో ఎప్పుడు,ఎక్కడ ఎలా కొండచరియలు విరిగిపడతాయో ఊహించలేని పరిస్థితి నెలకొంది. 2014వ సంవత్సరంలో, ఆ తరువాత 2021 నవంబర్-డిసెంబర్‌నెలల్లో భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమలకొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి రెండోఘాట్ పూర్తిగా దెబ్బతింది. అంతేగాక పెద్దపెద్ద కొండచరియలు విరిగిపడి రక్షణగోడలు ధ్వంసమయ్యాయి. వారంరోజులు పాటు ఏకంగా రెండోఘాట్‌ను మూసివేసి, మొదటిఘాట్‌లోనే వాహనాల రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో అప్పట్లోనే ఘాట్‌లో ప్రయాణం ప్రమాదకరమని చెన్నై ఐఐటి నిపుణులతోబాటు జెఎన్‌టియు ,కేరళ ఇంజనీరింగ్ బృందం పలు దఫాలుగా ఘాట్‌రోడ్లను పరిశీలించింది. వర్షాలకు కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో పూర్తిగా చెట్లు ,బండరాళ్ళను తొలగించి ధృడమైన రాతికట్టడం నిర్మించాలని సూచనలతో కూడిన ప్రతిపాదనలు ఇచ్చారు. ఈ ప్రతిపాదనలతో 2022 జనవరి, ఫిబ్రవరి నెలల్లోనే రెండోఘాట్‌లో చాలావరకు మరమ్మతులు చేసి ,రాతికట్టడాలతో గోడలను నిర్మించారు. వాటికి అడ్డుగా బలమైన ఇనుపకంచెలను ఏర్పాటుచేశారు. శాశ్వత విధానంలో రెండోఘాట్‌లో బండరాళ్ళు విరిగిపడకుండా చూడాలని, ఇందుకు రక్షణగోడలు నిర్మించాలని రెండేళ్ళ క్రిందట ఐఐటి,జెఎన్‌టియు నిపుణులు సూచించారు. వర్షాలకు గతంలో చోటుచేసుకున్న పరిణామాలు, ఘాట్‌లో కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న చోట్ల అనుసరించాల్సిన జాగ్రత్తలపై టిటిడి అధికారులు ముందుచూపుతోనే జాగ్రత్తపడుతున్నారు. అయితే వరుసగా రెండుమూడు రోజులు బలమైన వర్షాలు వస్తే పరిస్థితిని అంచనా వేయలేకపోతుండటంతో రానున్న రోజుల్లో చిన్నపాటి ఆటంకం కలగకుండా ఐఐటి నిపుణుల హెచ్చరికలతో అప్రమత్తం కావడానికి ప్రతిపాదనలు అమలుచేసేందుకు ఉపక్రమించాల్సిన అవసరం ఉంది.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆలయంలో కేజ్రీవాల్ ఆధ్యాత్మిక అనుభూతి

### - దేశప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్ష



**తిరుమల,నవంబర్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** "ఆప్"కన్వీనర్, ఢిల్లీ మాజీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దంపతులు గురువారం ఉదయం కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. సాంప్రదాయదుస్తుల్లో నుదుటిన తిరునామం ధరించి.... ఆలయంలోనికి ప్రవేశం చిన ఆయన ఆద్యంతం భక్తిభావంతోనే గడిపి ,గోవిందుని దర్శనం చేసుకుని ఆధ్యాత్మిక అనుభూతి పొందారు. బాలలదినోత్సవం రోజు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఢిల్లీప్రజలకు అంతా మంచి జరగాలని, స్వామివారి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారి దర్శనానంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలేశుని దర్శనం బాగా జరిగిందని, టిటిడి అధికారులు ఏర్పాట్లు బావున్నాయని కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్డీకాసుల స్వామికి వజ్రవైఢూర్యాల స్వర్ణవైజయంతి మాల

### - రూ.2కోట్ల విలువైన ఆభరణాలు విరాళం



**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఏకంగా వజ్రవైడూర్యాలు పొదిగిన స్వర్ణవైజయంతి మాలను భక్తురాలు విరాళంగా అందజేశారు. టిటిడి ధర్మకర్తలమండలి మాజీ ఛైర్మన్, దివంగత డికె ఆదికేశవులు నాయుడు మనవరాలు తేజస్వీ ఈ వైజయంతిమాలను గురువారం మధ్యాహ్నం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. ఈ మాలను స్వామివారి ఉత్సవమూర్తులకు టిటిడి అధికారులు అలంకరించనున్నారు. స్వామివారిపై భక్తివిశ్వాసాలతో ఈ వైజయంతిమాలను విరాళమిచ్చినట్లు దాత తెలిపారు. ఇదిలా ఉండగా నేడు (శుక్రవారం )ఉదయం తిరుచానూరు పద్మావతిఅమ్మవారికి కూడా ఈ స్వర్ణ వైజయంతిమాలను మరొకటి విరాళంగా అందించనున్నారు.

## శృంగేరి పీఠాధిపతిని కలిసిన టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శృంగేరి శారదపీఠం ఉత్తరాధికారి విదుశేఖర భారతి తీర్థస్వామిని గురువారం సాయంత్రం తిరుమలలోని మఠంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు కలిశారు. టిటిడి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తిరుమ లకు వచ్చిన మర్యాదపూర్వకంగా విదుశేఖర భారతి తీర్థస్వామికి ఆలయ మర్యాదలతో కలిసి ఆశీర్వచనం అందుకున్నారు. సనాతన ధర్మవ్యాప్తి విస్తృతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై స్వామితో ఛైర్మన్ చర్చించారు.

## శ్రీవారి సేవలో శృంగేరిపీఠం ఉత్తరాధికారి విదుశేఖరభారతి



**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం శృంగేరి శారదపీఠం ఉత్తరాధికారి విదుశేఖరభారతి స్వామి శిష్యులతో కలసి దర్శించు కున్నారు. స్వామివారిఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల కొండపై జోరువాన

**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో బుధవారం రాత్రి నుండి తిరుమలలో జోరు వర్షం కురిసింది. గురువారం ఉదయం కూడా మోస్తరు వానతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. గత రెండురోజులుగా బలమైన వర్షం కురుస్తోంది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షం నీటికి ఆలయం పరిసరాలు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో విపరీతమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను, ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు, భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది. చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే వణుకుతున్నారు.

## 18న కార్తిక దీపోత్సవం - టిటిడి పరిపాలనభవనం ప్రాంగణం ముస్తాబు



**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో సోమవారం రోజు టిటిడి పలుచోట్ల కార్తీకదీపోత్సవాలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా తొలిసోమవారం 18వతేదీ తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలో కార్తీకదీపాలు వెలిగించి భక్తిభావాన్ని చాటనున్నారు. ఇందుకోసం పరిపాలన భవనం ప్రాంగణం వెనుకవైపు మహిళలు కూర్చుని దీపాలు వెలిగించేలా దీపపు దిమ్మెలు, నేతి వత్తులు ఏర్పాటుచేస్తున్నారు. మైదానం మొత్తం తివాచీలు, ఒక్కో దీపపు దిమ్మెవద్ద తులసిమొక్కను ఉంచుతారు. కార్యక్రమం అనంతరం తులసిమొక్కను మహిళలకు అందిస్తారు. వేదికను శోభాయమానంగా పుష్పాలతో, విద్యుత్‌దీపాలతో, వేదిక ఇరువైపులా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సెట్టింగ్‌లు ఏర్పాటుచేస్తున్నారు. పచ్చని అరటిచెట్లు, మామిడితోరణాలు, విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న సినీనటుడు సాయిధరమ్‌తేజ్

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 14, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు గురువారం నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల



శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఒ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఇక బిల్వార్చన సేవను ఈనెల 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఒ కెఎస్ రామారావు ప్రకటించారు.

15-11Pg5exHT.qxd OK:15-11Pg5exHT.qxd 1/1/02 7:22 AM Page 1



# నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌గా తులసీ గబ్బర్డ్

## మరో నియామకాన్ని ప్రకటించిన ట్రంప్



**వాషింగ్టన్, నవంబరు 14:** అమెరికా కొత్త అధ్యక్షుడుగా రెండోసారి ఎన్నికయిన రిపబ్లికన్ నేత డొనాల్డ్‌ట్రంప్ మరో నియామకాన్ని ప్రకటించారు. డెమొక్రాట్ల పార్టీనుంచి వైదొలిగిన తర్వాత 2022లో గబ్బర్డ్ ఈసారి ఎన్నికల్లో ట్రంప్‌ను సమర్థించారు. గతంలో ఒకసారి శ్వేతసౌధం అధ్యక్షపదవికి కూడా కమలాహ్యారిస్‌తో పోటీ పడ్డారు. ఆమెకున్న తెగువ, సాహసోపేతమైన కార్యాచరణ వంటివి ట్రంప్‌ను ఆకర్షించాయి. అందుకే ఆమెకు అత్యంత కీలకమైన నేషనల్ ఇంటెలిజెన్స్ సర్వీస్‌కు డైరెక్టర్ పదవిలో నియమించారు. ఈ పదవిలో ఆమె అమెరికాలోని 18 నిఘా ఏజెన్సీలను పర్యవేక్షిస్తారు. గబ్బర్డ్ అంతకుముందు ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతును వ్యతిరేకించారు. తననియామకంపై ఆమె ట్రంప్‌కు కృతజ్ఞతలు చెపుతూ విధుల్లో చేరేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న డైరెక్టర్ డిఎన్ఐ అవ్రిల్ హేయిన్స్ స్థానంలో ఆమె పనిచేస్తారు.

అమెరికన్‌సమోవా అని గబ్బర్డ్ 1981 ఏప్రిల్ 12వ తేదీ లెలోలోవాలో జన్మించారు. రెండేళ్ల ప్రాయంలోనే ఆమె కుటుంబం హవాయిలో స్థిరపడింది. టీనేజర్‌గా ఉన్నపుడే ఆమె హెల్తీ హవాయి కోయెలిషన్ అనే కూటమిని ప్రారంభించారు. లాభాపేక్షలేని పర్యావరణవేత్తగా పనిచేసారు. హవాయి పసిఫిక్ యూనివర్సిటీనుంచి 2009లో బిజినెస్ డిగ్రీ తీసుకున్నారు. ఆమె తండ్రి మైక్ గబ్బర్డ్ రిపబ్లికన్ పార్టీనుంచి డెమొక్రాట్లకు మారి హవాయి రాష్ట్ర సెనేటర్‌గా వచ్చారు. సినిమాటోగ్రాఫర్ అబ్రహం విలియమ్స్‌ను గబ్బర్డ్ వివాహంచేసుకున్నారు. ఆర్మీనేషనల్ గార్డుగా 20 ఏళ్లుపనిచేసారు. ఇరాక్, కువైట్‌లలో కూడా పనిచేసారు. 2005లో ఆమెకు కంబాట్ మెడికల్ బ్యాడ్జ్ పురస్కారంలభించింది. ఇరాఖీ ఫ్రీడమ్-3లో పని చేసినందుకుగాను ఈ అవార్డు ఇచ్చారు. హౌస్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కమిటీలో ఆమెకు రెండేళ్ల అనుభవం ఉంది. గబ్బర్డ్ మొదట ప్రతినిధుల సభకు ఎన్నికయ్యారు. అయితే ఇరాక్‌కు వెళ్లాల్సి రావడంతో ఆమె వదులుకోవాల్సి వచ్చింది. హవాయినుంచే మళ్లీ ఎన్నికయ్యారు. సభలో మొదటి హిందూ సభ్యురాలిగా వచ్చారు. భగవద్గీతపైనే చేయివేసి ఆమె ప్రమాణంచేసారు. 2020లో తులసీ గబ్బర్డ్ డెమొక్రట్ల తరపున అధ్యక్షపదవికి నామినేట్‌కావాలన్న లక్ష్యంతో వెలుగులోకి వచ్చారు. దేశం విదేశీ మిలిటరీ వివాదాల్లో జోక్యాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ తర్వాత రేసునుంచి వైదొలిగి జోబైడెన్‌ను సమర్థించారు. రెండేళ్ల తర్వాత ఆమె ఆపార్టీకి గుడ్‌బై చెప్పారు. ఈ ఏడాది తొలినాళ్లలోనే గబ్బర్డ్ డొనాల్డ్‌ట్రంప్‌కు మద్దతుపలికారు. ట్రంప్ పాపులారిటీ పెంచేందుకు ఎంతోప్రయత్నం చేసారు.

అక్టోబరులో నార్తకరోలినాలో జరిగిన ర్యాలీలో ఆమె రిపబ్లికన్‌గా స్వీయప్రకటన చేస్తూ డెమొక్రాట్ల పార్టీని గుర్తింపులేని పార్టీఅని విమర్శించారు. ట్రంప్ కమలాహ్యారిస్‌ల ఎన్నికల భేటీలో ట్రంప్‌కు గబ్బర్డ్ తెరవెనుక సాయం చేయడంతో ట్రంప్ రేసులో మరింత ముందుకు రాగలిగారు. వీటన్నింటినీ పరిగణనలోనికి తీసుకున్న ట్రంప్ ఏకంగా అత్యంత కీలకమైన నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీకి డైరెక్టర్‌గా నియమించారు.



## కార్తికపౌర్ణమికి అయోధ్యలో మరో రికార్డు

**అయోధ్య, నవంబరు 14:** ఉత్తరప్రదేశ్‌లోని పవిత్ర పుణ్యక్షేత్రం అయోధ్యలో మరోరికార్డు నమోదు చేసేందుకు యుపి ప్రభుత్వం సిద్ధం అవుతోంది. కార్తీక పౌర్ణమిసందర్భంగా అయోధ్యలో చరిత్రాత్మక స్థాయిలో కార్తీకదీపోత్సవం నిర్వహించాలని యోగి ఆదిత్యనాథ్ నిర్ణయించారు. అయోధ్యలోని సరయూ తీరంలో ఇప్పటికే మూడు రికార్డులు నమోదయ్యాయి. గతనెలలో 35 వేలమంది వలంటీర్లు 55 ఘాట్లలో 28 లక్షల దీపాలు వెలిగించారు. కేవలం 72 గంటల్లోనే దీపాలను అలంకరించి అయోధ్యలో సరికొత్త రికార్డు సృష్టించారు. అదేవిధంగా గతనెల 30వ తేదీ సాయంత్రం ఏకకాలంలో 1100 హారతులు పట్టారు. సరయూ ఒడ్డున యుపి పర్యాటకశాఖ ఈ రికార్డునమోదుచేసింది. హారతి సమయంలో అందరూ ఒకేరకమైన దుస్తులు ధరించారు. అలాగే ఈనెల 9వ తేదీ సాయంత్రం కూడా అయోధ్యలో 35 లక్షలమంది భక్తులు ప్రదక్షిణలుచేసి మరో రికార్డుసాధించారు. 24గంటలపాటు ఈప్రదక్షిణలు కొనసాగాయి. ఇపుడు 15వ తేదీ అంటే శుక్రవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా అత్యధిక సంఖ్యలోభక్తులు అయోధ్యకు తరలివచ్చి సరయూనదిలో పుణ్యస్నానాలు ఆచరించనున్నట్లు స్థానిక అధికారులు చెప్పారు. ఇందుకోసం 12 చోట్ల తాత్కాలిక ఆరోగ్య శిబిరాలు కూడా ఏర్పాటుచేసారు. భద్రతకోసం డ్రోన్‌కెమేరాలతో నిఘా పెట్టారు. సరయూ నదిలోని అన్ని ఘాట్లలో ఈ పుణ్యస్నానాలు ఆచరించేవిధంగా జిల్లాయంత్రాంగం ఏర్పాట్లు చేసింది.



## సిద్ధిఖీపై కాల్పుల తర్వాత ఆసుపత్రివద్దనే తచ్చాడిన కీలక హంతకుడు గౌతమ్

**ముంబయి, నవంబరు 14:** మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధికీపై కాల్పులు జరిపి హత్యచేసిన నిందితుల్లో ప్రధాన షూటర్ ఆయన చనిపోయిన వార్తను ధృవీకరించుకునేందుకు ఆసుపత్రివద్దనే అర్థగంటపాటు తచ్చాడినట్లు విచారణలో అంగీకరించాడు. కాల్పులు తర్వాత లీలావతి ఆసుపత్రి బయట కొంతసేపు వేచి ఉన్నాడని సిద్ధికీ చనిపోయాడని వైద్యులు, పోలీసులు ధృవీకరించిన తర్వాత అక్కడినుంచి వెళ్లిపోయినట్లు తెలిపాడు. కాల్పులు తర్వాత వెంటనే తన చొక్కాను మార్చేసుకుని ఆసుపత్రివద్ద 30 నిమిషాలు వేచి ఉన్నానని, గుంపులోనే ఒకడిగా ఉంటూ సిద్ధికి పరిస్థితి విషమంగా ఉందని తెలిసిందని ఆ తర్వాత చనిపోయాడన్న ప్రకటన వెలువడిన తర్వాతనే అక్కడినుంచి వెళ్లినట్లు చెప్పాడు.

66 ఏళ్ల సిద్ధికీ ముంబయిలోని బాంద్రాలో ఆయన కుమారుడి కార్యాలయంలోనే కాల్పులకు గురయ్యాడు. రెండు బుల్లెట్ గాయాలు కావడంతో వెంటనే లీలావతి ఆసుపత్రికి తరలించారు. అక్కడే చనిపోయినట్లు తేల్చారు. నిందితుడి వివరాలప్రకారం ప్రాథమికంగా తన అనుచరులు ధర్మరాజ్ కశ్యప్, గుర్మెయిల్‌సింగ్, ఉజ్జయిన్ రైల్వేస్టేషన్‌లో కలవాలని ప్లాన్ వేసుకున్నామని, బిష్ణోయ్‌గ్యాంగ్ సభ్యుడు మమ్మల్ని అక్కడినుంచి వైష్ణోదేవికి తీసుకెళతారని మాకు చెప్పారన్నాడు. అయితే ఈప్లాన్ విఫలం అయిందని, కశ్యప్‌సింగ్ పోలీసులకు చిక్కాడని దీనితో మమ్మల్ని కూడా అరెస్టులుచేసారని నిందితుడు చెప్పాడు. కీలక నిందితుడినలుగురుస్నేహితుల సంభాషణే ముంబయి పోలీసులు గౌతమ్‌ను ట్రాక్‌చేసేందుకు సులువయింది. ముంబయి క్రైమ్‌బ్రాంచ్ యుపి పోలీస్ ఎస్టీఎఫ్ గౌతమ్‌ను అనురాగ్‌కశ్యప్, గ్యాన్‌ప్రకాష్ త్రిపాఠి, ఆకాష్ శ్రీవాస్తవ, అఖిలేంద్ర ప్రతాప్‌సింగ్‌లను నేపాల్‌సరిహద్దుల్లో పట్టుకున్న సంగతి తెలిసిందే. గౌతమ్ నలుగురు మిత్రులు నిందితుడు దేశంనుంచి పరారీ అయ్యేందుకు సహకరించారని పోలీసులు తెలిపారు. మొబైల్‌ఫోన్లలో ఇంటర్నెట్‌కాల్స్‌తో వారు గౌతమ్‌తో టచ్‌లోనే ఉన్నారన్నారు. కాల్పుల తర్వాత గౌతమ్ కుర్లాకు వెళ్లాడు. లోకల్‌ట్రైన్‌లో థాణెకు వెళ్లి అక్కడినుంచి పూణెకు వెళ్లాడు. అక్కడ తన మొబైల్‌ఫోన్‌ణు పారేసి పూణెలో ఏడురోజులపాటు నివసించాడు. యుపిలోని ఝాన్సీ,లక్నోప్రాంతాల్లోకూడా తిరిగాడు.

## శ్రీలంక అధ్యక్షుడికి సవాల్‌గా మారిన ఎన్నికలు

### మెజార్టీ సాధన దిశగా అధ్యక్షుడు దిసనాయకే వ్యూహాలు



**కొలంబో, నవంబరు 14:** దేశం యొక్క కొత్త, మార్క్సిస్ట్ వైఖరిఉన్న అధ్యక్షుడికి తన పార్టీ అధికారాన్ని పటిష్టం చేసుకోవడానికి, ఆర్థిక పునరుద్ధరణ హామీలను అనుసరించడానికి కీలకమైన పార్లమెంటరీ ఎన్నికల్లో శ్రీలంక ప్రజలు గురువారం ఓటు వేశారు. సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ ముగిసింది. 17 మిలియన్ల కంటే ఎక్కువ మంది ప్రజలు ఓటు వేశారు. ఓటింగ్ శాతంపై వివరాలు వెంటనే అందుబాటులో లేకున్నా పోలింగ్‌లో పట్టుసాధిస్తామని ప్రస్తుత అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే చెపుతున్నారు. ఎన్పీపీ పార్టీ తరపున పోటీచేసి ఆయన తక్కువ మెజార్టీతోనే అధ్యక్షపదవిని చేపట్టారు. ఇపుడు పార్లమెంటు ఎన్నికల్లో పూర్తి మెజార్టీని సాధించాలని చూస్తున్నారు.

ద్వీప దేశాన్ని పరిపాలిస్తున్న సాంప్రదాయ రాజకీయ పార్టీల తిరస్కరణకు గుర్తుగా సెప్టెంబరు 21న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయక విజయం సాధించారు. అయితే మెజార్టీ సాధించడంలో దిసనాయక విఫలమయ్యారు. 225 మంది సభ్యుల పార్లమెంటుపై నియంత్రణ సాధించాలంటే కనీసం 113 సీట్లు సాధించాలి. 225 స్థానాలకుగాను 8821 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 1.70 కోట్లకుపైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019లో స్థాపించిన ఎన్‌పీపీ శ్రీలంక రాజకీయ రంగానికి కొత్తగా వచ్చినది దాని అభ్యర్థులు చాలా మంది సంప్రదాయ పార్టీల నుండి బాగా స్థిరపడిన రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా రాజకీయాల్లో కొత్త ముఖాలు. ఎన్నికైన పార్లమెంటు సభ్యుల కోసం 196 స్థానాలకు 8,821 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అధ్యక్ష ఎన్నికలలో రెండవ స్థానంలో నిలిచిన సాజిత్ ప్రేమదాస యునైటెడ్ పీపుల్స్ పవర్ పార్టీ ఎన్పీపీ యొక్క ప్రధాన పోటీ. తన పార్టీ అభ్యర్థుల ప్రచారంలో తమ పార్టీ అభ్యర్థులకు ఎక్కువ ఓట్లు వేసి గెలిపించాలంటూ దిస్సనాయకే ప్రచారం కూడా చేసుకున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో దిస్సనాయకే వాగ్దానం చేసిన సంస్కరణలను అమలు చేయడానికి సంకీర్ణంపై ఆధారపడవలసిన అవసరం లేదు. ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడే అవకాశం ఉంది. 2022లో తన విదేశీ రుణాన్ని ఎగవేసిన తర్వాత దివాలా తీసిన తర్వాత ద్వీప దేశం ఆర్థిక సంక్షోభం నుండి బయటపడటానికి కష్టపడుతున్న తరుణంలో శ్రీలంక ప్రజలకు ఈ ఎన్నికలు కీలకంగా నిలిచాయి. మొత్తం 13,314 పోలింగ్‌కేంద్రాల్లో ఉదయం ఏడునుంచి సాయంత్రం నాలుగు గంటలవరకూ పోలింగ్ జరుగుతోంది. ఓటింగ్‌పూర్తయిన తర్వాత శుక్రవారం లెక్కింపులో ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## వాట్సప్‌ను నిషేధించాలి

### కోర్టులో పిటిషన్ దాఖలు!

**న్యూఢిల్లీ, నవంబరు14:** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని ఆరోపిస్తూ దానిపై నిషేధం విధించేలా కేంద్రానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిని పరిశీలించిన సుప్రీం ధర్మాసనం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. వాట్సప్‌పై నిషేధం విధించాలని కోరుతూ కేరళకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అక్కడి హైకోర్టును ఆశ్రయించాడు. ఐటి నిబంధనలు 2021 పాటించడంలేదని ఆరోపించాడు. యూజర్ వైపు మార్పులుచేసే ఆస్కారం ఉందని, సందేశం మూలాలు కనుక్కోవడంకూడా సాధ్యంకాదని పేర్కొన్నాడు. వ్యక్తిగత గోప్యతకు సంబంధించి యూరప్‌లో ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తోన్న వాట్సప్, భారత్‌లో మాత్రం ఇక్కడి చట్టాలను పాటించేందుకు నిరాకరిస్తోందని చెప్పాడు. అయితే ఇది తొందరపాటు చర్యగా పేర్కొన్న కేరళ హైకోర్టు ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇదే విషయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన పిటిషనర్ పౌరుల ప్రాథమిక హక్కులను వాట్సప్ ఉల్లంఘిస్తోందని, జాతీయ ప్రయో జనాలకు ముప్పుగా మారిందని ఆరోపించాడు.

సాంకేతికతను మార్చుకోకుండా, ప్రభుత్వానికి సహకరించకుంటే దేశంలో దీని కార్యకలాపాలను నిషేధించాలని సూచించాడు. ఇటువంటి అనేక వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లను కేంద్రం నిషేధించిన విషయాన్ని గుర్తుచేశారు. దీనిని పరిశీలించిన జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఆ పిల్‌ను కొట్టివేసింది.

## నటి కస్తూరికి మద్రాస్ హైకోర్టు బెయిల్ తిరస్కృతి

**చెన్నై, నవంబరు 14:** చలనచిత్ర నటి కస్తూరికి మద్రాస్ హైకోర్టు ముందస్తు బెయిల్‌ను నిరాకరించింది. తెలుగుజాతిపై అనుచిత వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్‌కోసం మద్రాసు హైకోర్టును ఆశ్రయించగా పిటిషన్‌పై జస్టిస్ ఆనంద్ వెంకటేశ్ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణచేసింది. ఆమె దాఖలుచేసిన బెయిల్‌పిటిషన్‌ను కొట్టివేసింది. ఈనెల 3న చెన్నైలోజరిగిన కార్యక్రమంలోపాల్గొన్న నటి కస్తూరి మాట్లాడుతూ తమిళరాజులకు సేవచేసుకునేందుకు వచ్చినవారే తెలుగువారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. 300 ఏళ్లకిందట ఒకరాజువద్ద అంతఃపుర మహిళలకు సేవచేసేందుకు వచ్చిన తెలుగువారు. ప్రస్తుతం మాది తమిళజాతి అంటుంటే మరి ఎప్పుడో ఇక్కడకు వచ్చిన బ్రాహ్మణులను తమిళులు కాదనిచెప్పేందుకు మీరెవరంటూ ద్రవిడ సిద్ధాంత వాదులపై



మండిపడ్డారు. ఇతరుల ఆస్తులను లూటీ చేయవద్దని, ఇతరుల భార్యలపై మోజుపడొద్దని, ఒకరికంటే ఎక్కువమంది భార్యలను చేసుకోవద్దని బ్రాహ్మణులు చెపుతుండటంవల్లనే తమిళనాడులో వారికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోందని కస్తూరి విమర్శించారు. ఈ వ్యాఖ్యలు వివాదం కావడంతో కస్తూరి బహిరంగ క్షమాపణలు చెప్పారు. తాను తెలుగువారిపై ఎలాంటి వ్యాఖ్యలుచేయలేదన్నారు.

కాగా కస్తూరి వ్యాఖ్యలపై తెలుగు సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేసాయి. ఆమెపై పోలీసులకు ఫిర్యాదుచేసాయి. చెన్నై ఎగ్మోర్ తెలుగుసంఘం చేసిన ఫిర్యాదుతో పోలీసులు పలు సెక్షన్లకింద కేసునమోదుచేసారు. కేసులో విచారించేందుకు సమన్లు ఇచ్చేందుకు పోలీసులు ఆమె ఇంటికి వెళ్లారు. ఫోన్ చేయడంతో స్విచ్ఛాఫ్ ఉండటంతో పరారీలో ఉన్నట్లు పోలీసులుగుర్తించారు. అరెస్టు నుంచి తప్పించుకోడానికి మద్రాస్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలుచేసారు. పిటిషన్‌పై విచారణజరిపిని కోర్టు తిరస్కరించింది. కస్తూరి గతంలోకూడా వివాదాస్పద వ్యాఖ్యలుచేసి వార్తల్లో నిలిచారు. తఆమె తాను నటించిన సినిమాలక్నా ఏదో ఒక అంశంపై వ్యాఖ్యలుచేసి వివాదాస్పదం అవుతున్నారు.

## రాజ్యాంగం నుంచి 'సెక్యులర్' పదం తొలగించాలి

### బంగ్లాదేశ్ అటార్నీ జనరల్ వాదన

**ఢాకా, నవంబరు 14:** బంగ్లాదేశ్ రాజ్యాంగం నుంచి సెక్యులర్ పదం తొలగించాలని అటార్నీ జనరల్ ఎండి అసదుజ్జమాన్ ఆ దేశ సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. దేశంలో 90 శాతం మంది ప్రజలు ఒకే మతానికి చెందిన వారు కావడంతో ఇది అవసరం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని 15వ సవరణపై ఆ దేశ సుప్రీంకోర్టులో జస్టిస్ ఫర్హా మహబూబ్, దేబాశీష్ రాయ్‌చౌధరీ బెంచ్ ఎదుట ఆయన వాదనలు వినిపించారు. 'గతంలో రాజ్యాంగం భగవంతుడిపై విశ్వాసం ఉంచేది. అలాగే ఉండాలని కోరుకుంటున్నాను. ఆర్టికల్ 2ఎ అన్ని మతాలకు సమాన హక్కుల గురించి చెబుతుంది. ఆర్టికల్ 9 బెంగాలీ జాతీయత గురించి మాట్లాడుతుంది. ఇది పరస్పర విరుద్ధం. రాజ్యాంగ సవరణలు ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబించాలి. అంతేకానీ, నియంతృత్వాన్ని కాదు. ప్రజాస్వామ్యాన్ని అణచివేయకుండా ఉన్న ఆర్టికల్ 7ఎ, 7బి అభ్యంతరకరం. ఇవి సంస్కరణలను అడ్డుకోవడంతోపాటు.. రాజకీయ శక్తి ఏకీకరణకు దారితీస్తోంది' అని వాదించారు. అంతేకాదు.. బంగ్లాదేశ్ విమోచన యోధుడు షేక్ ముజిబుర్ రెహ్మాన్‌ను జాతిపితగా పిలవడం దేశాన్ని విభజిస్తోందని ఎండి అసదుజ్జమాన్ ఆరోపించారు. ఇది వాక్ స్వేచ్ఛను హరిస్తోందన్నారు. ఆయన సేవలు చాలా అమూల్యమైనవి అయినా.. ఆయన్ను గౌరవించాలని బలవంతం చేయడంతో వ్యతిరేకత వస్తోందన్నారు. రాజ్యాంగంలో 15వ సవరణను రద్దుచేయాలని కోరారు. మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాను పూర్తిగా అణచివేయాలని అక్కడి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

ఇప్పటికే ఆమెపై పలు కేసులు బనాయించింది. భారత్‌లో తలదాచుకుంటున్న ఆమెను స్వదేశానికి రప్పించేందుకు ఇంటర్‌పోల్ సాయం కోరనున్నట్లు ఇటీవలే తెలిపింది. ఈ యేడాది జూలై-ఆగస్టు నెలల్లో విద్యార్థుల ఉద్యమాన్ని ఆమె నేతృత్వంలోని అప్పటి ప్రభుత్వం దారుణంగా అణచివేయడంతో 753 మంది విద్యార్థులు చనిపోయారని పేర్కొంది. వేలాదిమంది గాయపడ్డారని వెల్లడించింది. తాజాగా ఆమె తండ్రి ముజిబుర్ రెహ్మాన్ కీర్తిని కూడా మెల్లగా తగ్గించేందుకు యత్నిస్తోంది.

## 131 క్లాస్‌రూమ్‌లు, 7 ల్యాబ్‌లు..

### ఎక్కడో కాదు ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలలో..

**న్యూఢిల్లీ, నవంబరు 14:** దేశ రాజధాని నగరం ఢిల్లీలో ఆప్ సర్కార్ విద్యా రంగానికి ఎంతటి ప్రాధాన్యమిస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇప్పటికే అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకోవడంతో పాటు దేశంలోనూ పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలనే సంకల్పంతో ఢిల్లీలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన అతి పెద్ద పాఠశాలను నిర్మించారు. సరికొత్త హంగులతో సుందర్ నగరిలో ఏర్పాటు చేసిన ఈ ప్రభుత్వ పాఠశాలను ఢిల్లీ సిఎం అతిశీ గురువారం ప్రారంభించారు. బాలల దినోత్సవం రోజున ఈ అద్భుతమైన ప్రపంచస్థాయి పాఠశాలను విద్యార్థులకు అంకితం చేయడంపై సిఎం అతిశీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె పాఠశాల ఫొటోలను పోస్టు చేశారు. భూ మాఫియా నుంచి స్వాధీనం చేసుకున్న స్థలంలో ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ మార్గదర్శకత్వంలో రద్దీ ప్రదేశంలో నిర్మించిన ఈ నూతన పాఠశాల 7 వేల మందికిపైగా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు.

## బోయింగ్‌లో 17వేల మంది ఇంటికి!

### పదిశాతం ఉద్యోగులకు పింక్‌స్లిప్‌లు జారీ

**న్యూయార్క్, నవంబరు14:** ఉద్యోగుల్లో కోతవిధించేందుకు అంతర్జాతీయ విమానతయారీసంస్థ బోయింగ్‌కూడా సిద్ధం అయింది. ముందు రోజునుంచే బోయింగ్‌కంపెనీ ఉద్యోగులకు పింక్‌స్లిప్‌లు పంపిస్తోంది. ప్రణాళికా బద్ధంగా ఉద్యోగులపై వేటు వేయకపత్పదని కంపెనీ ప్రకటించింది. ప్రస్తుతం మొత్తం సిబ్బందిలో పదిశాతం మందిని ఇంటికి పంపించే ప్రక్రియ చేపట్టింది. అంటే సుమారు 17 వేలమంది ఉద్యోగులపై వేటువేసినట్లు తెలుస్తోంది. ఇటీవలికాలంలో ఈ బహుళజాతి సంస్థలో విభిన్న అంశాలపరంగా సంక్షోభాలు ఎదురయ్యాయి. దీనివల్ల ఉత్పత్తిని కూడా తగ్గించింది. జనవరిలో ఎదురయిన సమస్యల కారణంగాను, ఒకసారి మూసివేసేపరిస్థితులు కల్పించిన సమ్మె వంటివి కొన్ని వారాలపాటు ఉత్పత్తిని దెబ్బతీసాయి. కొన్నేళ్లుగా ఎదురవుతున్న ఈ సంక్షోభంనుంచి బయటపడాలంటే ఇక ఉద్యోగులను కుదించాల్సిందేనని కంపెనీ చెపుతోంది. బోయింగ్ వంటి కంపెనీలు కూడా ఈపరిస్థితులు అవలంభించాల్సి వస్తోంది. ఒకప్పుడు మానేసినఉద్యోగులనుకూడా పనుల్లోకి రావాలని కోరిన కంపెనీలు ఇపుడు తప్పనిసరి లేఆఫ్‌లుఇస్తున్నాయి. కొవిడ్‌కాలంలోని లేఆఫ్‌లు మళ్లీ వస్తున్నాయని తెలుస్తోంది. అమెరికాలోని సియాటెల్‌లో నిరుద్యోగతి రేటు నాలుగుశాతంగా ఉంది. ఏరోస్పేస్ వర్కర్లకు డిమాండ్ ఉంది అయినా కూడా బోయింగ్ వంటి కంపెనీలు లేఆఫ్‌కువెళ్లక తప్పడంలేదు. 50కిపైగా స్పేస్ కంపెనీల్లో 1350 వరకూ ఆఫర్లు ఉన్నాయి.

## ప్రార్థనా మందిరాల వద్ద ఆందోళనలు చేపట్టొద్దు: కెనడా

**ఒట్టావా, నవంబరు 14:** ప్రార్థనా మందిరాల వద్ద 100 మీటర్ల మేరకు ఎటువంటి ఆందోళనలను చేపట్టకూడదని కెనడాలోని బ్రాంప్టన్ నగరపాలక కౌన్సిల్ నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు నగర మేయర్ పాట్రిక్ బ్రౌన్ నేతృత్వంలోని సిటీ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఇటీవల కాలంలో జాతులపై పెరుగుతున్న దాడుల విషయంలో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కొత్తచట్టం ప్రకారం ప్రార్థనా మందిరాలకు 100 మీటర్ల పరిధి వరకు సేఫ్టీజోన్‌గా మారుతుంది. దీనిని ఉల్లంఘించిన వారికి భారీగా జరిమానాలు విధించనున్నారు. మరో నగరం మిస్ససాగులోని సిటీ కౌన్సిల్ కూడా ఇలాంటి తీర్మానమే చేసింది. దీనిని సిటీ కౌన్సిలర్ దీపికా దామెర్ల ప్రతిపాదించగా 10 మంది సభ్యులు ఆమోదం తెలిపారు. దీని ప్రకారం ప్రార్థనా మందిరాల వద్ద ఆందోళన చేపట్టడంపై నిషేధం విధించినట్లయింది. ఈ విషయాన్ని దీపికా ఎక్స్‌లో పోస్టు చేశారు. దీపికా గతంలో ఆ ప్రావిన్స్ కేబినెట్ మంత్రిగా కూడా పనిచేశారు. శాంతియుతంగా చేసే ఆందోళనలైనా కవ్వింపులకు కారణమవుతాయి అని ఆ తీర్మానంలో వెల్లడించింది. ఈ నెల మొదట్లో కొందరు ఖలిస్థానీ దుండగులు బ్రాంప్టన్‌లోని హిందూ సభా మందిర్‌పై దాడి చేశారు. అక్కడి భక్తులను గాయపరిచేందుకు యత్నించారు. ఈ ఘటనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ మాల్టోన్‌లో గురుగోబింద్ సభ వద్ద ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పలు ఆలయాల్లో కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

## ఎస్డీఎంను చెంపదెబ్బకొట్టిన అభ్యర్థి అరెస్టు

**న్యూఢిల్లీ, నవంబరు 14:** రాజస్థాన్‌లోని డియోలి ఉనియారా అసెంబ్లీస్థానంలోస్వతంత్ర అభ్యర్థిగా రంగంలోఉన్న నరేష్‌మీనా పోలింగ్ అధికారిని చెంపదెబ్బలు కొట్టిన సంఘటనపై కేసునమోదు చేసిన అధికారులు గురువారం నాటకీయ పరిణామాలమధ్య ఆయన్ను అరెస్టుచేసారు. భారీ సంఖ్యలో ఉన్న పోలీస్ టీమ్ ఆయన్ను చుట్టుముట్టి మరీ అరెస్టుచేసింది. ఈటీమ్‌లో సీనియర్ అధికారులు, పూర్తిసాయుధులైన పోలీసులు నియమితులయ్యారు. ఆయన్ను చుట్టుముట్టిన కొన్ని నిమిషాలకే మీనాను అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో మీనా గట్టిగా అరుస్తూ నేను లొంగను, మద్దతుదారులందరూ వచ్చి పోలీసులను చుట్టుముట్టండి, ట్రాఫిక్ జామ్‌చేయండి అంటూ పెద్దపెట్టున కేకలు వేసారు.

డజన్లకొద్దీ పోలీసులు లాఠీలు,షీల్డులు హెల్మెట్లు, వెస్ట్‌లు ధరించి అక్కడకు వచ్చారు. క్విక్‌రెస్పాన్స్ టీమ్ బృందం కూడా అక్కడకు చేరుకున్నారు ఈలోపు సీనియర్ అధికారులు వెంటనే లొంగిపోవాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని పదేపదే హెచ్చరించారు. టాంక్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ లొంగిపొమ్మని హెచ్చరించామని, ఆయన వినకపోవడంతో చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడిం చారు. మీనాను అరెస్టుచేయడంతో ఆయన మద్దతుదారులు హింసాత్మక నిరసనప్రదర్శనలకు దిగారు. హైవేను స్తంభింపచేసారు. సామ్రవతా గ్రామంలో భారీ ఎత్తున నిరసనకారులు చేరుకోవడంతో మొత్తం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇక్కడే ఎస్డీఎం అమిత్‌చౌదరి కాలర్ పట్టుకుని చెంపదెబ్బలు కొట్టిన సంఘటన వైరల్ అయిన సంగతి తెలిసిందే. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలని లక్ష్యం నిర్దేశించుకున్నానని, మొత్తం యంత్రాంగం బిజెపి అభ్యర్థి విజయం కోసం పనిచేస్తోందని అన్నారు.

ప్రజలను బలవంతంగా ఓట్లు వేయిస్తున్నారన్నారు. ఎవరు బలవంతంచేస్తున్నారని తాను ప్రశ్నిస్తే ఎస్డీఎం పేరుచెప్పారన్నారు. అందువల్లనే ఆయన్ను బయటికి లాక్కొచ్చి కొట్టానన్నారు. కొందరు వ్యక్తులు పంచాయత్ ఎన్నికలను బహిష్కరించారని, ఎస్డీఎం తహసీల్ అధికారులు వారిని బుజ్జగించేందుకు వెళ్లారని, సంప్రదింపుల్లో స్వతంత్ర అభ్యర్థి ఆయన్ను కొట్టారని ఎస్పి సంగ్వాన్ వెల్లడించారు.

గతరాత్రి ఆయన్ను అరెస్టుచేసేందుకుయత్నించామని, అయితే రాళ్లురువ్వి విధ్వంసాలను సృష్టించడంతో పోలీసులు సంయమనం పాటించారని అజ్మేర్‌రేంజ్ ఐజి ఓంప్రకాష్ తెలిపారు. ఇప్పటి వరకూ ఈ ఘటనకు సంబంధించి 60 మందిని అరెస్టుచేసినట్లు తెలిపారు.

ఎనిమిది కార్లు, పోలీస్ వాహనాలు రెండు డజన్ల మోటారుసైకిళ్లను దగ్ధంచేసారని ఆయన తెలిపారు. దీనివల్లనే అదనపు బలగాలను మోహరింపచేసామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించారని, పోలీస్ కస్టడీనుంచి తప్పించుకున్నారని, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసారని అనేక ఇతర సెక్షన్లకింద వీరిపై కేసులు నమోదుచేసామన్నారు. కఠిన చర్యలు తప్పవని ఐజి ఓంప్రకాష్ హెచ్చరించారు.

## హేమంత్ సోరెన్ సర్కార్‌కు ఓటమి తప్పదు: అమిత్‌షా



**దుమ్రీ (జార్ఖండ్), నవంబరు 14:** ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో హేమంత్‌సోరెన్ సర్కార్‌కు ఓటమి తప్పదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజే సిఎం హేమంత్ సోరెన్ అండ్ కంపెనీకి వీడ్కోలు అన్నారు. జార్ఖండ్‌లో మలి విడత ఎన్నికల ప్రచారం సందర్భంగా దుమ్రీలో ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా ప్రసంగించారు. అధికార దురాశ వల్లే జార్ఖండ్ ఏర్పాటును వ్యతిరేకించిన ఆర్జేడీ, కాంగ్రెస్ ఒడిలో హేమంత్ సోరెన్ కూర్చోవాల్సి వచ్చిందని మండిపడ్డారు.

కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమన్న అమిత్ షా ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ఉగ్రవాదం నుంచి విముక్తి చేశారన్నారు. జార్ఖండ్‌లో చొరబాట్లను బహిష్కరిస్తామన్నారు. అనేక పరిశ్రమలు నెలకొల్పి ఒక్క యువకుడు కూడా వలస వెళ్లకుండా చూస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. హేమంత్ సోరెన్ గతంలో నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీని సైతం నెరవేర్చలేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే యువతకు నెలకు రూ.2 వేలు నిరుద్యోగ భృతి కల్పించడంతో పాటు 2 లక్షలకు పైగా ఖాళీ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

## హస్తకళా నైపుణ్యంతో తీర్చిదిద్దిన స్వర్ణాకృతి

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



మహిళలు అలంకరణ అంటే ఎంతో ఇష్టపడతారు అటువంటి అంకరణ కోసం హస్తకళా నైపుణ్యంతో తయారైన ఆభరణాలు ఒకటైన మలబార్ గోల్డ్ లో స్వర్ణాకృతి పేరుతో ప్రారంభించింది. కాలానికి అతీత మైన గాంభీర్యాన్ని ,శక్తిని మూటగట్టుకొని సాంప్రదాయ, ఆధునికతలను సమతూకం చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపి.అహమ్మద్ మాట్లాడుతూ హస్తకళలతో తయారు చేసిన ప్రతి స్వర్ణాకృతి బంగారు ఆభరణంతోఅందమైన వేడుకగా జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రతి కొనుగోలు నాణ్యత ,పారదర్శకత విలువ నిర్ధారించబడతాయని తెలిపారు. స్వచ్ఛతకు హామీ ఇచ్చి హాల్‌మార్క్ సర్టిఫికేషన్‌తో వినియోగదారులకు అందిస్తూన్నాట్లు తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా తమకు ఎంతో ఆధరణ ఉందని దానిని నిలబెట్టుకుంటామని చెప్పారు.

### సామాజిక బాధ్యతగా ఓమ్ని హాస్పిటల్స్

## పోలీసు యంత్రాంగం, ఎన్‌సిసి క్యాడెట్ల వినూత్న ప్రయత్నం

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



ఓమ్ని హాస్పిటల్ స్ ఆధ్వర్యంలో సామాజిక భాధ్యతగా ఆసుపత్రి యాజమాన్యం పలు సామాజిక సేవా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది ఇటీవల కాలంలో యవత రోడ్డు ప్రమాదాల బారిన పడిన నిండు ప్రాణాలను కోల్పోతున్నారు. తల్లులకు గర్భశోకాన్ని మిగులుస్తున్నారు. కుటుంబాల వేదనలో మునిగిపోతున్నాయి. టీనేజర్లు చేస్తూ ప్రమాదాలను కొని తెచ్చుకుంటూ క్షతగాత్రులుగా మారుతున్నారు. మరికొంతమంది ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి ఈ నేపధ్యంలో టీనేజర్లలో చైతన్యం అవగాహన కల్పించేందుకు రహదారి భద్రత, నియమాలు ప్రమాదాల నివారణపై ట్రాఫిక్ పోలీసులు ఎన్‌సిసి క్యాడట్లతో కలిసి ఓమ్ని ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చినవాల్తేరులోకి కోటక్ స్కూల్ సిరిపురం జంక్షన్, పాత జైల్‌రోడ్డు, సంపత్ వినాయక డాబాగార్డెన్స్ నోవాటెల్ జెడ్ పి సెంటర్, నుంచి ఇలా 14చోట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఓమ్ని ఆసుపత్రి సిబ్బంది ట్రాఫిక్ పోలీసులు ఎన్‌సిసి క్యాడెట్లు కలిసి అటువైపుగా వెళుతున్నా యువతకు హెల్మెట్ వినియోగం సీట్‌బెల్ట్ ఆవశ్యకత అతివేగం మద్యం సేవించి వాహనాలు నడపడం పరిమితికి మించిన ప్రయాణికులతో వెళ్లడం వంటి నిబంధనలు తూచ తప్పకుండా పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు. ట్రాఫిక్ ఎవేర్ నెస్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఉచితంగా అందించే హార్ట్ హెల్త్ చెకప్ కూపన్ లను వాహన ఆరోగ్య పరీక్షలు చేస్తారు. ఓమ్ని ఆసుపత్రి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రావి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఓమ్ని ఆసుపత్రి ప్రతినిధులు సిబ్బంది, పోలీసులు ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ ఎంతో అవసరం : జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్‌కుమార్

ఆరిలోవ, నవంబర్ 14, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ ఎంతో అవసరమని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠశాలు విద్యార్థులు శ్రద్ధగా విని మంచి మార్గంలో నడవాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక 10వ వార్డు నేతాజీనగర్‌లో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో తెదేపా సీనియర్ నాయకులు, పార్లమెంటరీ బీసీ సెల్ అధికార ప్రతినిధి బలగ సుధాకర్ ఆధ్వర్యంలో బాలల దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ హాజరై వారి చేతులు మీదుగా విద్యార్ధులకు రాత పుస్తకాలు, పెన్స్, మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్వతి, ఉపాధ్యాయులుతో పాటు విశాఖ రోట్రెక్టు స్టూడెంట్స్ క్లబ్ ప్రెసిడెంట్ బి.అపరంజని తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆయిల్ చైర్మన్‌గా అర్విందర్‌సింగ్ సాహ్నీ బాధ్యతల స్వీకరణ

జగదాంబ, నవంబర్ 14, ప్రభాతవార్త



ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఇండియన్ ఆయిల్) చైర్మన్‌గా దాదాపు మూడు దశాబ్దాల అనుభవం ఉన్న పరిశ్రమలో అనుభవజ్ఞుడైన కలిగిన అర్విందర్ సింగ్ సాహ్నీ బాధ్యతలు స్వీకరించారు. కాన్పూర్‌లోని హరబ్టీటిఐ నుంచి కెమికల్ ఇంజనీర్‌గా పనిచేసారు. 1993లో ఇండియన్ ఆయిల్‌తో తన వృత్తిని ప్రారంభించారు. రిఫైనరీ ఆపరేషన్స్‌టెక్నికల్ సర్వీసెస్, హెల్త్, సేఫ్టీ అండ్ ఎన్విరాన్‌మెంట్ (హెచ్‌ఎస్‌ఈ), పెట్రోకెమికల్స్‌తో సహా పలు విధుల్లో కీలకమైన పదవులను నిర్వహించారు. ఆయన 15 ఎంఎంటిపిఎ పారాదీప్ రిఫైనరీ ప్రారంభించడంలో కీలకపాత్ర పోషించారు. ఇది భారతదేశ శుద్ధి సామర్థ్యం ఇంధన భద్రతను గణనీయంగా పెంచింది.

## రెట్టింపు సభ్యత్వం చేయాలి

### పార్టీ సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా ఐదు లక్షలు -కార్యకర్తలకు 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ పిలుపు

మధురవాడ, నవంబర్ 14, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులతో పాటు కుటుంబ సభ్యులు స్నేహితులు పార్టీ సాను భూతిపరులు టీడీపీ సభ్యత్వం తీసుకోవాలని 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ పిలుపునిచ్చారు. గురువారం మధురవాడ ఆదిత్య నగర్‌లో పార్లమెంటరీ కార్యదర్శి యూనిట్ ఇంచార్జి నాగోతి సూర్యప్రకాష్ అధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈసందర్భంగా ఈ కార్యక్రమం లో రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పిల్లా వెంకటరావు మాట్లాడుతూ గతం కంటే రెట్టింపు ఉత్సాహంతో సభ్యత్వం చేయాలని క్యాడర్ కు సూచించారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షల ప్రమాద భీమా సదుపాయం లభిస్తోందన్నారు. కార్యకర్త_లకు ఉపాధి కోసం శిక్షణ చదువుకునే విద్యార్ధులకు ఉపకార వేతనాలు మంజూరు వంటికి పార్టీ చేపడుతుందన్నారు. వార్డులో సభ్యత నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి కానూరి అచ్యుతరావు టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ సీనియర్ నాయకులు పిల్లా మోహన్ శివక్రిష్ణ పోతిన పోట్టప్పారావు వెంకటరావు కుమార్, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం ఎంతో మధురమైనది

జగదాంబ, నవంబర్ 14, ప్రభాతవార్త



బాల్యం ఎంతో మధురమైనదని అటువంటి బాల్యంలో పిల్లలకు ఆటపాటలను మేధాశక్తిని అందించే బాధ్యత మనందరిపై ఉంటుందని రోటరీక్లబ్ వైజాగ్ కపుల్స్ ప్రెసిడెంట్ ధర్మేంద్ర,సెక్రటరీ శ్రావణి, యూత్ సర్వీసెస్ డైరెక్టర్లు ఆశాజాస్తి, కరుణ పేర్కొన్నారు. బాలల దినోత్స వం పురస్కరించుకుని రోటరీక్లబ్ వైజాగ్‌కపుల్స్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలలదినోత్స వం వేడుకను ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో కలిసి వివిధ ఆటలాడుతూ వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్ధులకు స్కూల్ బ్యాగ్‌లు, భోజన క్యారేజిలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులు అందచేసారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు.భవిష్యత్‌లో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందచేస్తామని తెలియచేసారు. ఈకార్యక్రమంలో రోటరీక్లబ్ వైజాగ్ కపుల్స్ సభ్యులు అవంతి, శ్రీదేవి, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## మానసిక రోగి అదృశ్యం

ఆరిలోవ, నవంబర్ 14, ప్రభాతవార్త



ఆదర్శనగర్‌లో ఉన్న ది బనియాన్ సంస్థ ద్వారా ఎపీ హోమ్ ఎగైన్ ప్రోగ్రామ్ సంస్థ ద్వారా తల్లిదండ్రులు లేని మానసిక రోగులను ఆదరించి ఆశ్రయమిస్తారు. సెప్టెంబర్ 18వ తేదిన గవర్నమెంట్ మెంటల్ ఆసుపత్రి నుండి బీచ్‌కుమార్ (22) అనే వ్యక్తిని హోమ్ కేర్‌కు తీసుకొని వచ్చి ఆశ్రయమిచ్చారు. అయితే ఈ నెల 11వ తేదిన మధ్యాహ్నం 3:30 గంటలకు హోం కేర్ నుండి బయటకు వెళ్ళిన బీచ్‌కుమార్ అప్పటి నుండి తిరిగి హోంకేర్‌కు రాకపోవడంతో అన్ని ప్రాంతాల్లో వెతికి చూసిన ఆచూకీ లభించలేదని సంస్థ కో-ఆర్డినేటర్ నిరుపమ ఆరిలోవ పోలీసులకు పిర్యాధి చేశారు. దీంతో సీఐ మల్లేశ్వరావు కేసు నమోదు చేశారు. అయితే అదృశ్యమైన వ్యక్తికి తెలుగు మాట్లాడడం రాదని, ఒడియా మాట్లాడతాడని..ఎవరికైనా ఆచూకీ లభిస్తే ఆరిలోవ పోలీసులకు సంప్రదించాలని లేదా ఈ 8790664566, 9490196918 ఫోన్ నెంబర్లుకు తెలియజేయాలని సీఐ కోరారు. ఈ కేసు ఎఎస్ఐ సి.హెచ్ నాయుడు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

### వనిత వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్ధులకు నోటు పుస్తకాలు,

## పెన్నులు ఇతర సామాగ్రి అందజేత

మధురవాడ, నవంబర్ 14, ప్రభాతవార్త



చిల్డ్రన్స్‌డే సందర్భంగా గురువారం పీఎంపాలెం వనిత వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు జ్యోతి కమల, ఆద్వర్యంలో ఎంవి పి శ్రీనివాస్ ఎంవిపి స్పెషల్ కేర్ చిల్డ్రన్స్ పాఠశాలలో ఉన్న వంద మంది విద్యార్ధిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు కలర్ పెయింట్ స పెయింటింగ్ బ్రస్ లు పండ్లు బిస్కెట్ ప్యాకెట్స్ ఇవ్వడం జరిగింది. స్కూల్లో ఉన్న టీచర్లకి పండ్లు పుస్తకాలు గులాబీ పువ్వు ఇచ్చి సత్కరించారు. ఇక్కడకు విచ్చేసిన వనితవాకర్ సభ్యులు చాలా సంతోషించి ఆహ్లాదకరమైన వాతావరణ సృష్టించారు పిల్లలకు పాటలతోనూ మాటలతోనూ అత్యానంద భరితులకు చేశారు. విచ్చేసిన వనిత వాకర్ సభ్యులు చిన్నారి పద్మజ అపర్ణ రాధారాణ, నికిత పాల్గొన్నారు.

## మండల ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం

ఆరిలోవ, నవంబర్ 14, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు రవీంద్రనగర్‌లో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో గురువారం బాలల దినోత్స వం వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.హెచ్. రామకృష్ణ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులంతా చాచానెహ్రూ వేషధారణలు పాఠశాలకు విచ్చేసి చూపరులను విశేషంగా ఆకర్షించాయి. చిన్నారి ఓంకార వర్షిణి క్లాసికల్ డ్యాన్స్ అందరిని అలరించింది. అనంతరం పాఠశాల సిబ్బంది అందరూ కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.లావణ్య, ఎన్.స్వాతి, డి.కె. దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులు అత్యున్నత శిఖరాలు అధిరోహించాలి

జగదాంబ, నవంబర్ 14, ప్రభాతవార్త



పోలీస్ రిజర్వ్ బ్యారెక్స్‌లో గల పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేసన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ (పాపాహోమ్) ప్రాంగణంలో బాలల దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎపి ట్రాన్స్ కోవిజిలెన్స్ ఎస్పీ కె.వి.రామకృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించి బాలల దినోత్స వాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ పాపాహోమ్‌లో ఆశ్రయం పొందుతున్న ప్రతి విద్యార్థి విలువలతో కూడి జ్ఞానాన్ని సంపాదించి తద్వారా అత్యున్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చదువును మించినది సృష్టిలో మరేదీ లేదని అన్నారు. ఈ సందర్భంగా చదువు యొక్క ప్రాముఖ్యతను, విద్యార్థి దశ విలువలను తెలిపారు. పాపాహోమ్ కోసం కమిటి సభ్యులు అందిస్తున్న సేవలను కొనియాడారు. పాపాహోమ్ అధ్యక్షులు డి.సూర్యప్రకాశరావు అధ్యక్షతన బాలల దినోత్స వం నిర్వహించగా కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి వివిఎస్.ప్రకాశరావు,కోశాధికారి ఆర్సి జైన్, వి.వెంకటరద్నం,రాజగోపాలరాజు, భాస్కర్ శ్రీనిఆస్,పేర్లభాస్కరరావు పాపాహోమ్ విద్యార్థులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్‌చట్‌చేసి బాలలకు పంచిపెట్టారు. కమిటి సభ్యులు అతిధులకు,విద్యార్దులకు శుభాకాంక్షలు తెలిపారు.

## గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

ఆరిలోవ, నవంబర్ 14, ప్రభాతవార్త

గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారంతో ముగ్గురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అదుపులో తీసుకున్నట్లు ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు తెలిపారు. వివరాల్లోకి వేళ్తే శ్రీకాంత్‌నగర్ డబుల్ రోడ్డు వద్ద మహమ్మద్ వల్లి (రౌడీషీటర్) అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తుడడంతో అతన్ని పట్టుకొని అదుపులో తీసుకొని అతని వద్ద నుండి 1కెజి గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి అతన్ని విచారించగా అల్లిపురంలోని సాయి సరస్వతి రెసిడెన్సి లాడ్జీలో రూమ్ నెంబర్ 206 వద్ద గంజాయి అమ్ముతున్న మరో ఇద్దరు... కంచరపాలెంకు చెందిన కల్లేపల్లి దుర్గాప్రసాద్, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పాంగి కవితను అదుపులో తీసుకొని వారి వద్ద నుండి మరో 1 కెజీ గంజాయిని పట్టుకున్నారు. మొత్తం ముగ్గురు వ్యక్తులు నుండి 2 కెజీలు గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు.

## సరిపల్లి ఫీడర్ 11కేవి పెందుర్తి 2ఫీడర్ ఎల్ఈఎఫ్ ఫీడర్‌లలో విద్యుత్ అంతరాయం

మధురవాడ, నవంబర్ 14, ప్రభాతవార్త

శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు 33/11కెవి పెందుర్తి సబ్‌స్టేషన్ నిర్వహణ , మెయింటెనెన్స్ సంబందించిన 11కెవి సరిపల్లి ఫీడర్, 11కెవి పెందుర్తి 1, 11కేవీ పెందుర్తి 2ఫీడర్ , ఎల్ఈఎఫ్ ఫీడర్ లకు సంబందించి ప్రతిపాదించబడింది. క్రింద ప్రాంతాలైన పెందుర్తి ఎల్ఐసి కాలనీ అనకాపల్లి రోడ్డు ఆనందపురం రోడ్డు, కొత్తవలస రోడ్డు తదితర ఏరియాలలో విద్యుత్ సరఫరా ఉండదు కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆపరేషన్ జోన్ 3 విశాఖ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## 39వ వార్డులో ఘనంగా బాలల దినోత్సవం

జగదాంబ, నవంబర్ 14, ప్రభాతవార్త



సమిష్టి స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో బాలల దినోత్స వాన్ని పురస్కరించుకుని గురువారం 39వ వార్డు పరిధి కన్వీనర్ బెల్ట్ పద్మానగర్ అంగన్వాడీ కేంద్రాల్లో బాలల దినోత స్వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వచ్ఛంద సేవా సొసైటీ అద్యక్షురాల కొల్లి సింహాచలం స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్వీనర్ బెల్ట్ అంగన్వాడీ కేంద్రం, పద్మానగర్ అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు కొల్లిసింహాచలం చేతుల మీదుగా బహుమతులు అందచేసారు. అనంతరం అంగన్వాడీ పిల్లలకు చాక్లెట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమాల్లో సమిష్టి స్వచ్ఛంద సేవా సొసైటీ ప్రతినిధులు రమణమ్మ, పైడిరత్నం, అనిల్, మణి,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## శామ్సంగ్ స్మార్ట్ టీవీలో వయాకాం 18నుంచి నాలుగు కొత్త ఫాస్ట్ ఛానెల్‌లు

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

శామ్సంగ్ టీవీ ప్లస్ భారతదేశంలో బ్రాండ్ ఉచిత ప్రకటన సపోర్ట్ స్ట్రీమింగ్ టీవీ సేవ, నాలుగు కొత్త ఫాస్ట్ ఛానెల్ లు సూపర్ కొత్త ఫాస్ట్ ఛానెల్ సూపర్ హిట్ బిట్స్ కన్ పొడ మ్యూజిక్, ఫిల్మీ ఫాల్తూ, కలర్స్ ఇన్ఫినిటీ లైట్‌లను ప్రత్యేకంగా శామ్సంగ్ టీవీ ప్లస్‌లో ప్రారంభించేందుకు వయా కోమ్ 18తో భాగస్వామ్యం చేసుకుంది శామ్సంగ్ టీవీ ప్లస్ అనేది శామ్సంగ్ స్మార్ట్ టీవీలలో ముందే ఇన్‌స్టాల్ చేయబడిన ఉచిత స్ట్రీమింగ్ సేవ ఎంపిక చేసిన దేశాలలో వార్తలు క్రీడలు వినోదం మరిన్నింటితో సహా అనేక రకాల ఛానెల్ లను అందిస్తోంది. భారతదేశంలో శామ్సంగ్ టీవీ ప్లస్ వీక్షకులకు 100కంటే ఎక్కువ లైవ్ టీవీ ఛానెల్ వేలకొద్ది చలనచిత్రాలు షోలకు లైవ్ ఆన్ డిమాండ్ రెండింటిని యాక్సెస్ చేస్తుంది.

## వాగ్దేవిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

జగదాంబ, నవంబర్ 14, ప్రభాతవార్త



అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాలలో బాలల దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు హాజరై పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారు అత్యున్నతి శ్రేణి మేధావులుగా ఎదగాలని అభిలషించారు. గౌరవ అతిధి రమేష్‌జైన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.ప్రత్యేక ఆహ్వానితులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ మాట్లడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి పాఠశాల ప్రిన్సిపాల్ ఎంవివి సత్యనారాయణ, వైస్‌ప్రిన్సిపాల్ ఎంఎస్ఎల్ శైలజల సారథ్యంలో బాలల దినోత్స వ వేడుకలు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించిన అనంతరం వివిధ సాంస్కృతిర పోటీల్లో విజేతలకు విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతులను అందచేసారు.

## ఎపిఎస్ఆర్‌టీసీ చైర్మన్ నారాయణరావుని పరామర్శించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మానందరెడ్డి

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



ఎపి ఎస్ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు ప్రమాదమునకు గురి అయి కిమ్స్ ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎపిఎస్ఆర్‌టిసి జోన్ 1, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెవస్ బ్రహ్మానంద రెడ్డి పరామర్శించి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించినారు. తదుపరి మెరుగైన వైద్యమును కల్పించమని కిమ్స్ ఎన్ఆర్ఐ వైద్యులను ఆదేశించారు. వారితో పాటు జోన్-1 ఇంచార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ విజయకుమార్ విశాఖపట్నంజిల్లా ప్రజా రవాణా అధికారి బి.అప్పలనాయుడు విజిలెన్స్‌సెక్యూరిటీ ఆఫీసర్ ఐవివి పి.దుర్గాప్రసాద్, ఇతర అధికారులు కెవస్ బ్రహ్మానందరెడ్డిని పరామర్శించారు. బ్రహ్మానందరెడ్డి కి జరుగుతున్న చికిత్స ను ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ వాణి నీలిమ, కిమ్స్ వైద్య అధికారి డా.విజయ్ పర్యవేక్షించారు.

## జోడుగుళ్లపాలెం సచివాలయంను ఎన్‌సిడి 3.0సర్వే నిర్వహణ

మధురవాడ, నవంబర్ 14, ప్రభాతవార్త



సాగర్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిదిలోగల జోడుగుళ్లపాలెం సచివాలయంను డా.సుబ్రహ్మణ్యం స్టేట్ నోడల్ అదికారి కలిసి ఇక్కడ జరుగుతున్న ఎన్‌సిడి 3.0 సర్వే ఏ విధంగా జరుగుతుంతో పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి జగదీశ్వరరావు డా. బి ఉమావతి డిపిఎంఒ వేములవలస ఆనందపురం, ప్రాధమిక ఆరోగ్య కేంద్రములను సందర్శించి ఎన్‌సిడి 3.0 సర్వే వాటిపై ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుని ఆరోగ్య సిబ్బంది ని సమీక్ష నిర్వహించి ఎన్‌సిడి సర్వే లోటు పాట్లను తెలుసుకుని చాలా విషయాలకి నివృత్తి చేస్తూ అవగాహన కలుగచేసారు. ఎఎన్ఎంఎస్ , ఆశా కార్యకర్తలు నర్సింగ్ విద్యార్ధులతో సహా 18సంవత్సరములు దాటిన వారందరూ నోటి కాన్సర్ కోసం పరీక్షించబడతారని స్త్రీలు రొమ్ము గర్భాశయ కాన్సర్ కోసం పరీక్షించబడతారని ఈ విధంగా మంగళవారం గురువారం ఫాస్ట్ ట్రాక్ ఛానల్స్ తో ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ కేజీహెచ్ కు సూచిస్తారు. ఎన్‌సిడి లో సమగ్ర కాన్సర్ స్క్రీనింగ్ కోసం ఎన్‌సిడి లో సమగ్ర కాన్సర్ స్క్రీనింగ్ కోసం ఎన్‌సిడి 3.0 జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతీ ఒక్కరూ కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. డా. బి ఉమావతి, డిపిఎంఒ డా ఎన్ వి సమత, ఆర్‌బిఎస్‌కె జిల్లా సమన్వయకర్త డా.భరత్, మెడికల్ ఆఫీసర్ మోహన్ ఇతర ఆరోగ్య సిబ్బంది రవిశంకర్‌పాల్గొన్నారు.

## డా.నళిని పుష్పలత ఆద్వర్యంలో మెడికల్ క్యాంపు

అగనంపూడి, నవంబర్ 14, ప్రభాతవార్త



మెడికల్ క్యాంపు దిబ్బపాలెం, పెద్దినాయుడు పాలెం, తాళారివాణి పాలెం, గ్రామాలలో జ్వరాలు వచ్చి తగ్గి విపరీతమైన నొప్పులతో బాదపడుతున్నారు. వారి నిమిత్తం గురువారం లంకెలపాలెం యూపీహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ నళిని పుష్పలత ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఆనారోగ్యము తో బాదపడుతున్నవారికి వైద్య పరీక్షలు చేసిబిపిలు చూసి, జ్వరంతో ఉన్నవారికి రక్త పూతలు తీసి మందులు ఇవ్వటం జరిగింది. యాంటీ మలేరియా యూనిట్ గాజువాక అధికారి సీనియర్ ఎంటోమలోజిస్ట్ కె వరహాలు దొర ఆదేశాలు మేరకు ఆ నాలుగు గ్రామలలో ఇంటి ఇంటి జర్వాలు సర్వే యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో లెంకలపాలెం యూపీహెచ్ సిబ్బంది , వడ్లపూడి సబ్ యూనిట్ సిబ్బంది గాజువాక యాంటీ లార్వా సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి బాలలే నవ భారత నిర్మాతలు : విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



నేటి బాలలే నవ భారత నిర్మాతలని నీతి నిజాయితీ నైపుణ్యాలతో దేశ ప్రగతిలో రానున్న సంవత్సరాలో కీక పాత్ర పోషించాలని విశాఖ ఎంపీ ఎమ్ శ్రీభరత్ పేర్కొన్నారు. బాలల సైన్స్ కాంగ్రెస్‌లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రేవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల జవహర్‌నవోదయ విద్యాలయాల వంటి సంస్థల అద్యాపకులు అన్ని విధాలుగా సమర్థ బోధన అందిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో స్థిరమైన ప్రభుత్వం వల్ల దేశం ప్రగతి పధంలో ప్రయాణిస్తోందన్నారు. దేశంలో పెట్టుబడులు పెరిగి యువతకు అవకాశాలు వృద్ధి చెందడం వల్ల మేధో వలస తగ్గుతుందన్నారు. ఇంజనీరింగ్ చదివే వారి సంఖ్య పెరిగినా నైపుణ్యాల కొరత వల్ల ఉద్యోగావకాశాలు తగ్గుతున్నాయ న్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నైపుణ్యం గణన చేపడుతోందని తద్వారా నైపుణ్య శిక్షణ సాధ్యపడగలందన్నారు.

## పోటీ ప్రపంచంలో ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

### గీతం బాలల సైన్స్ కాంగ్రెస్‌లో జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



పోటీ ప్రపంచంలో ఉన్నత స్థానానికి ఎదగా లంటే కలలు నిజం చేసుకోవాలంటే ఆత్మ విశ్వాసమే విద్యార్థులకు సోపానంగా ఉపయోగ పడుతుందని విశాఖజిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయంలో జరుగుతున్న జవహర్ నవోదయ విద్యాలయాల ప్రాంతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ సమావేశంలో గురువారం పాల్గొన్నారు. విద్యారంగం క్రీడలు వేటిలో అయినా ఉన్నత స్థానానికి చేరాలంటే మనమీద మనకు నమ్మకం ఉండాలని నూటికి నూరుశాతం కృషి చేయాలని సూచించారు. భారతీయ యువత ప్రపంచంలోని మేటి సంస్థలకు కీలక స్థానాలలో పనిచేయడం గమనిస్తే ప్రపంచం లో ఎలాంటి పోటీకి అయినా సరితూగగలరన్న నమ్మకం కలుగుతుందన్నారు. సుందరపచాయ , సత్య నాదెళ్ల అందుకు ఉదాహరణ అన్నారు.ప్రకృతి విపత్తుల వంటి సంక్షోభ సమయంలో కంగారు పడకుండా ఉండటం స్పష్టమైన కార్యాచరనతో పనిచేయవచ్చునన్నారు. సమాజసేవకు సివిల్ సర్వీసులలోకి ప్రవేశించడం ఒక్కటే మార్గం కాదని స్వచ్ఛంధ సేవ ద్వారా ప్రజల జీవితంలో మార్పు తేవచ్చునన్నారు. భారతీయ యువత మేధస్సులో ముందుస్థానంలో ఉన్నారని అయితే అకర్షణీయ వేతనాల కోసం ఐటి ఇతర రంగాల వైపు మళ్ళడంతో వారి సహకారం ప్రభుత్వాలకు ఉండటం లేదన్నారు. సైన నిపుణులు లేకపోవడం వల్లే వివిధ పనులకు ప్రభుత్వాలు కన్సల్టెంట్ లను నియమించుకుంటున్నాయని ఆయన తెలిపారు. సరైన నిపుణులు లేకపోవడంవల్లే వివిద పనులకు ప్రభుత్వాలు కన్సల్టెంట్ లను నియమిం చుకుంటున్నాయని మార్పురావాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిపుణతగల యువత ప్రభుత్వాల చెంత ఉంటే అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతాయన్నారు. తాను ఇంజనీరింగ్ ఎమ్ బి ఎ పూర్తి చేసి ప్రముఖ ఐటి సంస్థలో పనిచేసినప్పటికి సివిల్ సర్వీసులలోకి ప్రవేసించడానికి కారణం సమాజానికి ఉపయోగపడాలన్న సంకల్పం కారణమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొ.వై గౌతమరావు విద్యార్దులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయ సమితి సహాయ కమిషనర్ డాక్టర్ ఇ ఉమాపతిరెడ్డి గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ ప్రిని స్పాల్ డాక్టర్ వైఎస్ ఎస్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం

చింతూరు, నవంబర్ 14, ప్రభాతవార్త



చింతూరులోని కస్తూరిబాబాలికల విద్యాలయంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు కార్యక్రమాన్ని పురస్కరించుకొని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనకళ్యాణ్ సహకార సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ పాల్గొన్నారు. విద్యార్థులు అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. పిఓ మాట్లాడుతూ విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణతో చదువుకోవాలని చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుకు రావాలని దీనివల్ల మానసిక ఒత్తిడి అనేది తగ్గుతుందని తెలియజేసినారు. మంచి చదువులు చదివి మంచి మార్కులు సంపాదించి ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు విజేతలుగా నిలిచిన విద్యార్థినిలకు బహుమతులను చింతూరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ చేతుల మీదుగా విద్యార్థినిలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ.నాగేశ్వరరావు మరియు చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారిణి పి.విజయ గౌరి ,కస్తూర్బా బాలిక విద్యాలయం ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఐసీడీఎస్ పర్యవేక్షణ అధికారిణి సంఘమిత్ర, జనకళ్యాన్ కార్డినెటర్ గణేష్, ఉపాధ్యాయులు, పాల్గొనడం జరిగింది.





# లోకేష్‌ను కలిసిన చైర్మన్ గండి బాబ్జీ

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

ఉన్నత విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆంధ్రప్రదేశ్ ఇచ్చి ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ మర్యాదపూర్వకంగా కలిసారు. తన సేవలను గుర్తింపుగా కార్పొరేషన్ చైర్మన్ పదవిని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్‌తో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కు కూడా బాబ్జీ కృతజ్ఞతలు తెలిపారు. వీరివురు విశాఖ అభివృద్ధి కార్యక్రమాలపై లోకేష్ తో చర్చించారు. పార్టీ అధ్యక్ష బాద్యతలను సమర్ధవంతంగా నిర్వహించినట్లు కార్పొరేషన్ బాద్యతను చేపట్టి సమర్ధవంతంగా నిర్వహించాలని లోకేష్ కోరారు.

## ఆ.. గ్రామస్తుల్లో ఆనందం..

# హెటిరో యాజమాన్యానికి అభినందనలు

### ఘనంగా ఆర్వో ప్లాంట్ ప్రారంభం



నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

సముద్రతీర ప్రాంతమైన చిన్న తీ నార్ల గ్రామానికి ఊహించిన విధంగా సిఎస్ఆర్ నిదులు పది లక్షల రూపాయలు ఖర్చుపెట్టి హెట్టిరో ఆర్వో ప్లాంట్‌నుఏర్పాటు చేయడం ఆ గ్రామస్తులు సంతోషం వెల్లివిరిసింది. ఈ మేరకు గురువారం అట్టహాసంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను గురువారం హెటిరో ప్రతినిధులు స్టేట్ఫీ జిఎం యస్ కుల్లయ్యరెడ్డి, ఫైనాన్స్ జిఎం ఎమ్ సుబ్బారెడ్డి హెచ్ఆర్‌సీనియర్ జనరల్ మేనేజర్ యన్ రాజారెడ్డి ల చేతుల మీదుగా గ్రామసర్పంచ్ ఎరుపల్లి ముసలయ్య గ్రామపెద్దలు సమక్షంలో ప్రారంభించారు. హెటిరో ప్రతినిధులు మాట్లాడుతూ సముద్రతీర ప్రాంతంలో సంపూర్ణమైన ఆరోగ్యంతో ప్రతి ఒక్కరు ఉండాలని ఉద్దేశంతో త్రాగునీటి విషయంలోని ప్రత్యేక శ్రద్దను చైర్మన్ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్ధసారధి రెడ్డి తీసుకొని కోట్లాది రూపాయలకు ఖర్చుపెట్టి సిఎస్ ఆర్ ద్వారా ఈ ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే నక్కపల్లి మండలం లో రాజయ్యపేట గ్రామాలతో డిఎల్‌పురం, వేంపాడు , జానకయ్యపేట, గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఈ ఆర్ ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని దీనివలన స్వచ్ఛమైన త్రాగునీటిని త్రాగగలుతున్నారని అన్నారు. ప్రధానంగా చైర్మన్ బండి పార్ధసారధి రెడ్డి ఆలోచన ఆశయం నక్కపల్లి మండలంలో విద్య వైద్య రంగాలతో పాటు స్వచ్ఛమైన త్రాగునీటి అందించడమే లక్ష్యంగా మందడుగులు వూఏస్తూ వస్తున్నామని అన్నారు. సిఎస్ఆర్ కార్యక్రమాలను మరింతగా విస్తృతపరచనున్నామని అందుకు ప్రజల సహకారం అవసరమని చెప్పారు. నక్కపల్లి మండలం ప్రధానమైన 50పడకల ఆసుపత్రి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దత్తత తీసుకోవడం జరిగిందని, అక్కడ కూడా ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడమే కాకుండా అవసరమైన లక్షల ఐదు రూపాయలు ఖర్చు చేసి పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. నక్కపల్లి మండలం లోని పలు చట్లో అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలను ఇప్పటికే చేపట్టడం జరిగిందని భవిష్యత్తులో మరెన్నొ కార్యక్రమాలను చైర మ్న్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. సిఎస్ఆర్‌టీం ప్రతినిధిగా సిహెచ్ శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరెడ్డి మీద ఫిర్యాదు చేసిన దక్షిణ నియోజకవర్గం తెలుగు మహిళలు



విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

విశాక టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో శ్రీరెడ్డి మీద కేసు నమోదు చేయాలని సిఐ బెండి తిరుమలరావుకి ఫిర్యాదు చేశారు. సీఎం చంద్రబాబునాయుడు సతిమణి నారా భువనేశ్వరి, డిప్యూటీ సీఎం పవన్‌కళా ్యణ్ హోం మంత్రి వంగలపూడి అనిత లను ఉద్దేశించి అనుచితంగా వాఖ్యలు చేస్తూ యూట్యూబ్‌లో వీడియో చేసిన శ్రీరెడ్డి మీద కేసు నమోదు చేయాలని కోరుతూ దక్షిణ నియోజకవర్గం తెలుగు మహిళలు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో విశాఖ దక్షిణ నియోజకవర్గం టిడిపి నాయకురాలు విశాఖ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి గణ గళ్ళ సత్య, తెలుగు మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మీ, లీలా సత్యవతి పిన్నింటి మధు, లక్ష్మీ, ధనలక్ష్మీ సుగుణ, బంటుపల్లి సూర్యనారాయణ కమల ప్రియ తదితరులు పాల్గొన్నారు.



రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో గుమ్మడమ్మతల్లి అమ్మవారిని దర్శించుకున్న యలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు సుందరపు విజయ్‌కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ యలమంచిలి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు (యలమంచిలి-ప్రభాతవార్త)

## ప్లాన్ రాని భవనంపై "ఎంత ఘాటు ప్రేమో" ముడుపుల మాయాజాలమా?

# రాజకీయ తంత్రమా?




గోపాలపట్నం, నవంబరు 14, ప్రభాతవార్త

పూర్తి స్థాయి ప్లాన్ రాకుండానే నిర్మిస్తున్న కమర్షియల్ కాంప్లెక్స్‌పై జివిఎంసి అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండడం వెనుక ముడుపుల మాయాజాలమా? రాజకీయ నేతల తంత్రమా అన్నది తీవ్రంగా చర్చనీయాంశమవుతుంది. 90వ వార్డు పరిది బుచ్చిరాజుపాలెంలో జాతీయ రహదారిని ఆనుకుని బిఎ నంబరు 1086/0725/బి/జెడ్4/బిఇఎం/2021తో నిర్మితమవుతున్న వాణిజ్య సముదాయ భవన నిర్మాణానికి పూర్తి స్థాయి అనుమతులు రాకుండా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. షార్ట్‌ఫాల్ స్థాయిలోనే ప్లాన్ ఆగిపోయినప్పటికి దర్జాగా మూడు అంతస్తులు నిర్మించేయడం వెనుక స్థానిక కూటమి నేతల అండదండలతో పాటు జివిఎంసి అధికారుల సహకారం కూడా దండిగానే వుందన్న వాదనలు వినవస్తున్నాయి. మరో నియోజకవర్గ శాసనసభ్యుని సహకారంతో నిర్మాణదారుడు యధేచ్ఛగా నిర్మాణపనులు చేపడుతున్నాడని, అడ్డుకున్న అధికారులను బదిలీ చేయించేస్తామని గదమాయిస్తున్నాడన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థల బదలాయింపు ప్రక్రియ పూర్తి కాకుండానే, దానిపై స్పష్టీకరణ కోరినప్పటికి వాటన్నింటిని పక్కన పెట్టి యధేచ్ఛగా నిబంధనలకు వ్యతిరేకంగా భవనాన్ని నిర్మించేస్తుండడం బట్టి రాజకీయ ఒత్తిళ్ళు, మమూళ్ళ వ్యవహారాలు ఎంత మేర ఉన్నాయన్నది స్పష్టమవుతుంది.

### పనులు ఆపేయమన్నాం..

కాగా ఈ వ్యవహారంపై స్థానిక సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి మాట్లాడుతూ 8వ జోన్ ఎసిపి రామలింగారెడ్డి ఆదేశాల మేరకు పనులు ఆపమని నిర్మాణదారులకు చెప్పామన్నారు. సంబంధిత పనిముట్లను కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పనులు కొనసాగిస్తే కూల్చివేత చేపడతామని హెచ్చరించించామన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన

# శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రాజెక్ట్



విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

ఈనెల నవంబర్ 11, 12 తేదీలలో సైన్స్ ఎగ్జిబిషన్ విజయవాడ నలందా విద్యానికేతనలో నిర్వహించారు. ఈసైన్స్ ఎగ్జిబిషన్ పోటీలకు మన రాష్ట్రనుంచి దాదాపు 40పాఠశాలల నుంచి 80 ప్రాజెక్ ్టలతో విద్యార్ధులుపోటీ పడగా విశాఖపట్నం, శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో 9వ తరగతి విద్యార్ధులుయు పవన్‌తేజ, జి మణికంఠ రూపొందించిన ఇన్ తరస్టార్స్ అనే ఈ ప్రాజెక్ట్ జాతీయస్థాయికి ఎంపికయినది. తదుపరి ఢీల్లీలో జరిగే జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రదర్శిస్తారు. వారు రూపొందించిన ఈ ప్రాజెక్ట్ అంతరిక్షంలో పయనించే అంతరిక్ష నౌకలకు ఉపయోగించే ఇందనానికి బదులుగా ఆయాన్స్, ప్లాస్మాను ఉపయోగిస్తున్నారు. ఈప్రాజెక్ట్‌తో మన వనరులను రక్షించడానికి విద్యార్ధులు ఒక కొత్త ఆలోచనచేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్ట్ జాతీయ స్ధాయికి ఎంపిక అవ్వడం విశేషం అని అన్నారు. ఈప్రాజెక్ట్ రూపొందిం చిన విద్యార్ధులను శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ అభినందించారు.

# సూపర్ సిక్స్‌తో ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాధ్



విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

సూపర్ సిక్స్‌అని చెప్పి రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట బూటకపు బడ్జెట్‌గానే ఉందని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ దుయ్యబట్టారు. గురువారం బీచ్‌రోడ్డులో గల ఎమ్మెల్సీ బొత్స కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం మూడు లక్షల కోట్లు మాత్రమే అప్పుచేసిందన్నారు. గతంలో టిడిపిప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పసుపు, కుంకుమ పేరుతో పదివేల రూపాయలు ఇవ్వడం తప్పా, అప్పుడిచ్చిన హామీలు ఏమాత్రం అమలుచేయలేదని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత కూడా ప్రజలను మోసంచేస్తు వస్తున్నారని ఆయన ఆరోపిం చారు. ప్రజలకు సంపద సృష్టిస్తున్నామని చెప్పి అధికారంలోకి వచ్చి గతంలోకంటే ఇప్పుడు నెలకు 1500 కోట్లు రూపాయలు తక్కువ ఆదాయం ప్రభుత్వానికి వస్తుందని ఆయన చెప్పారు.గత వారంరోజులుగా సోషల్ మీడియా పేరుతో అరెస్టుల పర్వం నడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఏర్పడిన ఇంతకాలానికి బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. ఉచిత బస్సుప్రయాణాలకోసం ప్రజలు మరచిపోయా రని, నిరుద్యోగ భృతిని అటకెక్కించారని ఆరోపించారు.సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టుల పర్వం తర్వాత నాయకులపై కూటమి కక్ష సాధింపులుంటాయని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



ఆనందపురం, నవంబర్ 14, ప్రభాతవార్త

ఆనందపురం శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఆనందపురం గ్రామ సర్పంచ్ చందక లక్ష్మి జాతీయ పతకా విష్కరణ చేసి బాలల దినోత్సవం సందర్భంగా మాజీ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. స్థానిక ఎంపీటీసీ సభ్యులు కొల్యాద రమాదేవి వారోత్సవాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ గ్రంథపఠనం వలన కలిగే ప్రయోజనాలను బాలలకు వివరించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ బీవీఎస్ అప్పారావు, ఉప సర్పంచ్ బంటుపల్లి రమణమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ కొలుసు ఎర్నమ్మ, చందక సూరిబాబు, కొట్యాద రెడ్డిబాబు విద్యార్థులు, టీచర్లు పోస్ట్ ఆఫీస్, సచివాలయాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

### గంభీరం పాఠశాలలో బాలల దినోత్సవం

మండలంలోని గంభీరం ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థి వేసిన నెహ్రూ వేషధారణ అందర్నీ ఆకట్టుకుంది. ప్రధాన ఉపాధ్యాయుడు యువివి.ప్రసాద్ మాట్లాడుతూ నెహ్రూ బాల్యం నుంచి చదువులో మంచి ప్రతిభ కనబరిచి దేశానికి ప్రధాన మంత్రి అయ్యారని దేశ స్వాతంత్ర్యం కోసం తీవ్ర కృషి చేశారని చెప్పారు. జవహర్ లాల్ నెహ్రూపై క్విజ్ నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, వరలక్ష్మి పాల్గొన్నారు.

## అశ్రద్ధ చేస్తే మధుమేహం ప్రమాదం

ఆనందపురం, నవంబర్ 14, ప్రభాతవార్త



మధుమేహ వ్యాధి పట్ల అశ్రద్ధగా ఉంటే ప్రాణాలకే ప్రమాదమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గంగానాయుడు చెప్పారు. మండలంలోని వేములవలస లో గురువారం ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు కరపత్రాల పంపిణీ, ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగు నాయుడు మాట్లాడుతూ, మధుమేహ వ్యాధి సోకినట్లు అనుమానం కలిగిన వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు. టీబీ సంబంధిత టీకా వ్యాక్సిన్లు డిసెంబర్ తో పూర్తవు తున్నాయని, 18 సం.ల పైబడిన వారందరూ తప్పని సరిగా వేసుకోవాలని సూచించారు. ఖరీదైన ఈ వ్యాక్సిన్ డిసెంబర్ తర్వాత లభ్యం కాదని ఆర్ఎంపీ వైద్యులు ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాప కులు జంగం జోషి, కోశాధికారి పచ్చిపులుసు కనకారావు, మండల అధ్యక్షుడు పి.సుధాకర్ రెడ్డి, వినోద్, భాస్కరరావు, స్వామి నాయుడు, నాగేశ్వరరావు, జి.రఘు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ పైలట్లు సమ్మె నోటీసు

ఆనందపురం, నవంబర్ 14, ప్రభాతవార్త



తమ సమస్యలను పరిష్కరించని కారణంగా సమ్మెకు దిగుతున్నట్లు తెలుపుతూ అత్యవసర వైద్య సేవలు అందించే 108 అంబులెన్స్ ఇంటి పైలట్లు గురువారం అధికారులకు నోటీసులు అందించారు. ఈ నెల 20 నుంచి సమ్మెలో పాల్గొన నున్నట్టు ఆ నోటీసులో పేర్కొన్నారు. ఈ సందర్భం గా ఉద్యోగుల తరపున పైలట్ శంకర్ మాట్లాడుతూ వ్యవస్థను మారిన ప్రతిసారీ ఇంటి పైలట్ల గ్రాడ్యుటీ, సంపాదిత సెలవుల మొత్తం, వార్షిక ఇంక్రిమెంట్లు వారిని చెల్లించ కుండానే వైదొలుగుతున్నాయని చెప్పారు. దాని వలన తీవ్ర నష్టం జరుగుతోందని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులుగా గుర్తించాలని, సహజ మరణానికి రూ.20 లక్షలు పరిహారం చెల్లించాలని, వాహన మరమ్మతులు, ఇతర నిర్వహణ ఖర్చులను వెను వెంటనే చెల్లించాలని, మండల కేంద్రంలో శాశ్వత భవనాలు నిర్మించాలని కోరారు. విధిలేని పరిస్థి తులో సమ్మెకు దిగా వలసి వచ్చిందని పేర్కొంటూ టీడీ చేతన్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.

## మన్యం రైతుల ఉత్పత్తుల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

ఆనందపురం, నవంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని తర్లువాడలో ఉన్న మన మన్యం రైతు ఉత్పత్తిదారుల సంఘం కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సందర్శించారు. తర్లువాడ ఎస్సీ కాలనీ వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సం యుక్త చేయూతతో ఏర్పాటైన మన మన్యం రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న పండ్లు, కూరగాయల సేకరణ కేంద్రాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంలో భాగంగా కేంద్రంలో జరుగుతున్న వివిధ రకాల పండ్లు, కూరగాయల ఉత్పత్తి, సేకరణ నుంచి మార్కెటింగ్ వరకు జరిగే అన్నీ వివరాలను కేంద్ర నిర్వాహకులు బిందు కలెక్టర్ గారికి వివరించారు. గ్రామంలోని మహిళా రైతులు, ప్రకృతి వ్యవసాయ నిపుణులతో మాట్లాడి అక్కడ పని తీరు, వారి అవసరాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఆనందపురం ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, స్థానిక సర్పంచ్ బి.ఆర్.బి.నాయుడు, ఎం.పి.డి.ఓ.డాకర్ జానకి, జిల్లా ఉద్యానశాఖ అధికారి కె.సత్యనారాయణ, వ్యవసాయ శాఖ డి.పి.ఎం. మోహనరావు, ఉద్యానవన శాఖ డి.డి. మన్మధరావు, అధికారి స్వాతి, ప్రకృతి వ్యవసాయ శాస్త్ర వేత్త కొంగర రమేశ్, ఈశ్రాఈల అప్పారావు, పంచాయతీ కార్యదర్శి ధనుంజయరావు, వి.ఆర్.ఓ. అనూష, ఉద్యానవన అసిస్టెంట్ దీపిక, రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రణాళికలపై ప్రజా ప్రతినిధులకు శిక్షణ

ఆనందపురం, నవంబర్ 14, ప్రభాతవార్త



ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో గురు వారం ఎంపీడీఓ డా.వి.జానకి ఆధ్వర్యంలో మండ లంలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లకు ఒకరోజు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై గురువారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, జెడ్పీటీసీ కోరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీలు, సర్పంచ్‌లు పాల్గొ న్నారు. ఎంపీడీవో డా.వి.జానకి, ఎ.ధనుంజయ, పంచాయతీ తర్లువాడ, వెల్లంకి కార్యదర్శులు జివివి శ్రీరామమూర్తి, మండల కంప్యూటర్ ఆపరేటర్ డివివి ఎస్ఎన్ మూర్తి శిక్షణను అందించారు. ఈ శిక్షణ ద్వారా గ్రామ పంచాయతీలో 2025-26 సంవత్సరానికి నిధులు సమీకరణ, ప్రణాళికలు తయారుచేసి గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు సుస్థిర అభివృద్ధి ప్రణాళిక చేయుటలో శిక్షణ అందించారు.

## సీతం కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించిన సీతం కళాశాల



మాధవధార, నవంబర్ 14, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరిపారు. విద్యార్థులకి గ్రంథాలయల ప్రాముఖ్యతను తెలుపుతూ,పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొదించుకోవచ్చని తెలియచేసారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కు, ఉపాధ్యాయులకు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు పుస్తకాలను బహుమతులుగా అందచేశారు. భారతదేశ తొలి ప్రధాని స్వర్గీయ పండిత జవహర్లలాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని అతనిని జ్ఞప్తికి తెచ్చుకుంటూ, బాలలపై ఉన్న మక్కువను విద్యార్థులకి తెలియచేసి, చాకలేట్స్ ను పంచిపెట్టారు.ఆంధ్ర యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు కె.సోమశేఖర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. గ్రంథాలయ ప్రాముఖ్యత, నేటి యువత బాధ్యతలు, వారికీ గ్రంథాలయం పట్ల అవగాహనను వివరంగా తెలియచేసారు. కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు మాట్లాడుతూ గ్రంథాలయ పుస్తక పఠనం వలన జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు మానవ అభివృద్ధికి, మేధో సంపత్తికి కూడా ఉపయోగపడుతుందని విపులంగా వివరించారు. ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, గ్రంథాలయ అధికారిని డా.సత్యవతి, వివిధ విభాగదీపతులు, అధ్యాపకులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్న జీయర్ స్వామిచే గీతా జయంతి వేడుకలు

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



గీతా జయంతి వేడుకలను ప్రముఖ ఆధ్యాత్మిక ఆచార్యుల త్రిదండి చిన్న జీయర్ స్వామివారిచే విశాఖ పట్నంలో వైభవంగా జరుపుతున్నట్టు వికాస తరంగిణి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వర్మ తెలియచేసారు. గురువారం విశాఖలో నిర్వహించిన నిర్వాహక ఏర్పాట్లలో ఆయన కార్యక్రమాలను వివరించారు. డిసెంబర్ 7వ తేదీ నుంచి డిసెంబర్ 11వ తేదీ వరకూ విశాఖపట్నంలోని సీతమ్మదార రైతు బజార్ దగ్గరలోని వర్మ కాంప్లెక్స్ ప్రాంగణంలో జరుగుతాయన్నారు. 11వ తేదీ గీతా జయంతి పురస్కరించుకుని ఉదయం నుంచి భక్తులందరితో కలిసి జీయర్ స్వామి నిర్వహణలో సామూహిక గీతా పారాయణ జరుగుతుందన్నారు. వారిజ ఆశ్రమ నిర్వాహక ఆచార్యులు ముదుంబై శ్రీకాంత్ మాట్లాడుతూ మానవ కళ్యాణం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో హైందవ ధర్మం కోసం పాటించే వారు అందరూ పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. వైభవ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు మాట్లాడుతూ డిసెంబర్ 10న స్వామి వారిచే ఆసక్తి ఉన్న భక్తులకు మంత్రోపదేశం ఉంటుందని తెలిపారు. మానవాళికి మార్గదర్శకం చేసే విజ్ఞాన గని భగవద్గీత. ఈ గీత ప్రపంచానికి లభించిన రోజును గీతా జయంతిగా వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ఈ వేడుకలను విశాఖ నగరంలో నిర్వహించడం అదృష్టంగా తెలిపారు. ఈ నిర్వాహక ఏర్పాట్ల సమావేశంలో వికాస తరంగిణి కేంద్ర కమిటీ సభ్యులు, జీయర్ నేత్ర విద్యాలయ నిర్వాహకులు పీఎస్ఎన్ రాజు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో వ్యక్తిత్వ, చిత్రలేఖన, చదరంగం పోటీలు



మాధవధార, నవంబర్ 14, ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా తేదీ 14-11-2024 నుండి 20-11-2024 వరకు మాధవ నగర్ రెసిడెన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎంఎన్ఆర్ పార్కు గ్రంథాలయంలో నవంబర్ 14నుంచి 20వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ చేతులు మీదుగా కరపత్రాలు ఆవిష్కరణ చేసారు.వారోత్సవాలలో భాగంగా విద్యార్థి, విద్యార్థినిలకు వ్యాసరచన వ్యక్తిత్వ,చిత్రలేఖన, చదరంగం పోటీలు 16,17 తేదీలలో సాయంత్రం 4గంటల నుండి గ్రంథాలయంలో నిర్వహించబడునని అన్నారు.ఆసక్తిగల 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలి అన్నారు.

## జోన్ -5 జీవీఎంసీ 59వ వార్డులో పందుల బెడద

గాజువాక,నవంబర్ 14,ప్రభాతవార్త



జోన్-5 జీవీఎంసీ 59వ వార్డులో పందులు బెడద ఎక్కువైంది. విచ్చలవిడిగా తిరుగుతు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. చెత్త కుప్పల వద్ద పందులు చేరి చెత్తను చిందర వందరగా చేయడంతో పరిసర ప్రాంతమంతా కంపు కొడుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంపులు గుంపులు గా వీధులలో రాత్రి పగలు తిరుగున్నాయని అటుగా వెళ్లిన వారిపై దాడి చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. కొన్ని సందర్భాలలో ఇంట్లోకి కూడా వచ్చేస్తున్నాయని దీని వలన చిన్న పిల్లలకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను జీవీఎంసీ డస్ట్ బిన్‌లనుంచి తొలగించక పోవడంతో గుంపులు పందులు చేరి చెత్తను రహదారంతా వెదజల్లడంతో అటుగా వెళ్లేందుకు వాహన దారులు ఇబ్బంది పడుతున్నట్లు వాపోతున్నారు. ముఖ్యంగా ఎంఆర్ఓ కార్యాలయం, జింక్ ఆంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. స్వచ్ఛతలో విశాఖను నెం.1 స్థానానికి తెచ్చేందుకు సానిటరీ సిబ్బంది కృషి చేయాలని జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ ఆదేశాలు ఇచ్చిన వాటిని పట్టించుకోకుండా పందుల పెంపకం దారులతో కుమ్మక్కై నాలుగు రాళ్లు వెనకేసుకుంటున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వార్డులో ఎక్కడ స్వచ్ఛత కానరావడం లేదని ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోవడం లేదని శానిటరీ అధికారి కూడా కనబడడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కింద స్థాయి సిబ్బందికి పని భారం మోపి విధులకు డుమ్మా కొడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అప్పుడప్పుడు తప్ప పనివేళలలో అధికారి కనబడటం లేదని అడిగితే మెయిన్ ఆఫీస్ లో ఉన్నామని సమాచారం ఇస్తున్నట్లు కొంతమంది నివాసితులు వాపోతున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించి పందుల బెడద నుంచి రక్షించాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు.

## అయ్యప్ప పీఠానికి రూ.లక్ష విరాళం

ఆనందపురం, నవంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని కణమాంలో అయ్యప్ప పీఠం నిర్మాణానికి ఓ దాత రూ.లక్ష విరాళం అందజేశారు. కనమాం గ్రామంలో అయ్యప్ప భక్తులు పీఠం నిర్మిస్తున్నారు. ఈ మేరకు నీళ్ళ కుండీలు వద్ద ఉన్న మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఘట్టమనేని బాసుబాబుని భక్తులు సంప్రదించగా రూ.లక్ష విరాళం అందజేశారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త




ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ వైజాగ్ మెట్రో ఆధ్వర్యంలో ఈ రోజు తెన్వేష్ మెడికల్ సెంటర్ వారి నిర్వహణ, సౌజన్యంతో గురువారం ఉదయం స్థానిక ఆంధ్ర యునివర్సిటీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు, మధుమేహ వ్యాధి ఉచిత నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జి.సుధారాణి, ఆర్ లతరాణి, అధ్యాపక సిబ్బంది నవీన్ లలిత పాల్గొన్నారు. రోటరీ క్లబ్ వైజాగ్ మెట్రో అధ్యక్షులు డాక్టర్ గంగాధర్, ప్రాజెక్టు డైరెక్టర్ ఒమ్మి కిరణ్ కుమార్, క్లబ్. సభ్యులు షీలా, శ్రీ వల్లీ, క్లబ్. పూర్వ అధ్యక్షులు కె .కిరణ్ కుమార్, ఏ.కిరణ్, రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్ కె .సునీత లావణ్య ఈ కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా బాలల దినోత్సవం

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని, సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ నిర్వహించిన ఈ స్పోర్ట్స్ డే ఉత్సవంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని నారాయణ డీజీఎం హనుమంత రావు అన్నారు. ప్లే స్కూల్ విద్యార్థులకు ఈ పోటీల ద్వారా ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెంపొందడం ఎంతో ప్రాముఖ్యంగా ఉంటుందని చెప్పారు చిన్నప్పటి నుంచే క్రీడలతో మమేకం అవడం శారీరక, మానసిక వికాసానికి ఎంతో ఉపయుక్తం. ఈ చిట్టి బుడుగు పాదాలకు ఒక శ్రేయోభిలాషిగా, ప్రతి పోటీని సాధారణ క్రీడగా, ఆనందంగా ఆడాలని, విజయం సాధించడమే లక్ష్యం కాకుండా, క్రీడాత్మకతను, క్రమశిక్షణను, స్నేహాన్ని అభివృద్ధి చేసుకోవాలని. పిల్లల విజయాలలోనే మా ఆనందంగా ఉండాలని సలహా ఇచ్చారు.

## అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే దేవకి నందన వాసుదేవ

విశాఖపట్నంనవంబర్ 14, ప్రభాతవార్త



దేవకి నందన వాసుదేవ సినిమా బృందం విశాఖలో గురువారం సందడి చేసింది. శ్రీ లలితాంబిక ప్రొడక్షన్ బ్యానర్‌పై సూపర్ స్టార్ మహేశ్‌బాబు మేనల్లుడు గల్లా అశోక్ హీరోగా, మానస వారణాసి హీరోయిన్‌గా, అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో సోమినేని బాలక్రిష్ణ నిర్మిస్తున్న దేవకి నందన వాసుదేవ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా గురువారం హోటల్ దశపల్లలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో గల్లా అశోక్ మాట్లాడుతూ, మంచి కమర్షియల్ సినిమాకు వినోదం మేళవించడం జరిగిందన్నారు. ఈ సినిమాకి హనుమాన్ దర్శకుడు ప్రశాంత వర్మ కథ అందించారని తెలిపారు. ఇది అన్ని వర్గాల ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకునే మైథలాజికల్ థ్రిల్లర్ మూవీ అని పేర్కొన్నారు. ఈ చిత్రం ట్రైలర్, టీజర్ లకు ఇప్పటికే మంచి స్పందన వచ్చిందన్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబుతో యాక్షన్ సినిమా చేయాలని వుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ సినిమాలో మ్యూజిక్ బాగా వచ్చిందని, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా బాగా వచ్చిందని వెల్లడించారు. మంచి చేయాలకునే వారికి ఎప్పుడూ దేవుడు వెంటే ఉంటారని, సాయం చేసే వారే దేవుడనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా చేయడం జరిగిందన్నారు. దేవదర్శి ఇందులో విలన్ పాత్రలో బాగా చేశారని చెప్పారు. డైరెక్టర్ అర్జున్ జంధ్యాల ఈ సినిమాను చాల అద్భుతంగా తెర కెక్కించారు అన్నారు. నిర్మాత బాల కృష్ణ మాట్లాడుతూ, మాట్లా డుతూ బోయ పాటి శ్రీనివాస్ వద్ద తాను దర్శక విభాగంలో పనిచేసినట్లు చెప్పారు. తెలుగు అమ్మాయిని హీరోయిన్‌గా పెట్టి ఈ సినిమా తీశామని అన్నారు. తప్పకుండా ఈ చిత్రం అందరికి నచ్చుతుందని తెలిపారు. హీరోయిన్ మానస వారణాసి మాట్లాడుతూ, మోడలింగ్ నుంచి తాను సినిమాల్లోకి వచ్చానని చెప్పారు. తనకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు. తాను హైదారాబాద్ లో పుట్టిన తెలుగు అమ్మాయిని అన్నారు. తాను మిస్ వరల్డ్ పోటీల్లో టాప్-10 లో ఒకరిగా నిలిచాను అని గుర్తు చేశారు. ఇందులో తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పాను అన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి : 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి

గాజువాక, నవంబర్ 14,ప్రభాతవార్త




మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పురుషులకు దీటుగా ఎదగాలని 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు. షీలానగర్ లేడీస్ క్లబ్ 40వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమానికి జీవీఎంసీ 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం మహిళలు అన్నిరంగాలలో దూసుకుపోతున్నారని ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, వైద్య, విద్యా రంగాలలో మరింత రానించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చట్ట సభలలో కూడా వారి సంఖ్య పెరగవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సమాజంలో మహిళల పాత్ర వెల కట్టలేనిదని అన్నారు. వారి అభివృద్ధికి సంక్షేమానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కార్యదర్శి వై.సత్యవతి, షీలా నగర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిఎస్ఎన్ రాజు, వైస్ ప్రెసిడెంట్ ఎస్.సత్యరావు, సుబ్బరాజు, శ్రీను, లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మి సెక్రెటరీ సాయి లక్ష్మి,రాజ్యలక్ష్మి, పి భవాని, ఎన్ శకుంతల, లక్ష్మీ రాజు, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుడో విజేతలకు అభినందనలు

### -క్రీడాకారులకు మూడు శాతం రిజర్వేషన్ : కెఎన్ఆర్

గాజువాక,నవంబర్ 14,ప్రభాతవార్త



ఉక్కునగరం బియంఎస్ హాల్‌లో హరికృష్ణ ఫిట్నెస్ జోన్ తరపున కుడో జాతీయ పోటీల్లో వివిధ కేటగిరీల్లో గెలుపొందిన ఇరవై ఎనిమిది మంది క్రీడాకారులకు అభినందన సభ జరిగింది. గురు వారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిక్ భాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, గాజువాక బీజేపీ కన్వీనర్ డా.కరణంరెడ్డి నరసింగ రావు పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ నవంబరు నెల ఐదవ తేదీ నుండి పదకొండవ తేదీ వరకు జరిగిన జాతీయ కుడో పోటీల్లో ఆంధ్ర రాష్ట్రం నుండి పాల్గొన్న క్రీడాకారులు బంగారు రజిత కాంస్య పతకాలు సాధించారని అన్నారు. క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసంతో పాటు ఆత్మరక్షణ కూడా ఉంటుందని అన్నారు. క్రీడా కోటాలో ఉన్నత విద్య కోసం, ఉద్యోగ అవకాశాల్లో మూడు శాతం రిజర్వేషన్ ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సియం చంద్రబాబు నాయుడు క్రీడాకారులకు మూడు శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రాష్ట్ర కుడో సంఘం అధ్యక్షుడు ఎ.శశిధర్ నాయకులు టిఎన్‌టియుసి నాయకులు విల్లా రామ్మోహన్, రాష్ట్ర కుడో డైరెక్టర్ అనురాధ, రిఫరీలు క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



గాజువాక,నవంబర్ 14,ప్రభాతవార్త

గ్రంథాలయాలను అంతా సద్వినియోగం చేసుకోవాలని, విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ములగాడ మండల విద్యాధికారి త్రినాథ్ అన్నారు. మల్కాపురం ప్రకాష్ నగర్ లోని మల్కాపురం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభిస్తూ- గ్రంథాలయాలు ఊహాశక్తిని, సృజనాత్మక శక్తిని పెంచుతాయని, ఒత్తిడిని తగ్గిస్తాయని అన్నారు. అనేక సంస్కరణలు గ్రంథాల ప్రేరణతోనే జరిగాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో ప్రముఖ పాత్రికేయులు సుంకర చలపతిరావు, ప్రముఖ న్యాయవాది జి. కె .వి.రాజు, రచయిత కె.సత్తిరాజు, మల్కాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, జాతీయ సేవా పథక సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై .అనసూయా దేవి, వి. అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం

గాజువాక,నవంబర్ 14,ప్రభాతవార్త



అన్ని దానాల్లోకి రక్తదానం మహాదానమని, అందుకు యువత ముందుకు రావాలని ఇండియన్ మారిటైం యూనివర్సిటీ విశాఖపట్నం క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య వి.కె.కేశవదేవ్ అన్నారు. సబ్బవరంలోని ఇండియన్ మారిటైం యూనివర్సిటీ లో యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎ.ఎస్.రాజా వాలంటరీ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఈ మెగా రక్తదాన శిబిరాన్ని చేపట్టారు. 75 యూనిట్ల రక్తాన్ని బ్లడ్ బ్యాంక్ కు అందించారు. ఆపదలో, అవసరంలో ఉన్న వారిని ఆదుకోవడానికి యువత స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలకు సిద్ధం కావాలని అతిథులు పేర్కొన్నారు. నేవల్ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి డాక్టర్ షీజా జనార్ధన్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, వైద్యాధికారి డాక్టర్ అరుణ, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు శ్రీనివాసరావు, మణిభూషణ్, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ ప్రతినిధులు చలపతిరావు, బాబాజీ, ఐ. ఎం.యు. అధ్యాపకులు విద్యాసాగర్, డాక్టర్ పవన్, టెక్నీషియన్స్, ఐ.ఎం.యు. విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రేమించలేదని యువతిపై ప్రేమోన్మాది దాడి

### పరారిలో నిందుతుడు -ఆరోగ్య పరిస్థితిపై బంధువులు ఆందోళన

గాజువాక, నవంబర్ 14,ప్రభాతవార్త



యువతి తనను ప్రేమించడం లేదని ఓ యువకుడు దాడి చేసిన ఘటన పెదగంట్యాడ బాల చెరువు ప్రాంతంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంచిన వివరాలు.. న్యూ పోర్ట్ పోలిస్టేషన్ పరిధి పెదగంట్యాడ బాలచెరువు ప్రాంతంలో నివాసం ఉంటున్న డోంకాడ మేఘనను జమ్మూ కాశ్మీర్‌కు చెందిన నీరజ్ శర్మ గత కొంత కాలంగా ప్రేమించాలని వేధిస్తున్నాడు. ఆమె గత కొన్ని మాసాలుగా అతనిని పట్టించుకోకపోవడంతో గురువారం యువతి ఇంటికి వెళ్లి తలుపులు బద్దలుకొట్టి ఇనుప రాడ్డు తో తలపై దాడి చేసాడు. దింతో మేఘన కేకలు వెయ్యడంతో నిందితుడు పరారయ్యాడు. విషయం తెలుసుకున్న స్థానికులు బాధితురాలిని చికత్స కోసం స్థానిక ఆసుపత్రికి తరలించారు. తలపై బలమైన గాయాలు కావడంతో వైద్యులు కుట్లు వేసి వైద్యం అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి పై బంధువులు ఆందోళన చెందుతున్నారు. మేఘన సైకలజీలో డిగ్రీ చదువుతుందని, ఓం శాంతి డివోటీస్ అని నిందుతుని తల్లి కూడా ఓం శాంతి డివోటీస్ అని నిందుతుడు అశ్లీల చిత్రాలు తన కూతురికి పంపుతు మార్ఫింగ్ చేసి వేధింపులు గురించేస్తున్నట్లు తండ్రి తెలిపారు. ఇప్పటికే ఒకసారి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దింతో నిందుతుడు ఆగ్రహం తో ఇనుప రాడ్డు తో దాడి చేసినట్లు బాధితురాలి బంధువులు తెలిపారు. ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి న్యూ పోర్ట్ పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు న్యూ పోర్ట్ పోలీసులు తెలిపారు. పరారిలో ఉన్న నిందుతుని పట్టుకొని చట్టపరంగా చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు పోలీసులను కోరుతున్నారు.

## తుక్కు వ్యాపారుల చెంతకు ఎపిఇపిసిడిఎల్ సొత్తు

### ప్రభుత్వ ఆస్తిని సొమ్ము చేసుకుంటున్న తుక్కు వ్యాపారి -కొరవడిన నిఘా

గాజువాక,నవంబర్ 14,ప్రభాతవార్త



ప్రైవేట్ వ్యక్తులు వద్ద ప్రభుత్వ సొత్తు కలిగి ఉన్న...లేదా కొన్న... లేదా అమ్మిన చట్టప్రకారం నేరం. కానీ అవన్నీ పక్కన పెట్టి ఓతుక్కు వ్యాపారి ఎకంగా లోడుకు లోడ్లు ఆంధ్రప్రదేశ్ ఇస్టన్ పవర్ డిస్ట్రబుషన్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థకు చెందిన లక్షల విలువైన వేల టన్నుల అల్యూమినియం తీగలను దింపుకొని సొమ్ము చేసుకుంటున్నాడు. జోన్-2 పరిధి శ్రీహరిపురం విద్యుత్ ఉప కార్యాలయంనకు సమీపంలో ఈ తంతు జరుగుతున్నా ఎపిఇపిడిసిఎల్ అధికారులు,శ్రీహరిపురం ఎ ఇ,విజిలెన్స్ అధికారులు గాని అటుగా చూడక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పారిశ్రామిక ప్రాంతం జోన్-2 పరిధిలో ఆంధ్రప్రదేశ్ ఇస్టన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన శ్రీహరిపురం ఉప విద్యుత్ కార్యాలయం ఉంది. దీనికి ఎ ఇ గా పావని విధులు నిర్వహిస్తున్నారు. దాని ప్రక్కనే తుక్కు కొనుగోలు చేసే దుకాణం ఉంది. గురువారం మధ్యాహ్నం గుట్టు చప్పుడు కాకుండా పట్టపగలే అల్యూమినియం తీగల బండిల్స్ ను (వాహనం నెం ఏపీ 35 టిబి 3662 ) ఆటోనుంచి దించి పక్కదారి పట్టిస్తున్నారు. లక్షల విలువైన ఈ అల్యూమినియం తీగలు అధిక విద్యుత్ సరఫరాకు వాడుతారు. ఇది ఎపిఇపిడిసిఎల్ సంస్థ వద్ద మాత్రమే ఉంటాయి. కానీ అక్కడనుంచి ఇక్కడకు తెచ్చి దానిని వేరే ప్రాంతానికి తరలించి తుక్కు వ్యాపారి సొమ్ము చేసుకోవడం వెనుక విద్యుత్ అధికారుల హస్తం ఉందని ప్రచారం జరుగుతుంది. తుక్కు వ్యాపారికి విద్యుత్ సిబ్బంది పూర్తిగా చేయి అందిస్తున్నారని వాదన బలంగా వినబడుతుంది. ఇలా లక్షల విలువైన ప్రభుత్వం సొత్తు తుక్కు వ్యాపారి చెంతకు చేర్చడంలో తెర వెనక పాత్ర వహిస్తూ సిబ్బంది భారీ మొత్తంలో గుంజుతున్నారని ప్రచారం సాగుతుంది. ఇందులో ఉన్నతాదికారుల పాత్ర పైన పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మల్కాపురం విద్యుత్ కార్యాలయం లోని ఓ అధికారి హస్తం ఉన్నట్లు వాదన వినబడుతుంది. ఇప్పటికైనా ఎపిఇపిడిసిఎల్ ఉన్నతధికారులు,నిఘా అధికారులు,మల్కాపురం క్రైమ్ విభాగం అధికారులు తరలిపోతున్న ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని,తుక్కువ్యాపారికి సహకరిస్తున్న సిబ్బందిపై చట్ట పరమైన చర్యలు చేపట్టాలని వినియోగదారులు,పలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి. దీనిపై శ్రీహరిపురం విద్యుత్ కార్యాలయం అధికారిని పావని ని చరవాణి ద్వారా వివరణ కోరగా ఆ విద్యుత్ తీగలు మాకు సంబందించినవి కాదని,తుక్కు వ్యాపారికి తమకు సంబంధం లేదని బదులిచ్చారు.

## కూనవరంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం

కూనవరం, నవంబర్ 14, ప్రభాతవార్త



57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కూనవరం గ్రంథాలయంలో గురువారం రోజున ఘనంగా ప్రారంభించారు.బాలల దినోత్సవాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాల ప్రారంభోత్సవానికి లైబ్రేరియన్ మాదేటి గోవింద రాజులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఈవోపీఆర్డి రామాంజనేయ ప్రసాద్, ప్రముఖ వైద్యులు డాక్టర్ దుద్దుకూరి వెంకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. విద్యార్థి దశ నుండే గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనం చేయడం అలవర్చుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పరీక్షలకు హాజరు కావాలంటే తప్పకుండా గ్రంథాలయంలో పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఉన్నత చదువులు చదవడానికి పుస్తక పఠనం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, హై స్కూల్ ఉపాధ్యాయులు చంద్రరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటస్వామి, సచివాలయ సిబ్బంది సాయిలక్ష్మి, తదితర విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 57వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం..



ఎలమంచిలి, నవంబర్ 14, ప్రభాతవార్త

పట్టణంలోని ఎలమంచిలి శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు స్థానిక గ్రంథాలయ అధికారి వి.ఆనంద్ ఆధ్వర్యంలో ప్రారంభించిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి చంద్రశేఖర్. ఈ సందర్భంగా చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వర్గీయ మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు పుస్తక పఠన మేధాశక్తిని పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని, పోటీ పరీక్షల్లో పాల్గొనే యువతకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ పిఎస్ జగ్గారావు, జూనియర్ కళాశాల కామర్స్ లెక్చరర్ డి.వెంకట్రావు, రిటైర్డ్ వైస్ ప్రిన్సిపల్ ఆదారి పూరి జగన్నాథరావు గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సాంబశివరావు, షేక్ అబ్దుల్లా, ప్రకాష్, సన్యాసి బాబు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ కే.దుర్గారావు, గ్రంథాలయ అధికారి వి ఆనంద్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం..

### ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జ్ పి.విజయ

ఎలమంచిలి, నవంబర్ 14, ప్రభాతవార్త



పట్టణంలోని స్టేషన్ రోడ్ హైస్కూల్ ఆవరణలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి పి విజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ పి విజయ మాట్లాడుతూ పండిత్ జవహర్లాల్ నెహ్రూ జీవిత చరిత్ర విశేషాలు, బాలల హక్కులు, న్యాయ శాస్త్ర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దివ్యాంగ విద్యార్థులకు భవిత సెంటర్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. విజేతులైన 20 మంది విద్యార్థులకు సీనియర్ సివిల్ జడ్జి బహుమతులు ప్రధానం చేశారు. భవిత సెంటర్ నిర్వహణకు స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయురాలు కే పద్మావతి పదివేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి లీగల్ సెల్ కమిటీ సభ్యులు, మండల విద్యాశాఖ అధికారి పి అరుణ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయిని భవాని, పాఠశాల సిబ్బంది వి నాగేశ్వరరావు,కే విశ్వేశ్వరరావు, కే పద్మావతి, పి భవాని, జి శాంతి కుమారి, భవిత సెంటర్ ఇన్స్ట్రక్టర్ మూర్తి, అనురాధ పాల్గొన్నారు.

ఘనంగా గుమ్మడమ్మల తల్లి అమ్మవారి పండుగ మహోత్సవం...

### ఘనంగా వాలీబాల్ పోటీలను ప్రారంభించిన

## సుందరపు సత్యనారాయణ, జనసేన అధికార ప్రతినిధి సతీష్ కుమార్

### క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్





ఎలమంచిలి, నవంబర్ 14, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కుటుంబ ఇలవేల్పు అయినటువంటి శ్రీశ్రీశ్రీ గుమ్మడమ్మల తల్లి అమ్మవారి పండుగ మహోత్సవ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని పూలతో అందంగా అలంకరించారు. విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు. వాలీబాల్ పోటీలను ప్రారంభించిన సుందరపు సత్యనారాయణ, జనసేన అధికార ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ ప్రతి ఏటా కొత్తూరు గ్రామంలో అమ్మవారి పండుగ ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. క్రీడాకారులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పరిచయం చేసుకున్నారు.. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## పెద్దపూడిని సత్కరించిన "బోడపాటి"



నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్‌ని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు మర్యాదపూర్వకంగా విజయవాడలోని కలిసి అభినందించి సత్కరించారు.

## కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ "లాలం కాసినాయుడు"



నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన టిడిపి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడుకు పదవి లభించింది. ఈ మేరకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ప్రకటించారు. టిడిపిలో లాలం కాసినాయుడు చురుకైన పాత్ర పోషిస్తూ ఊహించిన విధంగా పాయకరావుపేట నియోజకవర్గంలో కోటవురట్ల మండలంలోని జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ అది సాధించిన విషయంలో కాశీనాయుడు మార్పు ఉందని చెబుతారు. తను కష్టించిన కష్టానికి తగిన గుర్తింపు లభించిందని కాశీనాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పెదబోదుగల్లం హైస్కూలులో నెహ్రూ జయంతి వేడుకలు

నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త



మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్.ఎమ్.చోడిశెట్టి సత్యనారాయణ ఆదేశాలతో సహాయ ప్రధానోపాధ్యాయురాలు ఎ.వి.ఎల్.ఎన్. కుమారి, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధానిగా, గొప్ప రాజనీతిజ్ఞుడుగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా నెహ్రూ చేసిన సేవలను విద్యార్థుల కు వివరించారు. జాతీయ వాద ఉద్యమంలో నాయకత్వం వహించడంలో మహాత్మా గాంధీ తర్వాత రెండో స్థానంలో ఉండేవారని, 16 సంవత్సరాలు ప్రధానిగా సేవలందించారని అన్నారు.ఆయన డిస్కవరీ ఆఫ్ ఇండియా ప్రజాబాహుళ్యంలో ప్రజాదరణ పొందిందన్నారు. ఉపాధ్యాయులు చిన్నారావు, శ్రీదేవి, రమేష్ బాబు తదితరులు విద్యార్థులకు పలు విషయాలను తెలియజేశారు. అనంతరం ఆటలపోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సంబంధించి పాఠశాలలో 30 మంది బాలికలు 22 మంది బాలురుతో శిక్షణ ఇచ్చారు. టీచర్లు ఎం. హరిత కుమారి పి.శేఖర్ మాస్టర్ ఉన్నారు.

## పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి : సిపిఎం డిమాండ్



నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆలిండియా కమిటీ పిలుపులో భాగంగా గురువారం సిపిఎం ఆధ్వర్యంలో నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి అనంతరం డిప్యూటీ తహశీల్దార్ అన్నాజీ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పల రాజు, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ధరలను అదుపు చేసి సామాన్యులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందారని తెలిపారు, వెంటనే ప్రభుత్వాలు స్పందించి ధరలను అదుపు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏ.అప్పలరాజు, వి.అప్పారావు, ఎం.రమణ,పి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం...

నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త



ఎస్. రాయవరం మండలంలోని ఉన్న పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బాలల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పెదగుమ్ములూరులో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ బాలల దినోత్సవ సందర్భంగా భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించినప్పుడు మాత్రమే సమాజం ముందుకెళ్తుందని నేటి బాలలే రేపటి పౌరులు కావున విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడో తరగతి విద్యార్థి ప్రదీప్ నెహ్రూ వేషధారణలో గ్రామస్తులను ఉపాధ్యాయులను విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఆదర్శ పాఠశాలలో కరస్పాండెంట్ నల్ల రామరాజు ఆధ్వర్యంలో విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## ఆకట్టుకున్న లిఖిత్ కుమార్ వేషధారణ.. పలు అభినందనలు..



నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా విశాఖ పట్నంలో ఉన్న జిల్లా పరిషత్ రామకృష్ణ మిషన్ పాఠశాలలో వట్టి లిఖిత్ కుమార్ స్వామి వివేకానంద వేషధారణతో దర్శనమిచ్చారు. లిఖిత్ కుమార్ స్వామి వివేకా నంద ప్రబోధనలు వివరించగా అభినందించారు. కుమారు లిఖిత్ కుమార్ ప్రదర్శించిన ఈ ప్రదర్శన తిలకించిన ప్రతి ఒక్కరు విద్యార్థి లిఖిత్ కుమార్‌తో పాటు తల్లిదండ్రులు సోమేశ్, సుజాతలను అభినందించారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ

నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త



జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా పాఠశాల ఆవరణ లో నిర్వహించారు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోడిచర్ల నందు ప్రధానోపాధ్యాయులు వారి జి.అప్పారావు పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారిని అభినందిస్తూ బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు అందరు వివిధ రకాల పాటలు నృత్యాలు చేసి అందర్నీ ఆనందపరిచారు. పోటీలో గెలుపొందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల అందరికీ బహుమతులు ఐ.ఈ.ఆర్‌టీలు అందజేశారు.

## విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ

నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని గొడిచెర్ల ఎలిమెంటరీ పాఠశాల లో పనిచేస్తున్న రాపర్తి రాము మాస్టర్ 60 మంది విద్యార్థులకు గుర్తింపు కార్డులను సొంతంగా తయారుచేసి ప్రతి ఒక్కరికి అందజేశారు. ఈ ఐడి కార్డులను పాఠశాల చైర్మన్ ఎల్.జ్యోతి బాబు ఉపాధ్యాయులు ఎస్వి రమణ, బి.సునీత, పేరెంట్స్ కమిటీ సభ్యులు సమక్షంలో విద్యార్థులందరికీ అందజేయడం పంపిణీ చేశారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు...



ఎలమంచిలి నవంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని జంపపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవిహెచ్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాస్త్రి మాట్లాడుతూ నెహ్రూ గురించి బాలల దినోత్సవం గురించి ప్రసంగించారు పాఠశాలలోనే సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఎస్ కనకరావు, ఉపాధ్యాయులు బొడ్డేటి సత్యనారాయణ, కెఆర్ఏ నాయుడు, కృష్ణారావు, సుబ్బారావు ,సుధాకర్, షబ్బీర్, శ్రీను, నాగరాజు, చిట్టి రాజు, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వం పొందడం ఒక వరం.. "కొప్పిశెట్టి"

నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త



క్రమశిక్షణ కలిగిన పార్టీ టిడిపి అని మంచి నాయకత్వం కలిగిన పార్టీ అని ఇటువంటి జాతీయ పార్టీ టిడిపిలో సభ్యులుగా చేరడం ఒక వరం అని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. నక్కపల్లి పట్టణ అధ్యక్షుడు అడ్డూరి లోవరాజు, పట్టణ దేశం నాయకులు దేవరపు లోవరాజు, సురేష్ కొప్పిశెట్టి వీరబాబుతోపాటు పలువురు మహిళలు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వాన్ని గాంధీనగర్ కాలనీలో నిర్వహించారు. టిడిపి సభ్యత్వం పొందిన మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. టిడిపి సభ్యత వివరాలను లోవరాజు వారికి తెలియజేశారు. అనంతరం కార్డులను వెంకటేష్ చేతుల మీదుగా అందజేశారు.

## ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

గొలుగొండ నవంబర్ 14, ప్రభాతవార్త



స్థానిక శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా జాతీయ జెండాను ఎగురవేసి వారోత్సవాలు ప్రారంభించారు. ఈనెల 14 నుండి 20 వరకు పలు కార్యక్రమాలు విద్యార్థులచే నిర్వహించడం జరుగుతుందన్నారు. చాచా నెహ్రూ జయంతి మరియు బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ, సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కసిపల్లి అప్పారావు మాట్లాడుతూ బాలలంటే నెహ్రూకు ఎంతో ప్రీత అని అందుకే పుట్టినరోజును బాలలు జయంతిగా వస్తున్నారన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వారం రోజులు పాటు జరిగే కార్యక్రమాల్లో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఏర్పాటు చేసిన పోటీల్లో విజేతలుగా నిలవాలని అన్నారు. అనంతరం నెహ్రూ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల, కస్తూరిబా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## పెద్దలను గౌరవించడం మన సంప్రదాయం

అనకాపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త




పెద్దలను గౌరవించడం మన హిందూ సాంప్రదాయం అని శ్రీ వినాయక గౌరీ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. గౌరీ సేవా సమితి ఆధ్వర్యంలో పీలా వారి గౌరీపరమేశ్వరుల మహోత్సవంలో భాగంగా మంగళవారం రాత్రి ఆలయం వద్ద పట్టణానికి చెందిన పెద్దలు కొణతాల అప్పల నాయుడు (కారు బాబు), దాడి అప్పలనాయుడు, మళ్ల చిన్న అప్పారావు, బుద్ధ రామకృష్ణ, డాక్టర్ జి రామ్మూర్తి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ప్రతి సంవత్సరం పెద్దలను గౌరవించుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఈ ఏడాది కూడా పెద్దలను గౌరవించి ఘనంగా సన్మానం చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ గౌరవ అధ్యక్షులు కొణతాల రఘునాథ్, శాశ్వత చైర్మన్ భీమరశెట్టి వరాహ నూకరాజు, అధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి బుద్ధ బల్లమ్మ నాయుడు, కోశాధికారి భీమరశెట్టి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు. మారిశెట్టి జగన్నాథరావు, జాయింట్ సెక్రెటరీ దాడి రామకృష్ణ, బుద్ధ శ్రీనివాసరావు, భీమరశెట్టి మహాలక్ష్మి నాయుడు కొణతాల కృష్ణ, బుద్ధ శివ,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నక్కపల్లి పట్టణంలో విజయవంతంగా టీడీపీ సభ్యత్వ నమోదు



నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణంలోని టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో గురువారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ( కేవీ),కొప్పిశెట్టి వీరబాబు, గిడుతూరు బాబ్జి, నడిగట్ల వెంకటరమణ, పచ్చిపులుసు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కొల్లేటికుర్తి రమేష్ నియామకం

గొలుగొండ నవంబర్ 14, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం ప్రకటించిన నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ పాలకవర్గంలో నర్సీపట్నం నియోజవర్గం గొలుగొండ మండలానికి స్థానం కల్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన కార్పొరేషన్ డైరెక్టర్లలో గొలుగొండ కు చెందిన కొల్లేటికుర్తి ఆనంద్ రమేష్‌కు స్థానం కల్పించడంపై ఆ సంఘం సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రమేష్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా తనను గుర్తించిన ముఖ్యమంత్రికి, అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు అడిగారు అప్పలనాయుడు, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు. ఇంతటి గుర్తింపునిచ్చిన పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటానని మరింత ఉత్సాహంగా పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తోటి నాయి బ్రాహ్మణులకు కార్పొరేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. టిడిపి పార్టీ నాయకులకు,పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## ఉత్సాహంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు



నక్కపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ వారోత్సవాలను స్థానిక హైస్కూల్ ఇన్‌ఛార్జ్ హెచ్.ఎమ్. పి.విజయ ప్రారంభించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి బాలలదినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల నుండి విశేష స్పందన లభించింది. ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నెహ్రూ జీవిత చరిత్రను, బాలలదినోత్సవ ప్రాధాన్యత ను వివరించారు. సెల్ ఫోన్ వద్దు- గ్రంథాలయ మే ముద్దు-విద్య నేర్చుకో-జ్ఞానాన్ని పెంచుకో అంటూ పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. పిడి.ఆదిలక్ష్మి, గ్రంథాలయ సభ్యులు మదీనా, వినయ్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనైనా.. గృహ లబ్ధిదారులకు న్యాయం చేయాలి : సిపిఐ

గొలుగొండ నవంబర్ 14, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం గృహ లబ్ధిదారులకు అన్యాయం చేసిందని కూటమి ప్రభుత్వంలోనైనా న్యాయం చేసి సొంత ఇంటి కలలు నెరవేర్చాలని సిపిఐ డిమాండ్ చేసింది. గొలుగొండలో గత ప్రభుత్వం చేసిన అకృత్యాలపై సిపిఐ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా కరపత్రాన్ని విడుదల చేశారు. సిపిఐ సీనియర్ నాయకులు ఎల్.వి.రమణ మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వంలో ప్రజా అభిప్రాయం లేకుండా 32 లక్షల మందికి ఇంటి స్థలం పట్టాలు ఇచ్చి పేదలు ఆ స్థలాలల్లో ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితులు ఎదుర్కొన్నారు అన్నారు. నివాసయోగ్యం కానీ స్థలాలు కేటాయించి గొప్పలు చెప్పుకున్న వైసిపి ప్రభుత్వం నేడు పేదలను నిండా ముంచిందన్నారు. ఇంటి నిర్మాణానికి అందించే ఆర్థిక సహాయం 1,80,000 కావడంతో ఇల్లు నిర్మించుకోలేకపోయారని ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వంలోనైనా ఇంటి నిర్మాణానికి ప్రకటించిన విధంగా నాలుగు లక్షలకు బదులుగా మరో లక్ష కలిపి గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేయాలన్నారు. సిపిఐ మండల కార్యదర్శి మేకా భాస్కరరావు, జి.రాధాకృష్ణ మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వంలో పార్టీ నాయకుల అనుకూలంగా లబ్ధిదారులకు మాత్రమే పథకాలు అందజేశారు. ఇళ్ల స్థలాలు,గృహ నిర్మాణ పథకం, భూ సమస్యలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వీటన్నిటిపై పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సరివెల్లి చిరంజీవి, కూడా దొరబాబు, కె.రాము, కె.సత్యనారాయణ జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చోద్యం హైస్కూల్లో బాలల దినోత్సవం

గొలుగొండ, నవంబర్ 14, ప్రభాతవార్త



బాలల దినోత్సవం సందర్భంగా చోద్యం హైస్కూల్లో చాచా నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలలంటే నెహ్రూ ఎంతో ప్రీతని అందుకే నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థిని విద్యార్థులు పలు సంస్కృతి, సాంప్రదాయ దుస్తుల్లో అలరించారు. పిల్లల బోసినవులు అంటే ఎంతో మక్కువ అన్నారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా మణుల చేతులో కొండచిలువ హతం



మాకవరపాలెం, నవంబర్ 14, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం బీమబోయినపాలెం గ్రామంలో వ్యవసాయ భూముల్లో మహిళా రైతులు చేతుల్లో కొండచిలువ హతమయింది. ఈ మేరకు గురువారం మండలంలోని బీమబోయినపాలెం గ్రామం సమీప జీడి మామిడి తోటలో మహిళా రైతులు వ్యవసాయ పనులు చేస్తున్న సమయంలో అటుగా వెళ్తున్న కొండ చిలువ కంటపడింది. కొండ చిలువను తిరగడం గమనించిన వ్యవసాయ పనులు చేసుకునే మహిళ రైతులు గమనించారు.వక్కసారిగా కనిపించడంతో భయభ్రాంతులకు లేకుండా సమయస్ఫూర్తిగా వ్యవహరించారు.సమీప ప్రాంతంలో పురుషులు ఎవరూ లేకపోవడంతో మహిళా సాహసం చేసి అందుబాటులో ఉన్న కర్ర సహాయంతో భారీ కొండచిలువను హతమార్చారు.ప్రమాదకరమైన భారీ కొండచిలువను మహిళ రైతులే స్వయంగా హతమార్చం పట్ల వ్యక్తపరుస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రుత్తల నందకిషోర్ మాట్లాడుతూ గ్రామాన సమీపంలోన జీడి మామిడి తోటలో తరచూ అధికంగా తిరుగుతున్నాయని రైతులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. గ్రామ సమీపంలోని తోటలలో పురుషులు ఎవరు లేకపోయినాప్పటికీ మహిళా రైతుల సాహసం చేసి భారీ కొండచిలువను హతమార్చడం పట్ల సర్పంచ్ వారి ధైర్యానికి అభినందించారు. ధైర్యసహసాలలో మహిళా మణులు పురుషులకు ఏమాత్రం తీసుకొని మరోసారి రుజువయ్యిందని సర్పంచ్ నందకిషోర్ తెలిపారు.

## క్యాన్సర్‌పై స్క్రీనింగ్ టెస్ట్ ప్రతి ఒక్కరికి అవసరం : డా.శ్యామ్‌కుమార్

గొలుగొండ నవంబర్ 14, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా క్యాన్సర్ నిర్ధారణ స్క్రీనింగ్ టెస్ట్ ఉచితంగా అందిస్తుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.శ్యామ్ కుమార్ తెలిపారు. ఉచిత క్యాన్సర్ ఎన్ డిపి 3.0 స్క్రీన్ టెస్ట్‌ను అమ్మపేటలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులంతా స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలని తద్వారా ఆరోగ్య స్థితిగతులు కూడా తెలుస్తాయి అన్నారు. నిక్షిప్తంగా వ్యాప్తి చెందుతున్న క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకొని నిలకడైన ఆరోగ్యంతో ఉండాలన్నారు. ముఖ్యంగా గర్భాశయం, రొమ్ము, నోరు, గొంతు సంబంధించిన పరీక్షలు చేస్తున్నామన్నారు. ఈనెల 14 నుండి ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది హాజరై క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహిస్తారన్నారు. కృష్ణాదేవి పేట, గొలుగొండ, చీడిగుమ్మల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మధుమేహం దినోత్సవం లో భాగంగా షుగర్ పరీక్షలు జరిపించారు. షుగర్ వ్యాధి ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన ఆరోగ్య సూత్రాలను పాటించి నియంత్రణలో ఉంచుకోవచ్చు అన్నారు. మండలంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు అందరికీ హిమోగ్లోబిన్, రక్త హీనత పరీక్షలు చేయించడం జరుగుతుందని డాక్టర్లు శ్యాం కూమార్, హరి ప్రవీణ్ ధనుంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, డాక్టర్ కీర్తి ఎమ్ ఎల్‌హెచ్‌పిలు, సూపర్వైజర్లు, ఎఎన్ఎంలు ఆశ వర్కర్లు ఆధ్వర్యంలో కూడా గ్రామాల్లో స్క్రీనింగ్ టెస్ట్ లు, షుగర్ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయి అన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించాలి

మాకవరపాలెం, నవంబరు 14 ప్రభాతవార్త



పంచాయతీల పరిధిలోని గ్రావ,ాలు సర్వతోముగా అభివృద్ధి చెందాలి అంటే గౌరవ ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని ఎంపీపీ రుత్తల లక్ష్మి అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి అధ్యక్షతన పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం జరిగింది.శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపి లక్ష్మి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పంచాయతీ పరిధిలోని పనిచేసే అధికారులు, ప్రజాప్రతినిధులు సంయు క్తంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి మాట్లాడుతూ విధులు, అధికారా లు, బాధ్యతలుపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో రాచపల్లి ఎంపీటీసీ ఆర్‌వై పాత్రుడు బూరుగుపాలెం ఎంపీటీసీ రుత్తల ఎర్రపాత్రుడు సర్పంచ్ ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనగా శిక్షణా తరగతులకు శిక్షకులుగా మాకవరపాలెం పంచాయతీ కార్యదర్శి సేవ బాల దొర వ్యవహరించారు.



## ఘనంగా బాలల దినోత్సవం

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని బడిమెల జిపిఎస్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల భాష వాలంటీర్ పి.కుమారి నెహ్రూ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు కుర్చీ ఆటలు, పరుగు తోపాటు పలు రకాల ఆటలు పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి చదువుతోపాటు క్రీడలు కూడా నేర్చుకోవాలన్నారు. చిన్నప్పటి నుంచి క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలపై సీపీఎం ఆందోళన

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త



పెరిగిన నిత్యావసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ స్థానిక సిపిఎం నాయకులు గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు మాట్లాడుతూ నిత్యావసర ధరలు పెరగడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, పి సురేష్ కుమార్, టి సూర్యనారాయణ, పి సత్యనారాయణ, పి దొంబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 108 సిబ్బంది సమస్యలను పరిష్కరించండి : ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాలలో వినతి

గూడెంకొత్తవీధి, నవంబర్ 14, ప్రభాతవార్త



తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి తమకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని 108 సిబ్బంది కోరారు. గురువారం జీకేవీధిలో ఎంపీడీవో, ఎమ్మార్వోలకు వినతి పత్రం అందజేశారు. 108 నిర్వహణ ప్రభుత్వమే నేరుగా చేపట్టి చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వేతనాలు పెంచాలన్నారు. ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన ఇంక్రిమెంట్ గత నాలుగు సంవత్సరాలుగా ఇవ్వలేదని ప్రస్తుతం పని చేస్తున్న 12 గంటల విధానాన్ని రద్దుచేసి 8 గంటల విధానం అమలు చేయాలన్నారు. 108 సిబ్బందికి ట్రాన్స్ఫర్లు సిబ్బంది ఆకస్మిక మరణాలకు 20 లక్షల బీమా కల్పించాలని 108 ఉద్యోగులకు అందించే పిఎఫ్ ను ఉద్యోగుల దగ్గర నుండి యాజమాన్యం కొరత విధిస్తుందని యాజమాన్యం నుండి వసూలు చేసి తమకు ఇవ్వాలన్నారు. తెలంగాణ గవర్నమెంట్ లో ఇచ్చిన విధంగా ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలకు వెయిటేజ్ ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. 108 సిబ్బంది హరి,రామ్, కళ్యాణి పాల్గొన్నారు.

## జాతీయ రెజ్లింగ్ పోటీలకు గురుకుల కళాశాల విద్యార్థులు

కొయ్యూరు, నవంబర్ 14, ప్రభాతవార్త



జాతీయ రెజ్లింగ్ పోటీలకు మండలంలోని కాకరపాడు గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు అర్హత సాధించారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన రెజ్లింగ్ పోటీలలో కళాశాలలో చదువుతున్న విద్యార్థులు జె.జీవన్ కుమార్ (ద్వితీయ సంవత్సరం), టి.భూషణ్, సిహెచ్.కార్తీక్, కె.జయరాం (ప్రథమ సంవత్సరం) చదువుతున్న విద్యార్థులు జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. ఇందులో జె.జీవన్ కుమార్ ఈనెల 18 నుంచి 20 తేది వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో జరుగు పోటీలలో పాల్గొనున్నారు. మిగిలిన విద్యార్థులు ఢిల్లీలో జరుగు పోటీలలో పాల్గొనున్నారు. ఈ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.జగన్నాథరావు, వైస్ ప్రిన్సిపాల్ వివి రామకృష్ణ, పిడి సిహెచ్ ఉదయ్ కుమార్, మరియు అధ్యాపకులు అభినందించారు.

## మెగా జన్‌మన్ కార్యక్రమంలో పాల్గొంటున్న గిరిజన బృందం

పాడేరు, నవంబరు14, ప్రభాతవార్త



భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భం గా విజయవాడలో ఈ నెల 15 నిర్వహిస్తున్న జన్ మన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు విడి వికె బృందం గురువారం పాడేరులో బయలుదేరి విజయవాడ ప్రయాణ మయ్యారు. డింసా కళాకారులు, లక్క బొమ్మలు తయారీ కళాకారులు, జన్‌మన్ కార్యక్రమంలో లబ్ధి పొందిన ఆర్ఓఎఫ్ లబ్ధిదారులు, గృహ నిర్మాణ లబ్ధిదారులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు పొందిన లబ్ధిదారులు 44 మంది గిరిజనులు జన్‌మన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న సభ్యుల బస్సును ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డీఆర్‌డిఏ పిడి వి.మురళి సంయుక్తంగా గురువారం ఉదయం ఐటిడిఏ కార్యాలయం వద్ద జండా ఊపి బస్సును ప్రారంభించారు. ఏపీవో ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ పరిధిలో విడివికేలు నిర్వహిస్తున్న ఉత్పత్తులను స్టాల్ ప్రదర్శన చేస్తారని చెప్పారు. గిరిజన కళాకారులు థింసా నృత్యం, స్వయం సహాయక బృందం సభ్యులు కోలాటం ప్రదర్శన చేస్తారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏజెన్సీలో అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ పథకాలపై లబ్ధిదారులతో ముచ్చటిస్తారని పేర్కొన్నారు. వెలుగు సిబ్బంది అప్పారావు వివిధ సభ్యులు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 'సంక్షేమం అభివృద్ధి' కూటమి ప్రభుత్వ ధ్యేయం : జీసీసీ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్

కొయ్యూరు, నవంబర్ 14, ప్రభాతవార్త



సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని టిడిపి నేత, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ అన్నారు. మండలంలోని మూలపేట గ్రామంలో నిర్మించిన రచ్చబండను జెడ్పిటిసి వారా నూకరాజుతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు గ్రామాల్లో సిసి రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేసేందుకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరుగుతున్నాయని, గ్రామంలో ఏదైనా సమస్యలు ఉంటే తన వద్దకు తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎంవివి ప్రసాద్ హామీ ఇచ్చారు. స్థానిక సర్పంచ్ రావులవెంకటలక్ష్మి, దౌన్లోడ్ సర్పంచ్ పొట్టిక భవాని, పంచాయతీ సెక్రెటరీ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కిముడు శ్రీరాములు, టీడీపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవితకు పెద్దలు బాధ్యత వహించాలి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్

పాడేరు,నవంబర్14,ప్రభాతవార్త



పిల్లల భవితకు పెద్దలు బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ సూచించారు. బుధవారం బాలల దినోత్సవం సందర్భం గా స్థానిక శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ బాలికల పాటశాలలో నిర్వహించిన నెహ్రూ జన్మ దిన వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల హక్కుల గురించి ఆలోచన చేసి వారిని మంచి పౌరులుగా తీర్చి దిద్దాలన్న దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా పిల్లల పట్ల ప్రేమ కలిగి ఉండాలని, వారి భవితకు భాద్యత వహించాలని కోరారు. పిల్లలకు చదువుకునే హక్కుతో పాటు జీవించే హక్కు, మంచి పరిసరాలు, శుభ్రత కలిగి ఉండే హక్కు ఉంటాయన్నారు. వారి చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా మంచి వాతావరణం, జీవ వైవిధ్యం ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకంటే ఉపాధ్యాయుల తోనే ఎక్కువ కాలం గడుపుతారని, వారి భవితకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. వారిలో నాయకత్వ లక్షణాలు కల్పించాలని, వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలని సూచించారు. పిల్లలను ఒక ఆస్తిగా, ఒక వనరుగా గుర్తించి వారికి నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నతులుగా తీర్చి దిద్దాల న్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ ఉప సంచాలకులు కుమారి రజని మాట్లాడుతూ గిరి విద్యార్థుల పట్ల ప్రేమతో కలెక్టర్ వారికి బేస్ లైన్ పరీక్ష నిర్వహించి సి,డి గ్రేడుల వారికి ప్రత్యేక శిక్షణను ఇస్తున్నా రని, భవిష్యత్తులు వారు ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా మార్గదర్శి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని వాటిని సద్వినియోగం చేసులోవాలని కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు మాట్లా డుతూ పిల్లలలో మానసిక ఒత్తిడి పెరిగిందని, ఒత్తిడి లేని చదువుకు అవకాశం కల్పించాలని, ఒత్తిడులను ఎదుర్కొనే విధంగా వారిని తీర్చి దిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అదేవిధంగా విదార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించిన కలెక్టర్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిచారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన 104 ఉద్యోగులు

రాజవొమ్మంగి, నవంబరు 14, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో 104లో ఉద్యోగులుగా 16సంవత్సరాలుగా ప్రభుత్వ ఆధీనంలో పని చేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలంటూ రాజవొమ్మంగిలో గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని డి.ఇ.ఓ శ్రీనివాస్, శివకనకరాజు, ఇచ్చారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మమ్ములను వైసిపి ప్రభుత్వం అరబిందో యాజమాన్యమునకు అప్పగించిన నాలుగున్నర సంవత్సరకాలంలో డ్రైవర్, డి.ఈ.ఓ.లుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని అన్నారు. వెంటనే మా సమస్యలు పరిష్కారించాలని కోరుతూ అర్జీ డా.అంబేద్కర్ విగ్రహానికి ఇచ్చిన అర్జీలో పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల కంటే చాలా తక్కువ వేతనాలకు పనిచేస్తున్నామని, ప్రతి నెల వేతనాలు సక్రమంగా చెల్లించాలని, 2020 సం.తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డి.ఇ.ఓ.లకు ఉద్యోగ భద్రత కల్పించి జీఓ నెం. ఏడు ప్రకారం వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్లు పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు.

## 16న సర్వసభ సమావేశం

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త

ఈనెల 16న ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ బాగా ఈశ్వరి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. 16వ తారీఖున ఉదయం 11గంటల నుంచి సర్వసభ సమావేశం జరుగుతుందని అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులందరూ హాజరుకావాలని ఆయన తెలిపారు.

## ఆనందంగా సాగిన బాలల దినోత్సవం

రాజవొమ్మంగి, నవంబరు 14, ప్రభాతవార్త



సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం ఆనందంగా జరిగింది. మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి హెచ్.సుబ్రమణ్యేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పూలమాలలను వేశారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కబాడీ, ఖోఖో, చదరంగం, చిత్రలేఖనం, స్కిప్పింగ్, వకృత్వం పోటీల్లో విజేతలకు బహుమతులు ఉపాధ్యాయులు అందించి అభినందించారు. ప్రదానోపాధ్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. బాల్యం దేవుడు ఇచ్చిన గొప్పవరమని వెల్లడించారు. అనంతరం వివిధ సాంస్కృతిక నృత్యాలతో ఉల్లాసంగా ఉత్సాహంగా కార్యక్రమం కొనసాగింది. ఈకార్యక్రమంలో హెచ్.యం.పి.సుబ్రమణ్యేశ్వరి , వి.లక్ష్మీ బాయి, కె.ఆర్.శాంతిపాప, ఎం.సత్యవతి, డి.స్రవంతి, కె.గౌతమి దేవి, బి.ఫ్లారెన్సుమణి, బి.రాణి విక్టోరియా, సి.హెచ్.లావణ్య, కె.వరలక్ష్మి, కె.భవాని, ఎం.ఎస్.భాస్కరరావు, సి.హెచ్.నాగదేవి, కె నూకరాజు, పి.రాజ్యలక్ష్మి, అటెండర్ లక్ష్మి, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డివి గోపాలకృష్ణ, పాఠశాల ఛైర్మన్ ఎం శ్రీనివాస్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చప్పా సత్యన్నారాయణ మూర్తి, సత్యంబాబు, కొండబాబు, పాల్ బాబు, నాగేశ్వరరావు, పోసిబాబు, వెంకటరమణ అప్పారావు, వరలక్ష్మి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం.. తనయుని సేవాకార్యం..!

### విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, విజేతలకు బహుమతులు

కొయ్యూరు, నవంబర్ 14, ప్రభాతవార్త



తండ్రి జ్ఞాపకార్థం ఓ తనయుడి సేవా కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. బాలల దినోత్సవ సందర్భంగా మండలంలోని బాలారం గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తన తండ్రిగారైన కీర్తిశేషులు వెంపాటి చిన్న కొండయ్య జ్ఞాపకార్థం తనయుడు వేంపాటి తలుపులు వ్యాసరచన పోటీల నిర్వహించి, విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థులకు మెమొంటోలను అందించారు. అలాగే పాత బాలారం ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు, మరియు రొబ్బసింగి ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందించారు. అలాగే బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ జీవిత ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ నాయకులు అందరి జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ భావిభారత పౌరులుగా ఎదగాలని ఆశీర్వదించారు. పిఆర్ టియు మండల ప్రెసిడెంట్ వెంపటి తలుపులు, జనరల్ సెక్రెటరీ పంతులుబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.కన్నారావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బంధవీధిలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభం

గూడెంకొత్తవీధి, నవంబర్ 14, ప్రభాతవార్త



మండలంలో పెదవలస పంచాయతీ బంధ వీధి గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంజూరైన వాటర్ ట్యాంకు శంకు స్థాపన పనులను సర్పంచ్ కృష్ణవంశీ ప్రారంభించారు. నిర్మాణం పూర్తయిన వెంటనే ఇం టింటికి కులాయిలు ఏర్పాటు చేస్తామని అవసరమైన మోతాదులోనే నీటిని వినియోగించి త్రాగునీటి సమస్య లేకుండా జాగ్రత్తపడాలని సర్పంచ్ గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో చాలా ఏళ్లుగా నీటి ఎద్దడి ఉందని సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధుల చొరవతో త్రాగునీటి సమస్య పరిష్కారం కావడం సంతోషమని గ్రామస్తులు అభినందించారు. వైస్ ఎంపీపీ ఆనంద్, వైసీపీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం..!

కొయ్యూరు, నవంబర్ 14, ప్రభాతవార్త



పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ నిండు గర్భిణీని ప్రసవం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం జరిగి, తల్లి బిడ్డ క్షేమంగా ఉన్న అరుదైన సంఘటన ఇది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బూదరాళ్ల పంచాయతీ, వంతమర్రి గ్రామానికి చెందిన వంతల రాధా(39)కు బుధవారం అర్ధరాత్రి అకస్మాత్తుగా పురిటి నొప్పులతో రావటంతో రాజవొమ్మంగి 108 నేరుగా వారి వద్దకు చేరుకొని స్థానిక రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య గ్రాంద్రానికి తరలించారు. అయితే రాజేంద్రపాలెం హాస్పిటల్‌లో సుఖ ప్రసాదం జరిగే పరిస్థితి లేదని గుర్తించిన స్టాఫ్ నర్స్ వెంటనే అదే 108 వాహనంలో నర్సీపట్నం ఏరియా హాస్పిటల్‌కి రిఫర్ చెయ్యగా మార్గం మధ్యలో పురిటినెప్పులు ఎక్కువ కావటంతో 4వ కాన్పుగా పండంటీ ఆడబిడ్డకి వంతల రాధ జన్మనిచ్చింది. 108లో ఈఎంటి ఎ.అశోక్ కుమార్, పైలట్ ఎంఎం రాజు, ఆశ వర్కర్ ఉన్నారు.

## పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే వరకు అభివృద్ధిని కొనసాగించాలి : సీపీఎం

వి.ఆర్.పురం, నవంబర్ 14, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ పూర్తయ్యే వరకు, ముంపు గ్రామాల్లో యధావిధిగా అభివృద్ధి పనులు కొనసాగించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు, ఈ నెల 8వ తేది నుండి సిపిఎం నిర్వహించిన ప్రజాపోరు, గురువారం తహశీల్దార్ కార్యాయం ఎదుట ధర్నా కార్యక్రమంతో ముగిసింది. ఆందోళనకారులు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయాలని చూస్తున్న విద్యుత్ స్మార్ట్ మీటర్ల విదానాన్ని రద్దు చేసుకోవాలని, పెరిగిన నిత్యావసర ధరలను తగ్గించాలని, పోలవరం నిర్వాసితులకు ఆర్.అండ్.ఆర్ ప్యాకేజి, పునరావాసం కల్పించాలని నినాదాలు చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ రవ్వా రామయ్యకు అందచేశారు. ధర్నాను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు, పులి సంతోష్ కుమార్‌లు మాట్లాడారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన గ్రామాల్లో మాత్రం అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అనే చందంగా తయారైందని ఆరోపించారు. ఇక రహదారుల దుస్థితి ప్రత్యేకంగా చెప్పనక్కరలేని విధంగా ఉందన్నారు. మండలంలోని అనేక గ్రామాలు నేడు కనీసం ఆటోల రాకపోకలకు నోచుకోలేక పోతున్నాయన్నారు. అస్త వ్యస్తమైన రహదారుల కారణంగా, మారుమూల గ్రామాల్లోని ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందే పరిస్థితి లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం గ్రామాల్లోని రహదారుల నిర్మాణాలకు నిధులు విడుదల చేయాలన్నారు. ఏజెన్సీ డీఎస్సీ వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న తునికాకు బోనస్ చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కారం.లక్ష్మి, పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి.లక్ష్మి, సిపిఎం నాయకులు పంకు సత్తిబాబు, కారం సుందరయ్య, వడ్లాది రమేష్, సోడి మల్లయ్య, కుంజా నాగిరెడ్డి, పొడియం శ్రీరామమూర్తి, కమ్మచిచ్చు సత్యనారయణ, వేటగాని సూరి, నాగరాజు, కాంతారావు, సీహెచ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




## 108 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### -ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాలలో వినతిపత్రాలు అందజేసిన 108 సిబ్బంది

ముంచంగిపుట్టు, నవంబర్ 14, ప్రభాతవార్త



అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రికి తరలించే తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, తమకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని ముంచంగిపుట్టు 108 సిబ్బంది ఆదినారాయణ, లక్ష్మణ్, రాము, రమణబాబులు కోరారు. 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం స్థానిక 108 ఉద్యోగులు ముంచంగిపుట్టు ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల్లో ఈవోపీఆర్ డి.చిన్నన్న, ఆర్ఐ భూపతి పడాల్‌లను కార్యాలయాల్లో కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. 108 నిర్వహణ ప్రభుత్వమే నేరుగా చేపట్టి చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వేతనాలు పెంచాలన్నారు. ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన ఇంక్రిమెంట్ గత నాలుగు సంవత్సరాలుగా ఇవ్వలేదని ప్రస్తుతం పని చేస్తున్న 12 గంటల విధానాన్ని రద్దుచేసి 8 గంటల విధానం అమలు చేయాలన్నారు. 108 సిబ్బందికి ట్రాన్స్ఫర్లు సిబ్బంది ఆకస్మిక మరణాలకు 20 లక్షల బీమా కల్పించాలని 108 ఉద్యోగులకు అందించే పిఎఫ్ ను ఉద్యోగుల దగ్గర నుండి యాజమాన్యం కొరత విధిస్తుందని యాజమాన్యం నుండి వసూలు చేసి తమకు ఇవ్వాలన్నారు. తెలంగాణ గవర్నమెంట్ లో ఇచ్చిన విధంగా ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలకు వెయిటేజ్ ఇవ్వాలని, తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈనెల 25వ తేదీ నుండి ప్రత్యక్ష సమ్మెకు దిగుతామని వినతి పత్రంలో పేర్కొన్నారు.

### పిఎం జన్‌మన్ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు

## ఉచిత ఇసుక ఇవ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ధర్నా

ముంచంగిపుట్టు,నవంబర్ 14, ప్రభాతవార్త



పీఎం జన్ మన్ ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, ఉచితంగా ఇసుక ఇవ్వాలిని కోరుతూ గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎంఎం శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం మండల కార్యదర్శి సర్పంచ్ కొర్రా త్రినాధ్, వైస్ ఎంపీపీ పి.సత్యనారాయణ మాట్లాడుతూ పీఎం జన్‌మన్ ద్వారా మంజూరు అయిన ఇల్లులకు రూ.5 లక్షలు చొప్పున ఇవ్వాలనీ, ఉచితంగా ఇసుక ఇవ్వాలనీ, గతంలో మంజూరు అయిన ఎన్టీఆర్, పీఎం యోజన ఇల్లులకు కూడా ప్రస్తుతం ఉన్న ధరలకు అనుగుణంగా రూ.5 లక్షలు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. అలాగే అర్హత ఉన్న నాన్ పివిటిజీలకు ఇల్లులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. బిల్లులు పేరుతో రాజకీయ బ్రోకర్ వ్యవస్థ రద్దు చేయాలనీ ఇది మరల పునరావృతం అయితే పోలీసు స్టేషన్లో పిర్యాదు చేస్తామని హెచ్చరించారు, సిపిఎం నాయకులు పి.భీమరాజు మాట్లాడుతూ తుపాను బాధితులకు న్యాయం చేయాలని, కాఫీ రైతులకు బకాయి సొమ్ము చెల్లించాలనీ, విద్యుత్ ట్రూ అప్ చార్జీలు ప్రభుత్వమే భరించాలనీ డిమాండ్ చేశారు. సీనియర్ నేత ఎం.నర్సింగ్ పడాల్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఒక్క ఇల్లు ఇవ్వకుండా ప్రజలకు మోసం చేసింది, రోడ్లు డ్రైనేజీ, మంచి నీరు సమస్య పరిష్కారం కోసం భవిష్యత్తులో చేసే ఉద్యమాన్ని ప్రజలు పాల్గొనీ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు కె.నర్సయ్య, వి.లైకొన్, కె.శంకర్, జి.నారాయణ, పి.రామదాసు, టి.గోపాల్, సభ్యులు డోమ్రు, వి.గణపతి, వి.నీలకంఠం, హరి, మల్లేష్, నారాయణ, లబ్ధిదారులకు పాల్గొన్నారు.

### వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఫీల్డ్ సిబ్బందికి

## ఎఫ్ఆర్ఎస్ నుంచి మినహాయింపు ఇవ్వండి

పాడేరు,నవంబర్14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేస్తున్న శాఖలోని క్షేత్రస్థాయి సిబ్బంది సీఐటీయూ ఆధ్వర్యంలో ఎఫ్ఆర్ఎస్ నుండి మినహాయింపు ఇవ్వాలని మోదకొండమ్మ గుడి ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సుమారు 500 మంది అన్ని కేడర్ల క్షేత్రస్థాయి ఉద్యోగస్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కి యూనియన్ నాయకులు శెట్టి నాగరాజు, మాధవి లత సమస్యలు వివరిస్తూ క్షేత్రస్థాయి వైద్య ఆరోగ్య ఉద్యోగులు అనేక సమస్యలతో బాధపడుతున్నామనీ. ఇదివరకే ఈ సమస్యలను తమరి దృష్టికి తీసుకురావడం జరిగింది. కానీ నేటికీ అవి పరిష్కారం కాలేదు. ముఖ్యంగా ఎఫ్ఆర్ఎస్ అనేది ఫీల్డ్ సిబ్బందికి ఉండడం మూలంగా గిరిజన ప్రాంతంలోనీ వాతావరణ పరిస్థితులు, కొండలు, రోడ్డు సౌకర్యం లేని మారుమూల గ్రామాలకు సరైన సిగ్నల్ వ్యవస్థ లేకపోవడం, ప్రతిరోజు మూడు దఫాలుగా ఎఫ్ఆర్ఎస్ వేయడం, ఎఫ్ఆర్ఎస్ వేసే స్థలానికి గ్రామాలకు మధ్య దూరం ఎక్కువగా ఉండడం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. అక్టోబర్ నెలలో సుమారుగా 70 మంది ఎన్ఆర్‌హెచ్‌ఎం ఉద్యోగస్తులకు 22 వేల జీతం రావాల్సిఉండగా కేవలం రూ.600 జీతం మాత్రమే వచ్చింది. కావున ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా జీతాలు చెల్లించే విధానాన్ని నిలుపుదల చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్ నుండి ఫీల్డ్ సిబ్బందికి మినహాయింపు ఇవ్వాలని, లేదా ఎఫ్ఆర్ఎస్ స్థానంలో వేరే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని కోరారు. సచివాలయ హెల్త్ సెక్రటరీలు సచివాలయంలోనే ఎఫ్అర్ఎస్ వేయడం కాకుండా విధుల్లో ఉండే గ్రామాల్లో వేసెలా ఆవకాసం కల్పించాలని కోరుతున్నాము. ఇటీవలే రెగ్యులర్ అయిన ఉద్యోగుల ఎస్.ఆర్‌లు కొద్దిమంది యుడిసి లు నేటికీ రాయలేదని వాటిని వెంటనే రాసేలాగా చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు 100% గ్రాఫ్ శాలరీ చెల్లించేలాగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని. సచివాలయ హెల్త్ సెక్రటరీ సీనియారిటీ లిస్టు తయారీలో జరిగిన తప్పిదాలను సవరించి, వెయిటేజ్ కలపాలనీ . అర్హులైన ఏఎన్ఎంలకు హెచ్.వి ప్రమోషన్ కల్పించాలి, 2021 సంవత్సరం నుండి రావలసిన సరెండర్ లీవ్స్, ఎఫ్‌టిఏ, ఏవిడి, ఆర్‌సి హెచ్ ట్రాకింగ్ అమౌంట్ మంజూరు చేయాలనీ. సచివాలయం హెల్త్ సెక్రటరీలకు వైద్యశాఖ విధులు తప్ప వేరే విధులు చేయారాదని ఉత్తర్వులు ఇచ్చిన అమలు చేయడం లేదు అమలు జరిగే లాగా చూడాలనీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఉద్యోగస్తుల యొక్క సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపిస్తున్నారు, శాఖలో జరుగుతున్న డిప్యూటేషన్‌లో నిజమైన బాధితులకు న్యాయం జరగడం లేదు, ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారు కావున తక్షణమే పరిష్కారం చేయాలని, ఉద్యోగస్తులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. సిఐటియు అల్లూరు జిల్లా కార్య దర్శి ఉమా మహేష్, సుందర్ రావు, కంబిడి లక్ష్మణరావు, సీనియర్ ఏనేమ్స్ సింహాచలం, పుష్పవతి సచివాలయ హెల్త్ సెక్రటరీ యూనియన్ అధ్యక్షులు ఎంవీవీఎస్ కుమారి, తులబోతి, బాలయ్య పాల్గొన్నారు.

## శ్రీ ఆదిత్య కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఎటపాక, నవంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని తోటపల్లి గ్రామంలో బాలల దినోత్సవ సందర్భంగా నేడు ఆదిత్య స్కూల్ యందు పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు చేయడం జరిగింది పిల్లల్లో ఉన్న సామాజిక విలువలను వెలికితీయడం కోసం పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. అదేవిధంగా ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ వెంకట్ మాట్లాడుతూ ఈరోజు మన భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మనమందరం బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈయన ఒక ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు ప్రముఖ రాజకీయ నాయకుడు అతను భారతదేశంలోని పిల్లలతో చాలా సన్నిహితంగా ఉండేవాడు అందుకే పిల్లలు కూడా ఆయన ఇష్టపడి చాచా నెహ్రూ అని పిలిచేవారు జవహర్లాల్ నెహ్రూ పిల్లలకు కులం మతం సాంస్కృతిక తేడా లేకుండా ఆర్థిక నేపథ్యంలో సంబంధం లేకుండా అభిమానించారు. పిల్లల లోనే దేశ భవిష్యత్తు ఉందని అందుకే వారిని బాగా తీర్చిదిద్దాలని వారినీ బాగా చదివించాలని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా నేటి బాలలే రేపటి పౌరులని తెలియజేశారు. పిల్లల పట్ల ఆయన చూపిన ప్రేమ ప్రత్యేక చొరవ కాబట్టి మన ఈరోజు ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని కొనియాడారు పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వారి నైపుణ్యానికి వారికి ఆటల పోటీలతో పాటు గెలుపొందిన ప్రతి విద్యార్థినికి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం చైతన్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేశారు.

## అంబులెన్సులు రోగులను మాత్రమే చేరవేయాలి

### ఆసుపత్రులలో అంబులెన్స్ ఫిర్యాదులకు నంబర్లు ప్రకటించాలి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,నవంబర్14, ప్రభాతవార్త



అంబులెన్సులు రోగులను మాత్రమే చేరవేయాలని, ఇతరత్రా మందులకు, స్టేషనరీ, ఎక్విప్మెంట్లు సరఫరాకు వినియోగించరాదని అందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లాలోని ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు, ఆసుపత్రుల అధికారులతో జిల్లాలోని అంబులెన్సుల, ఫీడర్ అంబులెన్సుల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ, అంబులెన్సుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐటిడిఎల ఆధ్వర్యంలో 70 అంబులెన్సులు, 69 ఫీడర్ అమ్బుల్సేన్సులు, వైద్య శాఖ ఆధ్వర్యంలో 108 అంబులెన్సులు 28 ఉన్నప్పటికీ సకాలంలో సేవలు అందకపోవటంపై ఆరా తీసారు. కొన్ని వాహనాలకు డ్రైవర్లు లేకపోవటం, ఆయిల్ కు సరిపడా బడ్జెట్ లేకపోవటం తదితర కారణాలను గుర్తించిన కలెక్టర్ ముందుగా రహదారి సౌకర్యాలు లేని గ్రామాలను గుర్తించి ఫీడర్ అంబులెన్స్ ద్వారా రోగులను ముందుగానే అందుబాటులో ఉన్న అంబులెన్స్ వద్దకు చేరవేయాలని, వాహనాలు ప్రయాణానికి అనుకూలతలను గుర్తించాలని, ఎన్ హెచ్ ఎం ద్వారా ఒక్కొక్క వాహనానికి అందిస్తున్న రూ.45 వేలు సరిపోనందున మరో రూ.15వేలు మంజూరుకు ప్రతిపాదించాలని ఆదేశించారు. ప్రతి వాహనం ప్రతి రోజూ కనీసం నలుగురు రోగులను చేరవేసేల చూడాలని, సకాలంలో సేవలందించడానికి ముందుకు రావాలని ఆదేశించారు, అదేవిధంగా రోగులను తరలించే సందర్భంలో అంబులెన్స్లో ఆక్షిజన్తో పాటు టెక్నికల్ సిబ్బంది అందుబాటులో ఉండే అంబులెన్సులో మాత్రమే తరలించాలని ఆదేశించారు. మృత దేహాలను తరలించేందుకు మహాప్రస్థానం వాహనాల సరఫరాకు ప్రతిపాదిన్చాలన్నారు. అంబులెన్సుల సేవలకు సంబంధించి తనకు, ప్రాజెక్ట్ అధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయని, అన్ని ఆసుపత్రులలో అంబులెన్సులపై ఫిర్యాదులకు ఫోన్ నంబర్లు ప్రకటించాలని, ఇక నుండి కలెక్టర్, పిఒలకు ఫోన్లు వస్తే సహించేది లేదని, సంబంధిత ఆర్ఎంఓలు భాద్యత వహించి అంబులెన్సు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో కలెక్టరేట్ నుండి డిఎంహెచ్ఓ డా. జమాల్ బాషా, ఐటిడిఎ ఎ.ఓ హేమలత, 108,104, ఫీడర్ అంబులెన్సుల ప్రతినిధులు, మండలాల నుండి ఐటిడిఎ ప్రాజెక్ట అధికారులు కట్టా సింహాచలం, అపూర్వ భరత్, డిసిహెచ్ఎస్ డా. కృష్ణారావు, అదనపు డిఎంహెచ్ఓలు, మెడికల్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## డిఏవి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

మోతుగూడెం, నవంబరు 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం డిఏవి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మల్లెల రఘురాం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ వాసు దేవరావు సూపర్డెంట్ ఆఫ్ ఇంజినీర్ చిన్న కామేశ్వర రావు ప్లాంట్ మేనేజర్ భీమవరపు బాలకృష్ణ పాల్గొన్నారు. అనంతరం వీరు మాట్లాడుతూ చాచా నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయనకు చిన్నపిల్లలు అంటే చాలా ఇష్టమని నేటి బాలలే రేపటి పౌరులు కావున పిల్లలందరూ మంచిగా చదువుకోవాలని చెప్పారు అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ రకాలపోటీలో గెలుపొంది వారికి బహుమతులు అందజేశారు. చిన్నపిల్లల ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో పాల్గొన్నారు వీరికి బహుమతులు అందజేశారు.

## ఆ రోడ్డు మార్గం.. నరకానికి ద్వారం..!

కొయ్యూరు, నవంబర్14, ప్రభాతవార్త



అసంపూర్ణంగా నిర్మించిన రోడ్లను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలు ఇస్తూనే ఉన్నప్పటికీ కలెక్టర్ మాటలను సైతం అధికారులు కాంట్రాక్టర్లు బేఖాతరు చేస్తున్నారని ఉసిరికపాడు గ్రామ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలం లోని డౌనూరు పంచాయతీ, ఉసిరికపాడు గ్రామంలో రూ.కోటి రెండు లక్షల నిధులతో గ్రావెల్ రోడ్డు శాంక్షన్ అయ్యింది. కాంట్రాక్టర్ మట్టిరోడ్డు చేసి పెద్ద బండ రాళ్ళను బ్లాస్టింగ్ చేయకుండా, గ్రావెల్ పోయకుండా, కల్వర్టులు నిర్మించకుండా, డ్రైనేజీ తీయకుండా బిల్లును మార్చేసారని ఉసిరికపాడు గిరిజనులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులను అడిగితే కాంట్రాక్టర్ బిల్లు మార్చేసారని చెబుతున్నారన్నారు.గ్రావెల్ రోడ్ భారీ గుంత గుంతలు, గొయ్యి గొయ్యిలుగా ఏర్పడి అధ్వానంగా, నరకప్రాయంగా తయారయిందన్నారు. అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గాని ఎవరు వెళ్లలేని రీతిలో రోడ్డు అధ్వానంగా తయారయిందన్నారు. పీఎం జన్మన్ హౌసింగ్స్ శాంక్షన్ అయ్యాయి కానీ మెటీరియల్ వెళ్లని పరిస్థితి ఉందన్నారు. గర్భిణి స్త్రీలను డోలి మోత సహాయంతో 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న డౌనూరు పీహెచ్సీకి తీసుకొని వెళ్ళాలని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు వారపు సంతకు తీసుకువెళ్లి అమ్మాలన్న, నిత్యవసర సరుకులు, ఇతర సామాగ్రిని కొనుగోలు చేసి తేవాలన్న రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక గ్రామస్తులైన పి.రాజబాబు, జి.నాగేశ్వరరావు, జి.సింహాచలం, పి.సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో భారీ వర్షాల కారణంగా రోడ్డు భారీ గుంతలుగా, గొయ్యిలుగా కొట్టుకుపోయిందని, మూడు సంవత్సరాలుగా తాము మరమ్మత్తులు చేస్తూనే ఉన్నామన్నారు. తమ గ్రామాన్ని పట్టించుకునే నాథుడే లేడని, అధికారులు, ప్రజా ప్రతినిధులకు అనేకసార్లు తీసుకెళ్ళిన ఫలితం లేదన్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి లేదంటే కలెక్టర్ కార్యాలయంలో నిరసనలు, ధర్నాలు నిర్వహిస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

పాడేరు,నవంబర్14, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ శాఖ మరియు ఐక్యూ ఏసీ వారి ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.వనుమువిట్టబ్బాయి ప్రారంభించారు. దీనిలో భాగంగా ముందుగా గ్రంథాలయ పితామహుడు శ్రీ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు ర్పించారు. ప్రిన్సిపాల్ డా.విట్టబ్బాయి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాన్ని చక్కగా వినియోగించుకోవాలని మొబైల్ ఫోన్స్కు దూరంగా ఉండాలని ఖాళీ సమయాన్ని గ్రంథాలయంలో విజ్ఞానాన్ని పెంచుకోవడానికి ఉపయోగించాలని కోరారు. గ్రంథాలయ శాఖ ఇన్చార్జ్ జాకీరామ్ మాట్లాడుతూ ఈ వారం రోజులు పాటు గ్రంథాలయములో నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో విద్యార్థులు హాజరుకావాలని గ్రంథాలయమును చక్కగా వినియోగించుకోవాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.వి.రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పుస్తకాలు చదవడం గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకోవాలని ఫైనల్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులు ఉన్నతమైన చదువులకు వెళ్లడానికి గ్రంథాలు ఎంతగానో ఉపయోగపడుతుందని, కెరియర్కు మెరుగు పరచుకోవడానికి వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టివిఎన్ రమేష్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి. గణేష్, జి. దామోదర్ రావు జి భాస్కరరావు జి.గౌరీ శంకరరావు, బి.మణికుమార్ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయితీలు అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

రాజవొమ్మంగి, నవంబరు 14, ప్రభాతవార్త



పంచాయితీల్లో గల అన్ని గ్రామాల అభివృద్ధికి కీలకమైన ప్రణాళిక 2025-26 సం. తయారీకి ప్రజలు, అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు కోరారు. గురువారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, మహిళా సంఘ సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు గ్రామ పంచాయితీ డెవలప్ మెంట్ ప్లాన్, బ్లాక్ పంచాయితీ డెవలప్ మెంట్ ప్లాన్పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయితీల్లో గల గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడే పనులను గుర్తించి వాటితో సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా మెరుగైన జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ప్రణాళికలు కీలకమని ఇన్చార్జ్ ఇ.ఓ.పి.ఆర్.డి కోటేశ్వరరావు, టి.ఒ.టి బాలురెడ్డి, వెంకటగోవింద్, మనోహర్ శిక్షణలో వివరించారు. ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ.ఓ.బండి దేవ కృపారత్నరాజు, ఏ.పి.ఓ.సురేష్కుమార్, ఏ.పి. ఎం.రామారావు, సి.డి.పి.ఓ ఎల్.దేవమణి, సూపర్ వైజర్ అరుణలత, నాగజ్యోత్స్న, అమ్మి రాజు, ఉమ్మాజీ, లాగరాయి డా.నాగార్జున, పంచాయితీ కార్యదర్శులు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, కిషోర్, వంశీ, శిరీష, బాలురెడ్డి, నాగూర్ వల్లి, రాంబాబు, శ్రీనివాస్, రాంబాబు, హేమశ్రీ, కృష్ణమూర్తి, మండల మహిళా సమైఖ్య లీడర్లు పప్పుల బాలమ్మ, దేవి, కోసూరి లక్ష్మి, మహిళలు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నేడు ఎంప్లాయిస్ కోసం ప్రత్యేక గ్రీవెన్స్ యధావిధిగా మీకోసం: జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,నవంబర్14, ప్రభాతవార్త

ఈనెల 15వ తేదీ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఎంప్లాయిస్ కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.దినేష్కుమార్ తెలిపారు. ఇదివరకు ప్రకటించిన విధంగా మూడవ శుక్రవారం కనుక ఈ ఎంప్లాయిస్ గ్రీవెన్స్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది అధికారులు ఈ గ్రీవెన్స్లో పాల్గొని వారి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. అదేవిధంగా, ఐటిడిఎ సమావేశమందిరంలో యధావిధిగా "మీకోసం"ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. ఆరోజు ఉదయం యధావిధిగా మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు దారులు పాల్గొని ఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు.

## కృష్ణాదేవి పేట పీహెచ్సీలో మధుమేహ వ్యాధిగ్రస్తుల దినోత్సవం

గొలుగొండ, నవంబర్ 14, ప్రభాతవార్త



మధుమేహ వ్యాధిగ్రస్తుల దినోత్సవం కృష్ణాదేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు హరిప్రవీణ్, గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. మధుమేహం(షుగర్) వ్యాధిగ్రస్తులు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారని రోజురోజుకు ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. నియంత్రణ, నివారణ ప్రతి మనిషి చేతిలోనే ఉందని నిత్యజీవితంలో నడక ఎంతో ఆరోగ్యమని, ప్రతి ఒక్కరూ నిలకడగా ఉండకుండా నిత్యకృత్యంలో మగ్గం అవ్వాలన్నారు. వ్యాధిగ్రస్తులు ఆరోగ్య సూత్రాలు పాటించి ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

రంపచోడవరం, నవంబర్ 14, ప్రభాతవార్త



రంపచోడవరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రంపచోడవరం ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి పాల్గొన్నారు. మొదటగా డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి, పాఠశాల హెచ్ఎం దూడ ప్రేమ కుమార్ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి మాట్లాడుతూ చాచా నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయనకు చిన్నపిల్లలు అంటే చాలా ఇష్టమని నేటి బాలలే రేపటి పౌరులు కావున పిల్లలందరూ మంచిగా చదువుకోవాలని చెప్పారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం. దూడ ప్రేమ్ కుమార్, వార్డెన్ వెంకన్న దొర, పి బుల్లయ్య, బంధం రాంబాబు, పచ్చుకురి అర్జునుడు, కడబాల రాంబాబు, శివకుమార్, చైతన్య, సత్యవేణి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెలోకి 108 సిబ్బంది

డుంబ్రిగుడరూరల్, నవంబర్ 14ప్రభాతవార్త



108 అంబులెన్స్ సేవలను చేపడుతున్న సిబ్బంది డిమాండ్లను నెరవేర్చకపోతే సమ్మెలోకి దిగుతామంటూ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక మండలంలోని డుంబ్రిగుడ, కిల్లోగుడ పీహెచ్సీల పరిధిలోని పని చేస్తున్న 108సిబ్బంది సమస్యలు పరిష్కారించాలని కోరుతూ తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీఓ ప్రేమ్సాగర్కు వినతి పత్రాన్ని అందజేశారు. 108 సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఈనెల 11న ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందించడం జరిగిందని సిబ్బంది తెలిపారు. 108ని ప్రభుత్వమే నిర్వాహణ బాధ్యత తీసుకోవాలన్నారు. వేతన స్లాట్స్ను అప్డేట్ చేసి వేతనాలు పెంచాలని, అరబిందో యాజమాన్యం ద్వారా ఇంక్రిమెంట్స్, ఈఎల్లు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, 12గంటల పని విధానాన్ని రద్దు చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## ఉపాధ్యాయినికి ఘన సన్మానం

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 14ప్రభాతవార్త



మండల కేంద్రం కస్తుర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయినిగా పని చేస్తూ సమాజ సేవల్లో భాగస్వాములవుతూ జాతీయ సేవారత్న పురష్కారాన్ని పొందిన ఆమెకు ఆ పాఠశాల ప్రత్యేక అధికారిణి భవాని నేతృత్వాన ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా ఉంటూ మన్యంలో సమాజ సేవలపై గుర్తింపుతో ఆమె సేవలను గుర్తించి జాతీయ సేవారత్న అవార్డు తీసుకోవడం అభినందనీయమని ఉపాధ్యాయులు కొనియడారు.

## సెల్లూమ్ పుట్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ముంచంగిపుట్టు, నవంబర్ 14 ప్రభాతవార్త



చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ముంచింగి పుట్ మండలం జర్రెల పంచాయితీ సెల్లుమ్ పుట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక సర్పంచ్ శ్రీమతి నాయకం భాగ్యవతి ముఖ్యఅతిథిగా, సెల్లుంపుట్ పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ పాంగి భీమరాజు గౌరవ అతిథిగా, మండల విద్యాశాఖ నుండి సిఆర్పి ఎస్.గౌరీ శంకర్ విశిష్ట అతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభా పాటవాలు, ప్రసంగాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థులు సభ అధ్యంతం అతిథులను వేదిక మీదకు పిలిచే దగ్గర నుంచి యాంకరింగ్ వరకు విద్యార్థులే చేయడం చాలా ఆనందంగా ఉందని, జర్రెల పంచాయితీలో ఈ పాఠశాలను నెంబర్ వన్గా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని, భవిష్యత్తులో పాఠశాలకు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలని కల్పించడానికి తన వంతుగా కృషి చేస్తానని, విద్యార్థిని విద్యార్థులు మంచి నైపుణ్యాలని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గౌరవ అతిథి ఎస్ఎంసి చైర్మన్ పాంగి. భీమరాజు మాట్లాడుతూ నెహ్రూ గొప్పతనాన్ని, పిల్లల పట్ల భారతీయ విద్య పట్ల ఆయనకున్న దార్శనికతను చక్కటి కథ ద్వారా తెలియజేశారు. విశిష్ట అతిథి సిఆర్పి సొలగం గౌరీ శంకర్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభ పాఠవాలను ప్రశంసించారు. అదేవిధంగా సెల్లుంపుట్ పాఠశాల ఉపాధ్యాయులు మ్నేశ్యా. ధర్మారావు, రెయ్యల కామేష్ కొంతేరి మోహన్ విద్యార్థిని విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ చక్కటి సందేశాలను అందించారు. అనంతరం 2,3,4,5 తరగతుల విద్యార్థినీ విద్యార్థులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ జీవిత చరిత్రను తెలుగు ఇంగ్లీషులో ప్రసంగించి మన్ననలను అందుకున్నారు .నెహ్రూ గురించిన పాటలు డ్యాన్సులతో విద్యార్థిని విద్యార్థులు ఎంతగానో ప్రతిభ ప్రదర్శించి సర్పంచ్, చైర్మన్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మ్నేశ్యా ధర్మారావు, ఉపాధ్యాయులు రెయ్యల కామేష్, కొంతేరి మోహన్ వైసిపి నాయకులు నాయకం సురేష్, ఎస్ఎంసి చైర్మన్ పాంగి భీమరాజు, ఎస్ఎంసి సభ్యులు కాంతమ్మ దోనమ్మ బుల్లెమ్మ, బి. పూర్ణారావు పార్వతి, రుకున తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో అన్న సమారాధన

కొయ్యూరు, నవంబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని నడింపాలెం పంచాయితీ, నడిం పాలెం, శరభన్నపాలెం దారిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ఎర్రగొండమ్మ తల్లి ఆలయంలో గురువారం ఎర్ర మాంబ ఆటో యూనియన్ సభ్యులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కులు చెల్లించుకొని అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంత గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## గోల్డ్ మెడల్స్ సాధించిన గిరిజన విద్యార్థులు

రంపచోడవరం, నవంబర్ 14, ప్రభాతవార్త



ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లో కూడా నైపుణ్యాన్ని పెంచే విధంగా తగుచర్యలు తీసుకోవడం జరుగుతుం దని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటిడిఎ కార్యాల యంలో ప్రాజెక్టు అధికారి వారిని బందపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఐదుగురు గిరిజన బాలురు జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా ప్రాజెక్ట్ అధికారి వారిని విద్యార్థులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈనెల ఎనిమిదో తారీకు నుండి పదో తారీకు వరకు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి అల్లూరి సీతారామరాజు జిల్లా బందపల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలురు పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ఆటల పోటీల్లో పాల్గొని 12 గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్ తీసుకువచ్చి ఏజెన్సీ ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావడం జరిగిందని ఆయన అన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన విజేతలు అయినటువంటి కె. సర్విన్ బాబు దొర, కె లోకేష్ దొర, కె.కళ్యాణ రావు, సిహెచ్. వరుణ్ తేజ, కె.దినేష్ కుమార్ ఈ ఐదుగురు విద్యార్థుల ప్రాజెక్ట్ అధికారి అభినందనలు తెలిపారు. ఈ ఐదుగురు విద్యార్థులలో ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయిలో ఢిల్లీ, మహారాష్ట్రలో ఆటల పోటీలలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ తరఫున సిహెచ్ కళ్యాణ్ రావు, కే. సర్విన్ బాబు దొర, కె.కె లోకేష్ ద్వారా ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల తరఫున పాల్గొని గోల్డ్ మెడల్లు సాధించడం జరిగింది. ఈ గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులందరికీ క్రీడల్లో ఇంకా నైపుణ్యం పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచే విధంగా అన్ని ఆశ్రమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడల్లో దృష్టి పెట్టే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని అన్ని ఆశ్రమ పాఠశాలలో పిఇటిలు, పీడీలు విద్యార్థులకు ఈ క్రీడల్లో మక్కువ ఉన్నదో వెలికి తీసే విధంగా తగుచర్యలు తీసుకొని క్రీడలకు ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ తరఫున జాతీయస్థాయిలో గిరిజన విద్యార్థులు పాల్గొని విధంగా ఐటీడీఏ ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బందపల్లి ప్రధానోపాధ్యాయులు యం. శ్రీరాములు, పిడి కె. తిరుపతిరావు, యం. కరుణ విలాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు : దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, నవంబర్ 14, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పేట మాలి పుట్టు ప్రభుత్వ పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి కార్యక్రమంలో దారెలా సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి పాల్గొనగా చిన్నారులు పూల బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి చిన్నారులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నెహ్రు స్మృతికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ 1889 నవంబర్ 14న ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో జన్మించిన నెహ్రూ భారత స్వతంత్ర సముపార్జనలో కీలకపాత్ర వహించారని చిన్నారులను అమితంగా ఇష్టపడే నెహ్రూ పుట్టినరోజును జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నా మన్నారు అలాగే నెహ్రూ ప్రపంచ శాంతి కోసం అంతర్జాతీయ సంస్థల్లో మన భారతదేశం పాత్రను తెలియజేస్తూ అనేక కార్యక్రమాల్లో ముందంజలో ఉంటూ ప్రజాస్వామ్య సిద్ధాంతాలను కాపాడారని అది మనకు ఎంతో గర్వకారణమని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయుడు, టీడీపీ నాయకులు కిల్లో లైకోన్, చవితియా గోపాలం, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

గూడెంకొత్తవీధి, నవంబర్ 14, ప్రభాతవార్త



మండలంలో పలు పాఠశాలలలో,అంగన్వాడీ కేంద్రాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఈనాటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దబడతారని దేశాభివృద్ధికి కీలకమవుతారని జవహర్ లాల్ నెహ్రూ విధానాల గురించి వివరించారు. భారతదేశ మొట్టమొదటి ప్రధానిగా దేశ ఔనాత్యం కోసం పరితపించే వారి మొదటి వరుసలో జవహర్ లాల్ నెహ్రూ ఉండేవారని ఆయన సేవలు దేశానికి ఎంతో ఆదర్శమని కొనియాడారు.స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో చాలాకాలం జైలు జీవితాన్ని గడిపిన ఆయన ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు. పిల్లలంటే మక్కువ కావడంతో ఆయన పుట్టినరోజు సందర్భంగా బాల బాలికలకు పుష్పగుచ్చాలు (గులాబీలు) అందిస్తూ ఆనందంగా గడిపేవారు.ఆయన పుట్టినరోజు నాడే బాలల దినోత్సవం కావడం విశేషంగా చెప్పవచ్చని పలువురు కొనియాడారు.

## మండలంలో ఘనంగా బాలల దినోత్సవం..!

కొయ్యూరు, నవంబర్ 14, ప్రభాతవార్త



గురువారం మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఆటల, పాటల, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. రాజేంద్రపాలెం టిడబ్ల్యూ బాలికల ఆశ్రమ పాఠశాలలో 350 మంది విద్యార్థినులకు ఉపాధ్యాయులు స్టేషనరీ అందించారు. అలాగే మండలంలోని డౌన్లోడ్ పంచాయతీ రొబ్బసింగి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం గోరా పంతులు బాబు, చైర్మన్ పి.చిన్నబ్బాయి, వైస్ చైర్మన్ కె.సుగుణ, విద్యార్థుల తల్లిదండ్రులు సమక్షంలో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## కాఫీ రైతుల పిల్లలందరికీ ఉపకార వేతనాలు అందివ్వాలి

అరకులోయ, నవంబర్ 14, ప్రభాతవార్త



కాఫీ బోర్డు విద్యార్థులకు అందిస్తున్న ఉపకార వేతనం ప్రతి ఒక్క కాఫీ రైతుల పిల్లలకు చేరే విధంగా పటిష్టమైన ప్రణాళికతో విద్యార్థులందరికీ స్కాలర్షిప్ అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కిండంగి రామారావు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతంలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కాఫీ బోర్డు అందిస్తున్న ఉపకార వేతనం అందరికీ చేరే విధంగా కళాశాల యాజమాన్యానికి తగిన సూచనలు చేస్తూ ఐటీడీఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలన్నారు. అలాగే కాఫీ బోర్డు అందిస్తున్న ఉపకార వేతనానికి దరఖాస్తు పెట్టుకునే విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారు చదువుతున్న కళాశాల నుండి దరఖాస్తులు చేసుకోవడానికి ఆన్లైన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆర్గానిక్ కాఫీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గిరాకీ ఉంటుందని, ఈ నేపథ్యంలో కాఫీ రైతుల పిల్లల చదువు కోసం ఇంటర్మీడియట్ చదువుతున్న వారికి రూ.10 వేల, డిగ్రీ చదువుతున్న వారికి రూ.12వేలు, ప్రొఫెషనల్ కోర్సు ఆపై చదువులకు రూ.20 వేల తగ్గకుండా ఉపకార వేతనాలు అందించి, పేద విద్యార్థుల చదువులకు తోడ్పడాలని ఆయన కాఫీ బోర్డ్ను డిమాండ్ చేసారు.

## ఎంపియుపీ స్కూల్ విద్యార్థులకు వాసవి క్లబ్ పాడేరు హిల్స్ నోటుబుక్స్, పెన్స్ పంపిణీ

పాడేరు,నవంబర్14, ప్రభాతవార్త



చిల్డ్రన్స్ డే సందర్భంగా హుకుంపేట మండలం మటం పంచాయితీ దూరివీది ఎంపియుపీ స్కూల్ లో విద్య నభ్యసిస్తున్న సుమారు వంద మంది పిల్లలకి నోటు బుక్స్, పెన్స్, మిఠాయిలు, చాక్లేట్లు పంపిణీ కార్యక్రమం వాసవి క్లబ్ పాడేరు హిల్స్ వనిత మొద మాంబ పాడేరు హిల్స్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ పాడేరు హిల్స్ వనిత మొద మాంబ పాడేరు హిల్స్ ప్రతినిధులు శ్రీనాదు శ్రీను, శ్రీనాదు కొండాజీ,శ్రీనాదు మణి, శిరీష, సుజాత, క్లబ్ ప్రెసిడెంట్ మణి, కార్యదర్శి రూప, లక్ష్మి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది

వి.ఆర్.పురం, నవంబర్ 14, ప్రభాతవార్త



నేటి బాలలే రేపటి పౌరులని, బాలలకు బంగారు భవిషత్ అందించటంతో పాటు, వారి హక్కులకు ఎక్కడా భంగం కలగకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, చిన్నమట్టపల్లి సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకులు పిట్టా.రామారావు పేర్కొన్నారు. గురువారం భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవం పురస్కరించుకుని, చింతరేవుపల్లి, రాజుపేట కాలని గ్రామాల్లో, శ్రీదత్త సాయి జ్ఞాన మందిరం (ఎస్.ఎస్.వై.ఎ) ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ కనబర్చిన బాల, బాలికలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో చింతరేవుపల్లి, రాజుపేటకాలని విద్యా కమిటి చైర్మెన్లు సాయి, నాగు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు బొర్రా రాంబాబు, ఉప్పనపల్లి సాయి, జి.ఎస్.శంకర రావు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 108 ఉద్యోగుల సమ్మె నోటీసు

రంపచోడవరం, నవంబర్ 14, ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈనెల 25 నుండి సమ్మెకు పిలుపునిస్తున్నట్లు రంపచోడవరం నియోజకవర్గం అంబులెన్స్లలో పనిచేస్తున్న 108 సిబ్బంది తెలిపారు. ఈ మేరకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం తాసిల్దారు వారికి సమ్మె నోటీసు అందజేశారు. నిర్వహణ సంస్థలను మార్పు చేసిన ప్రతిసారి గ్రాడేట్యూ, ఈఎల్, వార్షిక ఇంక్రిమెంట్లు కోల్పోతున్నామన్నారు. నేరుగా ప్రభుత్వమే 108 అంబులెన్స్ లను నిర్వహిస్తే ఇంకా మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. తమ సమస్యలను పలుమార్లు యాజమాన్యం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందించకపోవడంతో సమ్మెకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గ 108 అంబులెన్స్ లా పైలెట్లు ఈఎంటీలు పాల్గొన్నారు. జనరల్ సెక్రెటరీ బి. శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు దేశాల. నాగేశ్వరరావు తదితర 108 అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

రంపచోడవరం, నవంబర్ 14 ప్రభాతవార్త



ముసురిమిల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు కే.ఆర్. పి.కుమార్ ఆధ్వర్యంలో ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలో వేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిట చైర్మన్ చుప్పల రాజశేఖర రెడ్డి, కమిటీ మెంబెర్స్ హాజరైనారు. ప్రధానోపాధ్యాయులు కుమార్ మాట్లాడుతూ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపు కుంటామని బాలబాలికలందరూ బాగా చదువుకొని పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని కోరారు. బాలల దినోత్సవం సందర్భంగా తల్లి తండ్రులు లేని విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు కారం బాపన్న దొర,శిర్షం బాలుదొర వస్త్రాలు, జియోమెట్రిక్ బాక్సస్, బుక్స్ ఉచితంగా బహూకరించారు. ఆటల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. బోండ్ల ప్రసాద్, మంగిరెడ్డి, చిన్నా రెడ్డి,రాజన్న దొర మొదలగు వారు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన కారం అనురాధను ఉపాధ్యాయులు అభినందిచారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## మంత్రి లోకేష్ విద్యాశాఖాభివృద్ధికి ఎనలేని కృషి

చీపురుపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త



రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని మంత్రి నారా లోకేష్ ఎనలేని అభివృద్ధిని సాధిస్తున్నారని తెలుగుదేశంపార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. గురువారం నాడు మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం చీపురుపల్లి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా జిల్లాకు సంబందించిన పలు అంశాలపై మంత్రి నారాలోకేష్‌తో చర్చించామన్నారు. జిల్లాకు సంబందించిన పలు సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని ఈ సందర్భంగా నాగార్జున వివరించారు. విద్యాశాఖలో మంత్రి నారాలోకేష్ చేపడుతున్న పలు సంస్కరణలు, నూతన విధానాలకు ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో విద్యార్థుల ఉన్న భవిష్యత్ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపైన కూడా చర్చించామని ఈ సందర ్భంగా నాగార్జున తెలిపారు. ఇదిలా ఉండగా కూటమి ప్రభుత్వ పాలనలో నిరుద్యోగ నిర్మూలన కోసం విశాఖపట్నంలో టిసిఎస్ కంపెనీ ఏర్పాటు చేయటం వల్ల ఉత్తరా ంధ్ర జిల్లాలోని వేలాది మంది యువతకి ఉపాది అవకాశాలు లబించనున్నాయన్నారు. తెలుగుదేశంపార్టీ సభ్యత్వం వలన ప్రతి కార్యకర్తకు భరోసా లబిస్తుందన్నారు.

## మంత్రి నాదెండ్లను కలిసిన యశస్విని, వబ్బిన

శృంగవరపుకోట, నవంబరు 14 ప్రభాతవార్త



రాష్ట్ర పౌరసరఫరాలు ప్రజా వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డవలప్‌మెంటు కార్పొరేషన్ ఛైర్మన్ పాలవలస యశస్విని, ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వబ్బిన సత్యనారాయణలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. అనంతరం రాష్ట్ర తూర్పు కాపు కారొపరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన యశస్వినికు మంత్రి నాదెండ్ల అభినందనలు తెలిపారు. అలాగే రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దర్గేష్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్‌శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, చీపురుపల్లి, విజయనగరం ఎమ్మెల్యేలు కళా వెంకట్రావు పూసపాటి అదితిగజపతిరాజులను కూడా యశస్విని, వబ్బిని మరాద్య పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాలు

రామభద్రపురం, నవంబరు 14 ప్రభాతవార్త :

స్వాతంత్ర్య భారతదేశ మొట్టమొదటి ప్రదాన మంత్రి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా శాఖా గ్రంథాలయం రామభద్రపురంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు స్థానిక జిల్లా ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులైన గంగమ్మ, ఇంగ్లీషు ఉపాధ్యాయులైన రఘు మాస్టర్, సరస్వతితేదీ, మన చాచా నెహ్రూ చిత్ర పటాలకు జ్యోతి ప్రజ్వలనం చేయడంతో ప్రారంభించడం జరిగింది.

## ఉల్లాస్ కార్యక్రమం

మెరకముడిదాం, నవంబరు 14 ప్రభాతవార్త

మండలంలో వెలుగు కార్యాలయంలో గురువారం నాడు ఎంపిడివో అధ్యక్షతన ఉల్లాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ఉల్లాస్ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. మెరకముడిదాం మండలంలో గ్రామీణ ప్రాంతంలో 35 సంవత్సరాల పైబడిన స్వయం సహాయక సంఘాల సభ్యులు నిరక్షరాస్యులుగా ఉన్న స్త్రీలకు 1840 మందికి 1:10శాతం 232 స్వేచ్ఛ వాలంటీర్లు ద్వారా వంద గంటల్లో మార్చి నెల వరకు నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా ఏపిఎం వై.ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రజల జీవన పరిస్థితులు మారిన నేపథ్యంలో ప్రతి అంశంలో సాంకేతిక నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అదికారుల పాల్గొన్నారు.

## బడితోటల పెంపకం ద్వారా పిల్లలకు ప్రకృతికి అనుబంధం

వేపాడ, నవంబరు 14 ప్రభతవార్త



బడితోటల పెంపకం ద్వారా పిల్లలకూ ప్రకృతికి మద్య అనుబంధం ఏర్పడానికి సరైన పునాది వేయగలుతామని రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డి. పారినాయుడు అన్నారు. గురువారం నాడు గరుగుబిల్లిలో పాఠశాల విద్యాశాఖ, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మనబడి మన తోట అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి వ్యవసాయ సాగు విధానాలు నేటి ప్రపంచంలో తక్షణ అవసరాలని, పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థి దశలోనే తగిన అవగాహన కల్పించాల్సి న అవసరముందన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు బడితోట, పర్యావరణం అంశాలపై వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఎస్.ఎల్.పాత్రుడు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రైతు సాధికార సంస్థ కన్సల్టెంట్ తుంబలి శివాజి, గరుగుబిల్లి సర్పంచ్, మండల విద్యాశాఖాధికారులు దత్తి అప్పలనాయుడు, కొండలరావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పుస్కార గ్రహీత టి.శివకేశవరావు, మర్రాపు మహేష్, పక్కి రవీంద్రనాద్, బొత్స రవికుమార్, మండల రీసోర్స్ పర్సన్ పాల్గొన్నారు.

## జీతాలు ఇవ్వకుంటే ఎలా బతుకుతాం సారూ?

సాలూరు, నవంబరు 14 ప్రభాతవార్త



జీతాలు సక్రమంగా చెల్లించకుంటే కౌన్సిల్ రోజు ఆందోళన చేపడతామని అలాగే అక్టోబర్ నెల జీతం నేటికి అందలేదని ఎలా బతుకుతామని పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్త పరిచారు. గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణకు కాంటాక్ట్ కార్మికుల సమస్యలతో కూడిన పత్రం జిల్లా కార్యదర్శి ఎన్.వై నాయుడు ఆధ్వర్యంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చనిపోయిన కార్మికులు కుటుంబానికి చెందిన వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ నెరవేర్చలేదన్నారు. అంతేకాకుండా జీవో 36 ప్రకారం డ్రైవర్లు జీతాలు 24 వేలు 500 ఉన ్న నేటికి అమలు కాలేదన్నారు. పెండింగ్ సమస్యలు జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని కమిషనర్ బరోసా ఇచ్చారని తెలిపారు. టి.శంకరరావు, రవి, వెంకన్న, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య బాధ్యతల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలి

కురుపాం, నవంబరు 14 ప్రభాతవార్త

విద్యార్థుల ఆరోగ్య బాదితులను పూర్తిగా ఉపాధ్యాయులకు అప్పగించుటకు సరికాదని ఆ బాద్యతల నుంచి వారికి తప్పించాలని యుటిఎఫ్ రాష్ట్ర జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.మురళీమోహన్, తోట రమేష్, బాస్కరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంఆ వారు మాట్లాడుతూ ఇటీవల సంక్షేమ హాస్టల్స్‌లో పిల్లల మరణాల పట్ల ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సమీక్ష నిర్వహించడం చలా సంతోషకరమన్నారు. అయితే పుండు ఒక దగ్గర మందు మరోచోట అన్న చందంగా మరణాలు నివారించడానికి ఎఎన్ఎం, వాచ్‌మేన్‌లను, సంబందిత సిబ్బందిని నియమించకుండా ఆ పని ఉపాధ్యాయులే చేయాలని అనడం సరికాదన్నారు. హెల్త్‌కు సంబందించి ఉపాధ్యాయులే బాద్యులంటూ 20 మంది విద్యార్థులను ఒకొక్క ఉపాధ్యాయుడికి అప్పజెప్పి, వారి ఆరోగ్యం పూర్తి బాద్యత ఉపాధ్యాయులే అనడం సమంజసం కాదన్నారు. ఎఎన్ఎంలు లేకపోవడం వల్ల ఉపాధ్యాయులే స్వచ్ఛందంగా విద్యార్థులను హాస్పటల్‌కు తీసుకెళుతున్నారు. వారికి చేతనైనంత సహాయం చేస్తున్నారన్నారు. ఎఎన్ఎంలు, వాచ్‌మేన్‌లను, మిగతా సిబ్బందిని నియమించాలని యుటిఎఫ్ జిల్లాశాఖ తరపున కోరుతున్నామని రాష్ట్ర కార్యదర్శి మురళీమోహనరావు జిల్లా అద్యక్షుడు టి.రమేష్, ప్రదాన కార్యదర్శి కె.బాస్కరావు తెలిపారు.

## ఘనంగా జరుపుకొన్న గ్రంథాలయ వారోత్సవాలు

పాచిపెంట, నవంబరు 14 ప్రభాతవార్త



57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పాచిపెంటశాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవ ప్రారంభ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. బాలల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఒ 2 సతీష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అది ఆంధ్ర స్కూల్ ఉపాధ్యాయురాలు ఉషారాణి, పిల్లలు సరస్వతి శిశుమందిర్ హెడ్మాస్టర్ సూర్యనారాయణ, పిల్లలు ఈ వారోత్సవంలో పాల్గొన్నారు. బ్రాంచ్ లైబ్రరియన్ ఉదయబాస్కర్ అద్యక్షతన వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు అందించారు.

## మధు మేహంపై అవగాహన

## దోమల వ్యాప్తిని అరికట్టడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం

కొత్తవలస, నవంబరు 14 ప్రభాతవార్త



దోమలను అరికట్టడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించికోగలం అని విజయనగరం జిల్లా మలేరియా నివారణా అధికారి వై.మణి అన్నారు. మండలంలోని అప్పన్నదొరపాలెం గ్రామంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి. సీతల్‌వర్మతో కలిసి గ్రామంలో పర్యటించారు. గ్రామాలో గత కొద్దిరోజులుగా ప్రజలు జ్వరాలు, కీళ్ళనొప్పులతో బాధపడుతున్నారు. ఇటువంటి రుగ్మతకు ప్రదాన కారణం మంచినీటిలో వృద్ధి చెందే దోమల ద్వారా డెంగ్యూ, చికెన్‌గన్యా జ్వరాలు వస్తాయి కాబట్టి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సీజన్‌లో వచ్చే ఇటువంటి వ్యాధులు నుంచి రక్షణ పొందవచ్చని డిఎంఒ మణి అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ పరంగా అన్ని విధాలజాగ్రత్తలు తీసకుంటూన్నమని ముఖ్యంగా ప్రజలు కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంట బయట నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. వేడిగా వండి పదార్థాలు తినాలన్నారు. ఈ క్యాక్రమంలో సిహెచ్ఒ అప్పలకొండ, పిహెచ్ఎన్ రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యతను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

దత్తిరాజేరు, నవంబరు 14 ప్రభాతవార్త




దత్తిరాజేరు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే దాని ప్రదాన ఉద్దేశ్యమని మండల అభివృద్ధి అధికారి వై.వి రాజేంద్రప్రసాద్ ఏంఈఓ టి.సుదాకర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు సీసీలకు వివోఏలకు ఏ వాలంటీరీ టీచర్లకు గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడివో మాట్లాడుతూ మండలంలోని ఏ ఒక్కరూ నిరక్షరాస్యులుగా ఉండకూడదని ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. విద్య నేర్చుకునే వారికి వాలంటీరీ టీచర్ల ఏపద్దతిలో బోదించాలో స్పష్టంగా వివరించారు. సెల్‌పోన్ వాడటం కూడా తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిత్ విద్య సూపర్‌వైజర్ గెద్ద జయరాం, సిసి బాస్కరరావు, ఉపాధ్యాయులు మని పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

పార్వతీపురం, నవంబరు 14 ప్రభాతవార్త

స్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం డివిఎం ఉన్నత హైస్కూల్లో జాతీయ బాలల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎ.ఎస్.పి అంకిత సురాన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలు కమ్యూనికేషన్‌పైన బాల బాలికలకు కుప్తంగా వివరించడం జరిగింది. భవిష్యత్‌లో నైతిక విలువలు ఉపయోగంపై వివరించారు. బాలల చట్టాల తెలియజేశారు. ప్రాజెక్టు డైరెక్టర ఎం.రాణి మాట్లాడుతూ బాల బాలికలు అందరూ కూడా బాలల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఆడపిల్లలు తెలుసుకోవాల్సి న గుడ్డు టచ్ బ్యాడ్ టచ్‌పై తెలిపారు. బాలల అందరూ భవిష్యత్‌పై ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకోవాలని నిర్ధేశించారు. నోడల్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజెస్ వివరిస్తూ ఇది సాంఘిక దూరాచారంగా మారిందని దీనికి బాలికలు ఎవరు కూడా బలి కాకుండా ఉండాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగాయో 1098కు కాల్ చేయాల్సిందిగా నోడల్ ఆఫీసర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా 57వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

గుర్ల, నవంబరు 14 ప్రభాతవార్త



గ్రంథాలయలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి బానుప్రకాష్ జ్యోతి ప్రజ్వలన చేశారు. విశిష్ట అతిథిగా స్థానిక ఎస్.ఐ నారాయణరావు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రంథాలయ అధికారి రామారావు అద్యక్షునిగా వ్యవహరించారు. ఈ క్యాక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాన్ని చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. మొబైల పోన్స్ టీవలకు దూరంగా ఉండి ఖాళీ సమయాన్ని గ్రంథాలయంలో విజ్ఞానాన్ని పంచుకోవడానికి ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ జానకి, పద్మలత, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులకు అవగాహన ఎస్.ఐ

బలిజిపేట, నవంబరు 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గురువారం స్థానిక చెల్లింపేట జంక్షన్ వద్ద ఎస్.ఐ సింహాచలం ఆధ్వర్యంలో వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైం, రోడ్డు ప్రమాదాలపై అవగాహన పరిచారు. ప్రజలందరూ కూడా జాగ్రత్తగా సైబర్ క్రైం జరుగుతున్న ఘోరాలు, మోసాలు ప్రజలకు వాల్ పోస్టర్లు రూపంలో అవగాహన కల్పిస్తూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## తాను చనిపోతూ... నలుగురిని బతికించిన సాయి

మక్కువ/పాచిపెంట, నవంబరు 14 ప్రభాతవార్త



మండల కేంద్రం మక్కువలో డ్రైవర్ పని చేస్తున్న లంకెన సాయి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. సాయి చనిపోయినప్పటికీ అవయదానంతో మరో నలుగురిలో బతికే ఉన్నాడు. బ్రెయిన్‌డెడ్‌కు గురైన సాయి అవయవాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. సాయికుమార్ గుండెను చెన్నైకి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రీన్ చానల్ ద్వారా విశాఖపట్నం విమాశ్రానికి గుండెను చేరవేశారు. సాయికుమార్ కాలేయం మూత్రపండాలు, ఊపిరితిత్తులను మెడికవర్ హాస్పటల్‌లో భద్రపరిచారు. ఈ మేరకు ఎస్.ఐ వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రుల త్యాగానికి ఆసుపత్రి సిబ్బంది వైద్యులు గ్రామస్తులు కొనియాడారు. గురువారం సాయంత్రం సాయి అంత్యక్రియలను తన సొంత ఊరు పాచిపెంట మండలం కొత్తవలసలో నిర్వహించారు.

## చిత్రలేఖనంలో కాపుశంభాం విద్యార్థులకు అవార్డు

గరివిడి, నవంబరు 14 ప్రభాతవార్త



మండలంలోని కాపుశంభాం ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిత్ర లేఖనంలో అవార్డులు పంట పండింది. పాఠశాలకు చెందిన రఘుమండ అనూష, గొర్లె స్వాతి, పెరుమాళి లక్ష్మి రేగాన చైత్రలకు చిత్ర కళా సృష్టి అవార్డులు సొంతం చేసుకున్నారు. వీరు బంగారు పతకాలు అందుకున్నా రు. ఒంగోలు ఆర్గీ కళా యజ్ఞ, సృష్టి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన చిత్ర లేకనం పోటీల్లో కాపు శంబాం వద్యార్థులు తమ కళా ప్రతిభతో అవార్డును అందుకున్నారు. జాతీయ స్థాయిలో జరిగిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభతో స్వర్ణ పతకాలు అందుకోవడం పట్ల పాఠశాల ప్రదానోపాధ్యాయులు డి.రాము విద్యార్థులను అభినందించారు. అలాగే పాఠశాల నుంచి పాల్గొన్న 17 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఆర్ట్ టీచర్ అద్దాల కుమార్‌కి చిత్ర గురు అవార్డు లభించింది. ఆర్ట్ టీచర్ అద్దాల కుమార్‌కు హెచ్.ఎం రాము పాఠశాల కమిటీ ఛైర్మన్ రామకృష్ణ అభినందించారు.

## ఘనంగా బాలల దినోత్సవం

చీపురుపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త



చీపురుపల్లి మండలం రామలింగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పండిట్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి ఎం.నాయుడు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాఠశాల సముదాయక ఛైర్మన్ చంద్రశేఖర్ నెహ్రూ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. వైసిపి మండల పార్టీ అద్యక్షుడు ఇప్పిలి అనంత్ దేశానికి నెహ్రూ చేసిన సేవలు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు సర్పంచ్ ఇప్పిలి నారాయణమ్మ చేతుమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పిలి నీలకంఠం, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌరి, పాఠశాల ఛైర్మన్ ఇప్పి ఉమా, మండల విద్యావనరుల కేంద్ర సిబ్బంది, సచివాలయ సిబ్బంది సోదన సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పెద్దలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

గజపతినగరం, నవంబరు 14 ప్రభాతవార్త



మండలంలోని పలు పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గజపతినగరం బాలుర, బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేడుకగా బాలల దినోత్సవం జరిపారు. బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనల ఆకట్టుకున్నాయి. పలు పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ రమేష్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అంతకుముందు చాచా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గొట్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలల దినోత్సవం పురస్కరించుకుని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి డాక్టర్ దుర్గాప్రసాద్ విద్యార్థులకు పుస్తకాలు పెన్‌లు పంపిణీ చేశారు.

## మిమ్స్ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ప్రవీణ్‌వర్మ -మిమ్స్‌లో చైల్డ్ డెవలప్‌మెంటు సెంటర్ ప్రారంభం

నెల్లిమర్ల, నవంబరు 14 ప్రభాతవార్త



మిమ్స్ మెడికల్ కళాశాల వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిమ్స్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ బిహెచ్‌వికె ప్రవీణ్‌వర్మఅన్నారు. మిమ్స్ జనరల్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటుచేసిన చైల్డ్ డెవెలప్‌మెంటు సెంటర్‌ను బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భవానీ శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డాక్టర్ ప్రవీణ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మిమ్స్‌లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని రకాలుగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. చైల్డ్ డెవెలప్‌మెంటు సెంటర్‌ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే ఎక్కడా లేని విధంగా అధునాతన పరికాలతో అన్ని రకాల విభాగాలను ప్రారంభించినట్లు చెప్పారు. ప్రధానంగా విభిన్న ప్రతిభావంతులకు ఈ కేంద్రం మంచి వైద్య సేవలను అందిస్తుందని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి తమ ఆసుపత్రిలోని కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజల ఆరోగ్యం,ప్రజల శ్రేయస్సు తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్, అకడమిక్ డెరెక్టర్ డాక్టర్ వేణుగోపాల్,మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రఘురామ్, పీడియాట్రిక్స్ విభాగం అధిపతి డాక్టర్ శివశంకర్ మూర్తి, రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ వెంకటేశ్వరరావు , డాక్టర్ భవానీ శంకర్,మిమ్స్ పరిపాలన అధికారి గణేష్,హెచ్ఆర్ జిఎం ఆరిపాక శ్రీనివాసరావు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం పార్టీ దర్నా

కురుపాం, నవంబరు 14 ప్రభాతవార్త



సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపోరులో భాగంగా కురుపాం మండలంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎం.శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై బారాలు మోపుతున్నాయన్నారు. ట్రూ అప్ చార్జీలు పేరిట కరెంటు చార్జీలు పెంచుతున్నారని పెట్రోల్ డిజిల్ ధరలు పెంచుతున్నారన్నారు. విద్యుత్ చార్జీలు, నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. మహిళలు బాలికలపై అత్యాచారాలు అరికట్టాలని రాజ్యాంగానికి విరుద్ధంగా తెస్తున్న జమిలి ఎన్నికలు రద్దు చేయాలని డిమాండ్ ఏశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం 40 గిరిజన గ్రామాలకు బి.టి రోడ్డు వేయాలని, మంచి నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎంపిడిఒ కార్యాలయం ఏఒకు మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అడ్డ మేశ్వరరావు, పూలక వాసు, ఇండియా తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం : ఈఈ

సాలూరు, నవంబరు 14 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ పరిసర ప్రాంతాలలో శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్‌శాఖ ఈఈ గోపాలనాయుడు స్థానిక విలేకర్లకు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆటోనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న 11 కె.వి ఫీడర్ అలాగే బాగువలస, పట్టణ సబ్‌స్టేషన్ ఫీడర్స్ మరమ్మతులు ఇంకా లైన్‌కు దగ్గరగా ఉన్న చెట్లు కొమ్మలు సిబ్బందితో తొలగించే పనులు చేపడతామన్నారు. అందువల్ల చంద్రంపేట పలు గ్రామాలలో అలాగే పట్టణంలో కొన్ని ప్రాంతాలలో కరెంటు సరఫరా ఉండదని పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## గంజాయి సాగుకు వ్యతిరేకంగా గిరిజనులకు అవగాహన

మక్కువ, నవంబరు 14 ప్రభాతవార్త



మక్కువ మండలం దుగ్గేరు గ్రామ సంతలో గురువారం మక్కువ అటవీశాఖ అధికారులు పోడు భూముల్లో గంజాయి సాగు చేయుట నేరమని గంజాయికి బానిస కావటం వల్ల అనేక మంది జీవితాలు నాశనం అయ్యాయని చెప్పారు. సంతకు వచ్చే ఏవోబి గ్రామాలు అయినా సిరివర, చిలకమండింగి, పోయిమల, తాడిపుట్టు, దోహేవర, దుగ్గేరు, జిల్లేడు వలస దిగువ కేసలి గ్రామ ప్రజలందరికీ గంజాయి సాగు చేయుట, రవాణా చేయట చట్టరీత్యా నేరమని చెప్పారు. సాలూరు అటవీ పరిధిలో అధికారి కె.తవిటినాయుడు ఆదేశాల మేరకు ఈ విధంగా గంజాయి సాగుపై ఏఓబి సరిహద్దు గ్రామాల్లో అవగాహణ కల్పిస్తున్నామని మక్కువ సెక్షన్ అధికారి కె.నారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బీట అధికారులు శ్రీనివాసరావు, గణపతి, సతీష్‌కుమార్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయదారులపై దాడులు

పార్వతీపురం, నవంబరు 14 ప్రభాతవార్త :



నాటుసారా విక్రయదారులపై దాడులు నిర్వహించి నాటు సారా ప్యాకెట్లను స్వాదీనం చేసుకున్నట్లు పోయి మిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఎస్‌టిఎఫ్ పార్వతీపురం వారు మున్సిపాలటీలో దాడులు నిర్వహించి 98 సారా ప్యాకెట్లతో స్థానిక ఇందిరా కాలనీ, కొత్తవీధికి చంఎదిన వండాన అప్పారావును 40 లీటర్ల సారాతో స్థానిక నవిరి కాలనీకి చెందిన మీసాల రవిని ఆగస్టు చేసి, సారాని స్వాదీన పరుచుకోవడం జరిగిందన్నారు. అలాగే కొమరాడ మండలం, విక్రంపురం గ్రామంలో దాడులు నిర్వహించి రెండు ప్లాస్టిక్ సంచులతో 340 నాటుసారా ప్యాకెట్లతో కొమరాడ మండలం గుమడ గ్రామానికి చెందిన దేవులపల్లి నగేస్‌ను అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో పాల్గొన్న సిబ్బందిని అబినందించారు.

## నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటే శిఖరాన్ని అందుకోగలం

గరుగుబిల్లి, నవంబరు 14 ప్రభాతవార్త



రైతు సాధికార సంస్థ దా ్వరా అమలు జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజర్ నేచరల్ పార్మింగ్ కార్యక్రమంలో పని చేస్తున్న సిబ్బందికి ఐదు రోజుల శిక్షణ క్యాక్రమం తోటపల్లిలోని అన్నపూర్ణేశ్వరి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ శిక్షణా కేంద్రంలో నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు పి.షణర్ముఖరాజు అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జట్టు వ్యవస్థాపకుడు డి. పారినాయుడు ముఖ్య అతిథిగా హాజరై సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి క్యాడర్ తమకు ఉన్న మొత్తం భూమి విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ చేయాలని, ఇటువంటి శిక్షణల ద్వారా తమ నైపుణ్యాలను మెరుగుపరచుకుంటేనే ఉత్తమ ఫలితాలు సాధించగలమని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడి నుంచి పొలంబడికి కన్సఎల్టెంట్ తుంబలి శివాజి, డిపిఎంయు నుంచి ఎన్ఎఫ్ఏలు తిరుపతిరావు, జి.అన్నపూర్ణ, శారద, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నూతన అధ్యక్షులుగా పాపారావు




**సంతబొమ్మాళి, నవంబర్ 14 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా జరిగాయి. నూతన అధ్యక్షులుగా కుసుమూరు పాపారావు, ప్రధాన కార్యదర్శిగా డి.గణపతిరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా కానూరు ఆనందరావు, సహాధ్యక్షులుగా పి.ఫాల్గుణరావు, సిహెచ్.మాలతి, కోశాధికారిగా వై.సింహాచలం ఎన్నుకోబడ్డారు. ఈ ఎన్నికలు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఎల్.బాబూరావు, బి.శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జరిగాయి.

## బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

**బూర్జ, నవంబర్ 14 ప్రభాతవార్త**



బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఉపాధ్యాయులకు దాతలు మామిడి రవికుమార్, కిరణ్‌కుమార్ సూచించారు. మండలంలోని అన్నంపేట ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు మామిడి రవి కిరణ్‌లు వారితండ్రి సూర్యనారాయణ జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 45 మంది నిరుపేద విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు బుక్స్ స్టేషనరీ వంటి పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులకు ఎంత ఉంటుందో విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత అంతకు మించి గురువులకు ఉంటుందని వారు స్పష్టం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు బి.లక్ష్మీ మాట్లాడుతూ మామిడి సోదరుల ఉదార స్వభావం గొప్పదని వారిని స్ఫూర్తిగా తీసుకుని దాతలు ముందుకు వచ్చి విద్యార్థులను అన్ని విధాల ఆదుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి ఆదినారాయణ, పరిటాల రవి, గణేష్, చిట్టి శంకరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఆముదాలవలస, నవంబర్ 14 ప్రభాతవార్త**




రవీంద్రభారతి పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇది పిల్లలను ఉత్సాహపర్చడానికి, వారిని గౌరవించడానికి అంకితం చేసిన రోజు అని రవీంద్రభారతి పాఠశాలల చైర్మన్ ఎంఎస్ మణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను ఎంతో ప్రేమించే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జ్ఞాపకార్థం బాలల దినోత్సవం మనందరం వైభవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ ప్రత్యేకమైన రోజున పిల్లలకు ప్రేమ, గౌరవం, వారు భవిష్యత్తులో ఎదగడానికి అవకాశాలు ఇవ్వాలని, వారి కలలను నిజం చేసేందుకు పెద్దలుగా మనవంతు సాయాన్ని చేయాలని అన్నారు. నార్త్ ఆంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ వెంకటేష్ మాట్లాడుతూ పిల్లలు వికసించాల్సిన మొగ్గలని జవహర్‌లాల్ నెహ్రూ నమ్మేవారని, అందుకే వారికి సురక్షితమైన సంతోషకరమైన భవిష్యత్తును ఇవ్వాలని వారు ఆనందకరమైన వాతావరణంలో పెరగాలని ఆయన భావించేవారని అన్నారు. నేటి పిల్లలే రేపటి దేశానికి నిజమైన శక్తిరూపాలు. వారికి విద్య, అవకాశాలు సృష్టించాల్సిన బాధ్యత నేటి పెద్దలకు ఉందని అన్నారు. బాలల దినోత్సవం అనేది పిల్లల కలలకు మద్దతు ఇవ్వడమే. వారిని కాపాడటమే, వారి జీవితాలకు అవకాశాలతో నిండిన భవిష్యత్తును మార్గదర్శకత్వం చేయడమే. ఈ బాలల దినోత్సవం నాడు పిల్లలందరినీ నేను ఒకటే కోరుతున్నాను మీరు ఒకరి పట్ల ఒకరు గౌరవాన్ని, అభిమాన, అప్యాయతలను ప్రేమానురాగాలను కలిగి ఉండాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.టినేష్ అన్నారు. చిన్నారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించాయి.

## సంతబొమ్మాళిలో ఘనంగా బాలల దినోత్సవం

**సంతబొమ్మాళి, నవంబర్ 14 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలంలోని పలు పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రుకు బాలలు అంటే ఇష్టమని అందుకే ఆయన జన్మదినంను బాలల దినోత్సవంగా తీర్మానం చేశారన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని కొనియాడారు. ఈ సందర్భంగా దండుగోపాలపురం, బోరుభద్ర పాఠశాలల్లో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బోరుభద్రలో విద్యార్థులచే ప్రదర్శించిన నృత్యాలు బాగా ఆకట్టుకున్నాయి. ఈ బాలల దినోత్సవం సందర్భంగా పెద్ద తుంగాం పాఠశాలకు ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ వారు సుమారు 20వేల రూపాయలు విలువైన పుస్తకాలను అందించారు. ఈ పుస్తకాలతో పాఠశాలలో మినీ గ్రంథాలయంను ఎంఈఓ జలుమూరు చిన్నవాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య, పి.రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## దక్షిణ హైదరాబాద్‌లో వైష్ణోయ్ సౌత్‌ఫుడ్స్ ప్రారంభం

**టెక్కలి, నవంబర్ 14 ప్రభాతవార్త**

శాంషాబాద్‌లోని మామిడిపల్లిలో 43.29 ఎకరాల్లో విస్తిరించి ఉన్న అతి విలాసవంతమైన విల్లా ప్రాజెక్ట్ వైష్ణోయ్ సౌత్ ఫుడ్స్‌ను ప్రారంభించినట్లు వైష్ణోయ్ గ్రూప్ సగర్వంగా ప్రకటించింది. వ్యవస్థాపకుడు యెలిశాల రవి ప్రసాద్ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో ఈ గ్రూప్ విశాలమైన జీవనం, వినూత్నత, విలాసాలను మిళితం చేసే అద్భుతమైన ప్రాజెక్ట్‌లను రూపొందించడం కొనసాగిస్తోంది. ప్రతి కోణంలో మార్గదర్శిగా ఉన్న రవిప్రసాద్ 1963లో తెలంగాణలోని నల్గొండలో జన్మించారు. 1980ల నుంచి అనేక పరిశ్రమలలో మార్గనిర్దేశకుడిగా ఉన్నారు. ఆయన కేరీర్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫైనాన్స్‌లో వ్యవస్థాపక కార్యకలాలపాలతో ప్రారంభమైంది. చివరకు అది 1996లో వైష్ణోయ్ గ్రూప్ ఏర్పాటుకు నాంది పలికింది. ఇప్పుడు అది హైదరాబాద్‌లోని అత్యంత ప్రసిద్ధ రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ది ప్రెస్టిజ్ సిటీ, రెయిన్‌బో వాటర్స్, ఆర్చర్డ్స్ వంటి దూరదృష్టితో కూడిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లకు ప్రాణం పోసేందుకు, రియల్ ఎస్టేట్ ల్యాండ్ స్కేప్‌లో విలక్షణ ముద్ర వేయడానికి వైష్ణోయ్ గ్రూప్‌ను ప్రెస్టీజ్ గ్రూప్‌తో భాగస్వామిగా ఉంచడానికి ఆయన చొరవ తీసుకున్నారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన పెంపొందించుకోండి




**సీతంపేట, నవంబర్ 14 ప్రభాతవార్త**

ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యశ్వంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సీతంపేట ఐటిడిఎ ఎస్ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ తెగల అత్యాచార నిరోధక చట్టంపై అడిషనల్ డిజీపీ సీఐడి వారి ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి పిఓ మాట్లాడుతూ షెడ్యూల్ తెగలు, షెడ్యూల్ కులాల వారికి ప్రభుత్వం కల్పించే ప్రతి హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా ఎడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్, పాలకొండ డిఎస్‌పి రాంబాబు, సీఐడి, డిఎస్పీ ఎన్.భూపాల్, సీతంపేట తహశీల్దార్ అప్పలరాజు, ఏటిడబ్ల్యుఓ మంగవేణి, శ్రీకాకుళం జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.రఘురాం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకరరావు, గిరిజన జేఏసి ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, రామస్వామి, సీతంపేట, ఎస్సై అమ్మన్నరావు, సిఐడి ఇన్‌స్పెక్టర్స్ బి.చలపతిరావు, సిహెచ్.రుద్రశేఖర్, ఎన్.వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## నిబందనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**వీరఘట్టం, నవంబర్ 14 ప్రభాతవార్త**



వాహన చోదకులు నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించి తీరాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై జి.కళాధర్ హెచ్చరించారు. గురువారం వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే అతివేగంగా వాహనాలు నడపకూడదని ఆటోలో మితిమీరిన ప్రయాణీకులను ఎక్కించకూడదని పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలుపుదల చేయాలని అదే విధంగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని, కారులో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా సీటుబెల్ట్ పెట్టుకోవాలని ఆయన సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఆయన చెబుతూ వీటిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## బస్టాండ్‌లో వైన్‌షాప్‌ని తక్షణమే తొలగించండి

### భక్తుల మనోభావాలకు దెబ్బ తీసేలా వైన్‌షాప్ ఏర్పాటు -నిరసన తెలిపిన ప్రజలు




**వీరఘట్టం, నవంబర్ 14 ప్రభాతవార్త**

మండల కేంద్రం వీరఘట్టంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వైన్‌షాప్‌ను తక్షణమే వేరే చోటుకి తరలించాలని కోరుతూ మంగళవారం ప్రజలు, భక్తులు వైన్‌షాప్ వద్ద తమ నిరసనను వెల్లగక్కారు. ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీకి విరుద్ధంగా కొత్త బస్టాండ్ ఆవరణలో అభయాంజనేయస్వామి ఆలయం, ప్రభుత్వసచివాలయాల భవన సముదాయానికి కేవలం 30 మీటర్ల దూరంలో నిర్వహిస్తున్న వైన్‌షాప్‌ని వీరఘట్టం పట్టణ ప్రజాప్రయోజనాలు దృష్ట్యా అక్కడి నుంచి వేరే చోటుకి తరలించాలని వారంతా నిరసన ర్యాలీని చేపట్టారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులకు ఈ విషయం తెలిసినా చూసీ చూడనట్లు వ్యవహారిస్తున్నారని దీని వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వచ్చేటట్టు కనిపిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు వైన్‌షాపులు నిర్వహణ వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని పదే పదే చెబుతున్నా అవన్నీ ఏమీ పట్టించుకోకుండా ఇక్కడ వ్యహారిస్తున్న తీరు పలువురిని నిర్ఘాంతపోయేలా చేస్తుందని వారు విచారం వ్యక్తం చేశారు. ఈ వైన్‌షాప్ మీదుగానే శ్రీ కోడ దుర్గమ్మ భవాని ఆలయానికి వచ్చే భక్తులకు, పాఠశాలలు, కళాశాలకు వెళ్లే విద్యార్థులకు అనునిత్యం ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయని అంతే కాకుండా మద్యం సేవించి ఆ రోడ్డుపైనే నానా దుర్భాషలాడుతూ మహిళలను, విద్యార్థులను కించపరిచే సంఘటనలు ఎన్నో ఉన్నాయని వారు గుర్తు చేసుకుంటూ వారంతా నిరసన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిదులు, ఉన్నతాధికారులు పునరాలోచన చేసి ప్రజల సౌకర్యార్థం దృష్ట్యా ఈ వైన్ షాపుని వేరే చోటుకి మార్చాలని వారంతా ముక్తకంఠంతో కోరుతున్నారు. లేదంటే భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తేకుండా ప్రజలకు అండగా నిలబడతామని వారంతా ఉద్ఘాటించారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**సీతంపేట, నవంబర్ 14 ప్రభాతవార్త**



సీతంపేట శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి కొండపల్లి సత్యం, షెడ్యూల్డ్ కులాల షెడ్యూల్డ్ తెగల ఉత్తరాంధ్ర ఫోరమ్ కన్వీనర్ భరత్ భూషణ్ పాల్గొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలనతో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయ అధికారి బబ్బర్ గణేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గుర్తించింది... శ్రమిస్తా! : లోళ్ల రాజేష్



**కవిటి, నవంబర్ 14 ప్రభాతవార్త**

పార్టీ గుర్తించి కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ పదవి అందించిందని ఇటువంటి తురణంలో జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని లోళ్ల రాజేష్ అన్నారు. గురువారం లోళ్ల నారాయణమూర్తి కళ్యాణ మండపంలో కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్‌కు ఘనంగా సన్మానించి అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ గ్రామాల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తానని అదే తరహాలో కాళింగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పండి దేవేంద్రమూర్తి, బెందాళం వెంకటేశ్వరరావు, బెందాళం కామరాజు, గొనప రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సంతకవిటి, నవంబర్ 14 ప్రభాతవార్త**



మండలంలోని శ్రీహరినాయుడుపేట, కొండగూడెం, కృష్ణవలస, మందరాడ, మామిడిపల్లి, గరికపాడు గ్రామాల్లోని పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీహరి నాయుడుపేట పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పాఠశాల హెచ్‌ఎంపూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. పూలు వేయడం జరిగింది. నెహ్రూ గురించి విద్యార్థులకు చెప్పడం జరిగింది. ముందురోజు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను హెచ్‌ఎం చేతుల మీదుగా అందించడం జరిగింది. విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లును పంపిణీ చేయడం జరిగింది.

## ప్రతిఒక్క వయోజనులు అక్షరాస్యులు కావాలి



**సంతకవిట, నవంబర్ 14 ప్రభాతవార్త**

మండలంలో గల ప్రతి ఒక్క నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్త్రీశక్తి భవనంలో నిర్వహించిన వాలంటీర్ల శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వయోజన విద్య అధికారుల ఆధ్వర్యంలో మండలంలో 183 మంది వాలంటీర్లు నిరక్షరాస్యులైన వయోజనులకు ఇవాళ ఎన్టీఆర్‌లో వారికి వీలైన సమయాల్లో అక్షరాస్యులుగా తీర్చదిద్దే బాధ్యత నిర్వర్తించాలని ఆయన సూచించారు మండలంలో 1830 మంది వయోజనులు నిరక్షరాస్యులుగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి వంటీర్‌కృషి చేయాలని హితవు పలికారు. మహిళలు వయోజన నిరక్షరాస్యులుగా ఉన్నారని వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దదికుమార్, ఎంపీడీఓ కార్యాలయ పరిపాలన అధికారి రఘునాదాచారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఇచ్ఛాపురం, నవంబర్ 14 ప్రభాతవార్త**

అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జ్ఞానభారతి స్కూల్‌లో సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో ఎంఈఓ కె.అప్పారావు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులతో తయారు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన శాల మీనా బజార్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్‌ఎం రషీదా సుల్తానా మేనేజర్ ప్రమోద్, సయ్యద్ సుల్తానా, అలీంఖాన్, కైలాస్ పండా తదితరులు పాల్గొన్నారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రామారావు, కేసీపూరి, సురేఖ పట్నాయక్, పద్మజ, సునీత, నిహారిక, హర్షవర్ధన్‌రెడ్డి, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో మీనా బజార్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మినూ చంద్రమండల్, నీలుప్‌పాడి, రేణుక, తదితరులు పాల్గొన్నారు. ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం విశ్వనాధం ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. బెల్లుపడ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం నీలాచలం ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. విద్యార్థులు వివిధ సాంస్కృతిక వేషధారణల్లో, జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. ప్రత్యూష, సత్యానంద్, చిరంజీవి, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలతో విజ్ఞానం పెంపొందించుకోవచ్చు

**ఇచ్ఛాపురం, నవంబర్ 14 ప్రభాతవార్త**



గ్రంథాలయాల్లో పుస్తకపఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని తహశీల్దార్ ఎన్ వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ పూర్ణచంద్ర బెహరా ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఆర్ఐ కృష్ణారావు, ఆశి గౌరీశంకర్‌రెడ్డి, శంకరరావు, నాగమణి, పాల్గొన్నారు.

## బిపిడిపి, జిపిడిపిలపై రెండు రోజులు శిక్షణ కార్యక్రమం

**కంచిలి, నవంబర్ 14 ప్రభాతవార్త**



కంచిలి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బ్లాక్ పంచాయత్ డెవలప్‌మెంట్ ప్లాన్, గ్రామ పంచాయత్ డెవలప్‌మెంట్ ప్లాన్‌లపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమంను సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మరియు పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించి 2024-25 ఆర్థికసంవత్సరంనకు సంబంధించి మండల మరియు పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారీలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి మండల మరియు పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు రచనలో సమన్వయంతో పని చేయాలని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధుల ద్వారా పంచాయతీల ఆర్థిక పరిపుష్టత చేకూరి దేశ అభివృద్ధికి పాటు పడాలని, మన దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని చెప్పిన మహాత్మాగాంధీ మాటను ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, వి.తిరుమలరావు, ఎంపీడీఓ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అందరు గౌరవ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## అబ్బురపర్చిన గణిత అంగుష్టావధానం

**కంచిలి, నవంబర్ 14 ప్రభాతవార్త**



కంచిలి మండలం చొట్రాయిపురం ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మద్దు తిరుపతిరావు సమన్వయకర్తగా వ్యవహరిస్తూ విద్యార్థులు ఉలాల నందు (3వ) అందాల సంజన (5)లచే నిర్వహించిన వినూత్న గణితకార్యక్రమం గణిత అంగుష్టావధానం మిగతా విద్యార్థులకు అద్భుతం అబ్బురపర్చింది. ఈ కార్యక్రమంనకు గౌరవ అతిథిగా హాజరైన మాజీ ఎస్ఎంసి చైర్మన్ కర్రి సుందరరావు జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చల్ల లింగమూర్తి, హేమలత పాల్గొన్నారు.

## కొత్తూరు శాఖా గ్రంథాలయంలో ఘనంగా ప్రారంభమైన వారోత్సవాలు



**కొత్తూరు, నవంబర్ 14 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నవంబర్ 14 జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శాఖా గ్రంథాలయ అధికారిణి టి.ఇందిర ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమానికి స్థానిక ఎంపీడీఓ వి.నీరజ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బందారు రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలో గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని గ్రంథాలయాల విశిష్టతను తెలియజేశారు. దీంతో పాటు ఆయన చదువుకునే రోజుల్లో నిత్యం గ్రంథాలయానికి వెళ్లి చేసిన పఠనం గురించి తెలియజేశారు. స్వతహాగా ఆయన ఎదుగుదలకు గ్రంథాలయాలు ఏ మేరకు దోహదపడ్డాయో ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నేటి తరం పిల్లలు సెల్‌ఫోన్‌లకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల హిస్టరీ అధ్యాపకులు ఎన్.అప్పన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.ప్రసాదరావు, మహర్షి విద్యాలయ ప్రిన్సిపాల్ ముగితి రాంబాబు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వి.అప్పలనాయుడులతో పాటు గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెదేపా సభ్యత్వం కార్యకర్తలకు ఒక భరోసా : తెదేపా నేత లోతుగెడ్డ

**కొత్తూరు, నవంబర్ 14 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం సిరుసువాడ గ్రామంలో స్థానిక సర్పంచ్ వలురౌతు పోలినాయుడు ఆధ్వర్యంలో మండల తెదేపా నేత మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు నాయకత్వంలో గురువారం సాయంత్రం జోరుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరిగాయి. మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు టీడీపీ సభ్యత్వం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. తెదేపా సభ్యత్వం ప్రతి ఒక్కరికీ ఒక భరోసా అని, ఈ సభ్యత్వం ద్వారా 5 లక్షల రూపాయలు ఇన్సురెన్స్ వర్తిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కొయిలాపు సంజీవరావు, పడాల వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



**సీతంపేట, నవంబర్ 14 ప్రభాతవార్త**

మర్రి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు వాటి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం పాలకొండ అగ్నిమాపక శాఖ అధికారి జామి సర్వేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రమాదాల్లో గాయపడిన వారిని సురక్షిత ప్రదేశానికి తరలించి, ఊపిరితిత్తుల్లో చేరిన విష వాయువులు లేదా అధికంగా మింగిన నీరు బయటకు వచ్చే విధంగా చేయు సిల్వస్టర్ పద్ధతిని తర్ఫీదు చేయించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మాన శ్రీరామ్మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ కిల్లి వరహ నరసింహం, గణిత లెక్చరర్ కొల్లి మహేష్, ప్రధానోపాధ్యాయులు రోణంకి వాసుదేవరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.కిషోర్‌బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.రవి, ఎం.రామారావు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**సంతబొమ్మాళి, నవంబర్ 14 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ వారోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ వారోత్సవాలకు మండల విద్యాశాఖ అధికారి జలుమూరు చిన్నవాడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వారోత్సవాలల్లో వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలు, గ్రంథాలయాధికారి రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కామరాజు, రామారావు, ఉపాధ్యాయులు భాస్కరరావు, మల్లేశ్వరరావు, ప్రసాద్, రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నలంద పబ్లిక్ స్కూల్‌లో బాలల దినోత్సవం



**మెళియాపుట్టి, నవంబర్ 14 ప్రభాతవార్త**

బాలల దినోత్సవం సందర్భంగా మెళియాపుట్టి మండలంలోని నలంద పబ్లిక్ స్కూల్‌లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదట ప్రిన్సిపాల్ జయజయస్ ప్రతాప్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల అలంకరించారు. తర్వాత నెహ్రూ భారతదేశానికి చేసిన సేవలను బాలబాలికలకు చెప్పడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిర్మాణాలు పటిష్టంగా జరగాలి

**వీరఘట్టం, నవంబర్ 14 ప్రభాతవార్త**



మండలంలో ఉపాధి పథకం ద్వారా నిర్మిస్తున్న వివిధ రకాల నిర్మాణాలు పటిష్టంగా చేపట్టాలని ఏపీడీజి శ్రీహర్రావు అన్నారు. గురువారం మండలంలోని దశుమంతపురం గ్రామంలో నిర్మిస్తున్న క్యాటిల్ షెడ్ నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడారు. నిర్మాణాలు పటిష్టంగా జరగాలని ఇందులో ఎటువంటి రాజీ పడకూడదని ఆయన చెబుతూ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈయనతో పాటు ఏపీఓ జి.సత్యంనాయుడు, గ్రామపెద్దలు అలుబిల్లి కుమారస్వామి, సాకేటి సింహాచలంతో పాటు టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## గుండెపోటుతో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మృతి

**సంతబొమ్మాళి, నవంబర్ 14 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలం గృహనిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు (52) గుండెపోటుతో గురువారం మృతి చెందారు. కోటబొమ్మాళి మండలం నీలంపేటకు చెందిన ఈయన రెండు రోజుల క్రితం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు శ్రీకాకుళం మెడికవర్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం 5.30 గంటలకు మృతిచెందారు. ఈయనకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. ఈయన అకాల మరణానికి మండలస్థాయి అధికారుల, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

15-11pg10exVTW.qxd:15-11pg10exVTW.qxd 1/1/02 8:37 AM Page 1



## వెస్టిండీస్‌తో భారత్ మహిళా సిరీస్ ఖరారు



**తదుపరి ఐర్లాండ్‌తో షెడ్యూల్ ప్రకటించిన బిసిసిఐ**

**ఢిల్లీ:** భారత్ మహిళా క్రికెట్ జట్టు షెడ్యూల్ ఖరారైంది. వచ్చే నెలలో భారత్ మహిళా జట్టు వెస్టిండీస్‌తో 3 వన్డేలు, 3 టీ20లు ఆడనుంది. దాంతో పాటు జనవరిలో స్వదేశంలో ఐర్లాండ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఈ మూడు సిరీస్‌ల కోసం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు షెడ్యూల్ ప్రకటించింది. డిసెంబరు 15 నుండి వెస్టిండీస్ మహిళల జట్టు భారత్‌లో పర్యటించనుంది. ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో వెస్టిండీస్‌తో టీమిండియా వరుసగా మూడు టీ20లు ఆడనుంది. రెండు జట్ల మధ్య డిసెంబరు 15, 17, 19వ తేదీల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆ తర్వాత వడోదరలో డిసెంబరు 22, 24, 27వ తేదీల్లో మూడు వన్డేలు ఆడనున్నాయి. అనంతరం వచ్చే ఏడాది జనవరి 10, 12, 15వ తేదీల్లో రాజ్‌కోట్‌లో ఐర్లాండ్‌తో భారత్ మహిళా జట్టు మూడు వన్డేల సిరీస్ ఆడుతుంది. ఇక వచ్చే ఏడాది భారత్ వేదికగా మహిళల వన్డే ప్రపంచ కప్ జరగనుండగా, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ సిరీస్‌లు జరనున్నాయి.

## 3 గేములు డ్రా చేసుకున్న అర్జున్



**ఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ ఇండియా ర్యాపిడ్ టోర్నమెంట్ ఓపెన్ విభాగంలో తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్ తొలి రోజు ఆడిన మూడు గేములను డ్రా చేసుకున్నాడు. కోల్‌కతాలో జరుగుతున్న ఈ టోర్నీలో అర్జున్–నిహాల్ సరీన్ తొలి గేమ్ 44 ఎత్తుల్లోను, అర్జున్–విదిత రెండో గేమ్ 35 ఎత్తుల్లోను, అర్జున్–నారాయణన్ మూడో గేమ్ 67 ఎత్తుల్లో డ్రాగా ముగిశాయి. ఇక మహిళల విభాగంలో భారత్ స్టార్స్ కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, దివ్య కూడా తమ తొలి మూడు గేములను డ్రా చేసుకున్నారు.

# టి20లో చిత్తుగా ఓడిన పాకిస్థాన్

### 29 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు

**ఢిల్లీ:** టీ20 సిరీస్‌లో పాకిస్థాన్‌పై ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. బ్రిస్బేన్ వేదికగా పర్యాటక జట్టును చిత్తుగా ఓడించి 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. గాబా స్టేడియంలో ఆసీస్–పాక్‌కు మధ్య గురువారం టీ20 సిరీస్ తొలి మ్యాచ్ జరిగింది. వర్షం కారణంగా ఆలస్యంగా మొదలైన ఈ మ్యాచ్‌ను 7 ఓవర్లకు కుదించారు. ఈ క్రమంలో టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. ఓపెనర్లు మాథ్యూ షార్ట్ 7 పరుగులు, జేక్ ఫ్రేజర్ మెగర్క 9 పరుగులు చేసి సింగిల్ డిజిట్ స్కోర్లక పెవిలియన్ చేరారు. అయితే వన్‌డౌన్ బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ 19 బంతుల్లో 43 పరుగులతో సీన్ మారింది. ధనాధన్ ఇన్నింగ్స్‌తో





మాక్సీ చెలరేగగా, నాలుగో నంబరు బ్యాటర్ టిమ్ డేవిడ్ మాత్రం 10 పరుగులు చేసి విఫమయ్యాడు. ఈ క్రమంలో మాక్సీకి తోడైన మార్కస్ స్టొయినిస్ 7 బంతుల్లో 21 పరుగులు చేసిన నాటౌట్‌గా స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. మాక్సీ, స్టొయినిస్ విధ్వంసకర బ్యాటింగ్ కారణంగా ఆస్ట్రేలియా నిర్ణీత 7 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 93 పరుగులు చేసింది. పాక్ బౌలర్లలో అబ్బాస్ అఫ్రిది 2 వికెట్లు తీయగా, షాహిన్ అఫ్రిది, నసీం షా ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. అయితే లక్ష్య ఛేదనలో ఆరంభం నుంచే పాకిస్థాన్ తడబాటుకు గురైంది. ఆస్ట్రేలియా పేసర్లు నిప్పులు చెరగడంతో 64 పరుగులకే చేతులెత్తేసింది. ఓపెనర్ సాహిబ్ జాదా ఫర్హాన్ 8 పరుగుల వద్ద ఔట్ చేసిన స్పెన్సర్ జాన్సన్ వికెట్ల వేట మొదలుపెట్టగా, జేవియర్ బార్ట్‌లెట్ మహ్మద్ రిజ్వాన్ ఒక్క పరుగు చేయకుండానే డకౌట్ చేశాడు. అనంతరం ఉస్మాన్ ఖాన్ 4 పరుగుల వద్ద అతడినీ పెవిలియన్‌కు పంపాడు. తర్వాత నాథన్ ఎల్లిస్ బాబర్ ఆజాం 3 పరుగులు, ఇర్ఫాన్ ఖాన్ వికెట్టు కూల్చాడు. ఈ క్రమంలో మరోసారి రంగంలోకి దిగిన బార్ట్‌లెట్ మహ్మద్ రిజ్వాన్‌ను డకౌట్ చేశాడు. అనంతరం ఉస్మాన్ ఖాన్ 4 పరుగులను కూడా అతడు పెవిలియన్‌కు పంపాడు. ఈ క్రమంలో పాకిస్థాన్ 7 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 64 పరులు చేసింది. ఫలితంగా ఆస్ట్రేలియా చేతిలో 29 పరుగులు తేడాతో ఓడిపోయింది.




# ఆ నలుగురే టార్గెట్

### ఆర్టీఎం ద్వారా అన్‌క్యాప్డ్‌పై దృష్టి

### రూ.45 కోట్లతో వేలానికి సన్ రైజర్స్ రెడీ

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మెగా వేలానికి సమయం దగ్గర పడుతుండటంతో, కావ్య నేతృత్వంలోని సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంఛైజీ తమ టీమ్‌ను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. వేలంలో టాలెంటెడ్ ప్లేయర్లను కొనుగోలు చేయడమే లక్ష్యంతో ఉంది. ఆటగాళ్ల కొనుగోలుకు ఫ్రాంఛైజీకి రూ.120 కోట్ల పర్స్ ఎమౌంట్‌కు అనుమతి ఉంది. ఇప్పటికే హైదరాబాద్ 5 గురిని రిటైన్ చేసుకోగా, ఇక ఇప్పుడు రైట్ టు మ్యాచ్ (ఆర్‌టిఎం) కార్డుతో అన్ క్యాప్డ్ క్రికెటర్లను మాత్రమే తీసుకునే అవకాశం ఉంది. దీంతో నలుగురు యువ ప్లేయర్లపై సన్ రైజర్స్ గురి పెట్టింది. రిటైన్ చేసుకున్న ప్లేయర్లకు సన్ రైజర్స్ రూ.75 కోట్లు చెల్లించాల్సి వచ్చింది. హైన్రిచ్ క్లాసెన్, పాట్ కమిన్స్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీస్ కుమార్‌రెడ్డిని అట్టిపెట్టుకోగా, ఇక హైదరాబాద్ పర్సులో రూ.45 కోట్లు మిగిలి ఉన్నాయి. ఈ సొమ్ముతో ఆర్‌టిఎం కార్డు ద్వారా నలుగురు ప్లేయర్లపై సన్ రైజర్స్ దృష్టిసారించింది.

చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌లో ఆడిన అనుభవం కలిగిన 22 ఏళ్ల ఆకాష్ సింగ్‌ను లక్ష్యంగా చేసుకోనున్నట్లు సమాచారం. గత సీజనులో ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడకపోయినా, రంజీ ట్రోఫీ–2024–25లో బరోడా తరపున 4 ఇన్నింగ్స్‌ల్లో 5 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఆర్‌టిఎంతో అతడిని దక్కించుకుంటే దీర్ఘకాలికంగా జట్టుకు ఉపయోగపడతాడని భావిస్తోంది. అలాగే 23 ఏళ్ల పవర్ హిట్టర్ 2020లో అరంగేట్రం చేసినప్పటి నుండి సన్ రైజర్స్ హైదరాబాద్‌లో ఉన్నాడు. గత సీజన్‌లో మొత్తం 16 మ్యాచ్‌లు ఆడిన అబ్దుల్ సమద్ 168.51 స్ట్రైక్ రేట్‌తో 182 పరుగులు చేశాడు. కీలక సమయాల్లో రన్స్ ఎన్నో సార్లు జట్టును ఆదుకున్న సమద్‌ను ఆర్‌టిఎం కార్డు ద్వారా లాక్ చేయడానికి ప్రయత్నిస్తోంది. ఇప్పటి వరకూ 50 మ్యాచ్‌లు ఆడిన సమద్ 146.1 స్ట్రైక్ రేట్‌తో 577 పరుగులు చేశాడు. అలాగే బహుముఖ ఆల్ రౌండర్ సన్వీర్ సింగ్ 2023లో టీమ్‌లో చేరినప్పటి నుండి 6 గేములు ఆడిన అతనికి కొన్ని మ్యాచ్‌లో మాత్రమే ఆడే అవకాశం వచ్చింది. పవర్ హిట్టర్, మీడియం పేసర్‌గా మంచి ప్రొఫైల్ ఉండటంతో లోయర్ ఆర్డర్‌లో హిట్టర్ పాత్ర పోషించడంతో పాటు, బంతితో కూడా సత్తా చాటగలడు. అతడు 6 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 25 పరుగులు చేశాడు.

ఈ 28 ఏళ్ల సన్వీర్ 30 మ్యాచ్‌ల్లో ఒక అర్ధ సెంచరీతో సహా, 318 పరుగులు చేసి 5 వికెట్లు పడగొట్టాడు. మరో వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ ఉపేంద్ర సింగ్ యాదవ్‌ను జట్టులోకి తీసుకోవడం ద్వారా హైన్రిచ్ క్లాసెన్‌కు బ్యాకప్‌గా సెట్ చేయవచ్చని ఆలోచిస్తోంది. ఐపీఎల్‌లో అతడు అరంగేట్రం చేయనప్పటకీ, టీ20లో అతని ట్రాక్ రికార్డు ఆశాజనకంగా ఉంది. 28 ఏళ్ల ఈ యువకుడు 37 టీ20ల్లో 135.28 స్ట్రైక్ రేట్‌తో ఒక సెంచరీ, 4 అర్ధ సెంచరీలతో మొత్తం 947 పరుగులు చేశాడు. అతని అనుభవం, మంచి స్ట్రైక్ రేట్‌తో స్కోర్ చేయగల సామర్థ్యం బ్యాటింగ్ లైనప్‌కు మరింత బలాన్ని తీసుకువస్తుందని సన్ రైజర్స్ భావిస్తోంది.

# వన్డే సిరీస్‌లో శ్రీలంక బోణీ

### న్యూజిలాండ్‌కు ఘోర అవమానం

**ఢిల్లీ:** స్వంతగడ్డ మీద న్యూజిలండ్‌తో వన్డే సిరీస్‌ను శ్రీలంక విజయంతో ప్రారంభించింది. డంబుల్లా వేదికగా జరిగిన మ్యాచ్‌లో 45 పరుగుల తేడాతో పర్యాటక న్యూజిలాండ్ జట్టును ఓడించింది. తొలి వన్డేలో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లలో పాతుమ్ నిసాంక 12 పరుగులతో నిరాశపరచినా, అవిష్క ఫెర్నాండో 115 బంతుల్లో 100 పరుగులతో అద్భుత శతకంతో మెరిశాడు. అతడికి తోడుగా వన్‌డౌన్ బ్యాటర్ కుశాల్ మెండీస్ 126 బంతుల్లో 143 పరులతో భారీ సెంచరీ చేసి విధ్వంసం సృష్టించారు. ఇక చరిత్ అసలంక సైతం కెప్టెన్ ఇన్నింగ్స్‌లో 28 బంతుల్లో 40 పరుగులతో అలరించాడు.





ఈ ముగ్గురి అద్భుత బ్యాటింగ్ కారణంగా శ్రీలంక 49.2 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 324 పరుగుల స్కోరు చేసింది. వర్షం అడ్డంకిగా మారడంతో అంపైర్లు ఈ మ్యాచ్‌ను కాసేపు నిలిపివేశారు. అనంతరం డక్‌వర్త్ లూయిస్ పద్దతిన న్యూజిలాండ్ లక్ష్యాన్ని 27 ఓవర్లలో 221 పరుగులుగా నిర్ధేశించారు. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ నిర్ణీ 27 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి కేవలం 175 పరుగులే చేసింది. ఓపెనర్లు విల్ యంగ్ 48 పరుగులు, టిమ రాబిన్సన్ 35 పరుగులు, మిడిలార్డర్ మిచెల్ బ్రాస్‌వెల్ 34 పరుగులతో నాటౌట్‌గా ఫర్వాలేదనిపించగా, మిగిలిన వాళ్లంతా దారుణంగా విఫలమయ్యారు. కాగా ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ బ్యాటర్లు హెన్రీ నికోల్స్ 6 పరుగులు, మార్క్ చాఫ్‌మన్ 2 పరుగులు, గ్లెన్ ఫిలిప్స్ 9 పరుగులతో నిరాశపరగా, మిచ్ హే 10 పరుగులు, కెప్టెన్ మిచెల్ సాంట్నర్ 9 పరుగులు, నాథన్ స్మిత్ 9 పరుగులు, జాకోబ్ డఫీ 4 పరుగులతో నాటౌట్‌గా మిగలగా, ఇష్ సోధి ఒక్క పరుగు కూడా చేయకుండా లంక బౌలర్ల ధాటికి చేతులెత్తేశారు. దీంతో 45 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఓటమి పాలైంది.

# వడ్డీరేట్లు తగ్గాలంటున్న కేంద్రమంత్రి

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ఒకపక్క అమెరికాలో సెంట్రల్ బ్యాంక్ ఫెడ్ వరుసగా తన వడ్డీరేట్లను తగ్గిస్తూనే ఉంది. అయితే ఇండియాలో రిజర్వు బ్యాంక్ మాత్రం రేట్లను తగ్గించకుండా యథాతథంగా కొనసాగించటంపై ఆందోళనలు వ్యక్తం అవుతున్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వు బ్యాంక్ ఖచ్చితంగా తన వడ్డీ రేట్లను తగ్గించాల్సిందేనని తాజాగా నవంబర్ 14న పేర్కొన్నారు. ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని రేట్లను తగ్గించడంపై ఎంపిక చేసుకోవడం లోపభూయిష్టమైన సిద్ధాంతంగా గోయల్ పేర్కొన్నారు. అలాగే డిసెంబర్ నాటికి ద్రవ్యోల్బణం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి మోడీ ప్రభుత్వ హయాంలో ద్రవ్యోల్బణం అత్యల్పంగా ఉందని గోయల్ పేర్కొన్నారు. ఇదే క్రమంలో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు వెళ్లిపోవటంపై కూడా ఆయన తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. దేశీయ ఇన్వెస్టర్లు దీర్ఘకాలికవ్యూహంతో మార్కెట్లలో పెట్టుబడులు పెట్టాలని క్వార్టర్లీ చిత్రాన్ని చూసి ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆయన పేర్కొన్నారు. కూరగాయల ధరలు భారీగా పెరగటంతో ఇండియాలో రిటైల్ ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 14 నెలల గరిష్ట స్థాయికి చేరుకున్న తరుణంలో వడ్డీ రేట్లను తగ్గించాలనే డిమాండ్ సర్వత్రా పెరుగుతోంది. అయితే పీయూష్ గోయల్ చేసిన కామెంట్లపై రిజర్వు బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ తాజాగా స్పందించారు. ఖచ్చితంగా వడ్డీ రేట్లను తగ్గించాలి అని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గురువారం చెప్పిన కొద్ది క్షణాల తర్వాత దాస్ ఇలా పేర్కొన్నారు. సెంట్రల్ బ్యాంకర్లకు అనేక సవాళ్లు ఉంటాయని, ఒకవైపు చాలా తక్కువ లేదా చాలా ఆలస్యంగా చేయడం, మరోవైపు చాలా ఎక్కువ లేదా చాలా తొందరగా చేయడం అనే సమస్యలు తమకు ఎల్లప్పుడూ ఉంటూనే ఉంటాయని దాస్ పేర్కొన్నారు. ఈ క్రమంలో డిసెంబర్ నెలలో జరిగే ద్రవ్యవిధాన సమీక్షలో ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారనే విషయాన్ని మాత్రం ప్రస్థావించలేదు. ఇదే క్రమంలో పీయూష్ గోయల్ కార్పొరేట్ కంపెనీలకు సైతం కీలక విజ్ఞప్తి చేశారు. మార్కెట్లో ప్రస్తుతం ప్రజల నుంచి వస్తువులు సేవలకు డిమాండ్ తగ్గినందున ఆర్థిక వ్యవస్థలో మందగమనం కొనసగుతోంది. ఈ క్రమంలో వినియోగదారులను ఆకట్టుకునేందుకు కంపెనీలు లాభాల మార్జిన్ కంటే పోటీతత్వంతో కూడిన రేట్లకు వస్తువులను విక్రయించాలని సూచించారు. ఈ క్రమంలో ఇటీవల మార్కెట్లో లిస్ట్ అయిన హ్యుందాయ్ మోటార్స్ ఇండియాను ఉద్దేశించి మాట్లాడుతూ కంపెనీ నికర లాభం 910 శాతం మధ్య ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఈ క్రమంలో మంత్రి కంపెనీ పేరును మాత్రం ప్రస్తావించలేదు.



# టాప్ గేర్‌లో టూ వీలర్ సేల్స్

**ముంబై, నవంబరు 14:** సొసైటీ ఆఫ్ ఇండియన్ ఇటీవల విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో మొత్తం ద్విచక్ర వాహనాల అమ్మకాలు 2023 అక్టోబర్‌లో 18.96 లక్షల యూనిట్లతో పోలిస్తే ఈ ఏడాది అక్టోబర్‌లో 14.2శాతం పెరిగి 21.64లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. కార్లు, ఎస్‌యూవీలతో సహా ప్యాసింజర్ వాహన విక్రయాలు కూడా అక్టోబర్‌లో వారి అత్యధిక నెలవారీస్థాయి 3.93లక్షల యూనిట్లకు పెరిగాయి. అంటే బేస్ ఫిగర్ కంటే 0.9శాతం పెరుగుదల నమోదైంది. అక్టోబర్ 2024లో రెండు ప్రధాన పండుగలు దసరా, దీపావళి రెండూ ఒకే నెలలో రావడంతో ఈస్థాయి అమ్మకాలు సాధ్యమయ్యాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే కొత్త వాహనాలపై వినియోగదారులను ఆకర్షించేలా వివిధకంపెనీలు ఇచ్చిన ఆఫర్లవల్ల కూడా కొనుగోళ్లు పెరిగాయని పేర్కొంటున్నారు. ప్యాసింజర్ వాహనాలు 2024 అక్టోబర్‌లో అత్యధికంగా 3.93లక్షల యూనిట్ల అమ్మకాలను నమోదు చేశాయి. వాహన రిజిస్ట్రేషన్ డేటాలో కూడా ఈవృద్ధి నమోదైంది. అక్టోబర్ 2023తో పోల్చితే 2024 అక్టోబర్‌లో ప్యాసింజర్ వాహనాలు, ద్విచక్ర వాహనాల రిజిస్ట్రేషన్‌లో 30శాతం కంటే ఎక్కువ వృద్ధి కనిపించిందని నిపుణులు చెబుతున్నారు. అయితే గత అక్టోబర్‌తో పోలిస్తే త్రీవీలర్‌లు అంతకుముందు సంవత్సరం అక్టోబర్‌తో పోలిస్తే 0.7 శాతం తగ్గాయి. అక్టోబర్ 2024లో



0.77 లక్షల యూనిట్ల అమ్మకాలు జరిగాయి. అయితే గత అక్టోబర్‌తో పోలిస్తే రిజిస్ట్రేషన్‌లో 11 శాతం వృద్ధి కనిపించిందని పేర్కొంటున్నారు. ఈ సంవత్సరం సాధారణ రుతుపవనాల కారణంగా మెరుగైన పంట దిగుబడి వల్ల వ్యవసాయ రంగంలో అధిక ఆదాయాలు లభించినందున ద్విచక్ర వాహనాల అమ్మకాలు పెరగాయని అంచనా వేస్తున్నారు. అలాగే ప్రభుత్వం వివిధ పంటల కనీస మద్దతు ధరను పెంచడం కూడా రైతుల ఆదాయాన్ని పెంచడానికి దోహదపడిందని నిపుణులు చెబుతున్నారు. భారతదేశానికి సంబంధించిన ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ సెక్టార్‌లో కూడా ఇది స్పష్టంగా కనిపించిందని వివరిస్తున్నారు. ఇటీవల వెల్లడైన ఓ సర్వే ప్రకారం ఈ యేడాది జూలైసెప్టెంబర్ త్రైమాసికంలో ఎఫ్‌ఎంసీజీ వస్తువుల అమ్మకాలు విలువ ప్రకారం 5.7 శాతం, వాల్యూమ్ పరంగా 4.1 శాతం పెరిగాయి. గ్రామీణ డిమాండ్ కారణంగా వరుసగా మూడో త్రైమాసికంలో పట్టణ మార్కెట్ల కంటే వేగంగా వృద్ధి చెందింది.

# శక్తి పంప్స్ ఒక్కో షేరుకు 5 షేర్లు ఫ్రీ



**ముంబై, నవంబరు 14:** స్మాల్ క్యాప్ కంపెనీ శక్తి పంప్స్ లిమిటెడ్ తాజాగా కంపెనీ బోర్డు పెట్టుబడిదారులకు బోనస్ షేర్లను అందించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఒక్కో షేరు కలిగి ఉన్న ఇన్వెస్టర్లు 5 షేర్ల చొప్పున ఉచితంగా బోనస్ షేర్లను అందుకుంటారని కంపెనీ వెల్లడించింది. దీనికోసం రికార్డు తేదీగా నవంబర్ 25, 2024ను కంపెనీ డైరెక్టర్ల బోర్డు నిర్ణయించింది. దిలా ఉండగా కంపెనీ తన వాటాదారులకు గడచిన ఏడాది కాలంలో మంచి రాబడులను సైతం తెచ్చిపెట్టింది. కంపెనీ ఇటీవలి బోర్డు సమావేశం 5:1 నిష్పత్తిలో బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలిపింది. ఈ ఉచిత షేర్లను పొందటానికి అర్హతపొందాలంటే ఇన్వెస్టర్లుపైనపేర్కొన్న రికార్డు తేదీ నాటికి తమ డీమ్యాట్ ఖాతాల్లో షేర్లను హోల్డ్ చేయాల్సి ఉంటుంది. అప్పుడే కంపెనీ బుక్స్ రికార్డుల్లో పెట్టు బడిదారునిగా చేరటానికి వీలు ఉంటుంది. వాస్తవానికి కంపెనీ పుస్తకాల్లో ఉన్న వారికి మాత్రమే బోనస్ షేర్లు అందించబడతాయి కాబట్టి గడువు సమయం నాటికి అర్హత పొందటం అన్నింటి కంటే ముఖ్యమేనదిగా గుర్తుంచుకోవాలి. ఇదే క్రమంలో ప్రముఖ రీసెర్చ్ అనలిస్ట్ ఏఆర్ రామచంద్రన్ శక్తి పంప్స్ స్టాక్‌పై కొనుగోలు ధర లక్ష్యాన్ని అందించారు. ఇందులో భాగంగా కంపెనీ షేర్లకు టార్గెట్ ధరను రూ.4875గా ఉంచారు.

# 'ఎక్స్'కు లక్షల యూజర్లు గుడ్‌బై

**వాషింగ్టన్, నవంబరు 14:** అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత పెద్దఎత్తున యూజర్లు సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'ను వీడినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొన్ని కథనాలు వెలువడుతున్నాయి. దాదాపు 1,15,000 మంది అమెరికా యూజర్లు ఎన్నికల తర్వాత రోజు వెబ్‌సైట్‌లో తమ ఖాతాలను డీయాక్టివేట్ చేశారు. అయితే ఈ మొత్తం సంఖ్య కేవలం వెబ్‌సైట్ యూజర్‌లది మాత్రమే అని, మొబైల్ యాప్ ద్వారా డీయాక్టివేట్ చేసిన యూజర్ల సంఖ్య కాదన్న వార్తలు ప్రచురితమవుతున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ (డొనాల్డ్ ట్రంప్) విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ గెలుపులో ఎక్స్ అధిపతి ఎలాన్ మాస్క్ కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఆయన సోషల్‌మీడియా ప్లాట్ ఫామ్‌లో ఆందోళనలు కొనసాగుతున్నాయి. దేశ రాజకీయాలను ప్రభావితం చేయడానికి మాస్క్ దీన్ని వినియోగిస్తారని చాలా మంది అన్నారు. గతంలో నిషేధించిన ఖాతాలను పునరుద్ధరించడం, వెరిఫికేషన్ విధానాలను మార్చడం వంటి మాస్క్ నిర్ణయాలు పెద్ద ఎత్తున విమర్శలకు దారితీశాయి. స్థాయితో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వెరిఫికేషన్ బ్యాడ్జ్ కోసం డబ్బులు చెల్లించేలా తీసుకొచ్చిన మార్పులతో ప్లాట్‌ఫామ్ ప్రకటనల వ్యాపారం దెబ్బతింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ చుట్టూ కొనసాగుతున్న వివాదాల మధ్య ముగ్గురు ప్రముఖ పాత్రికేయులు ఈ వారంలోనే ఎక్స్‌ను వీడారు. చార్లీ వార్జెట్, న్యూయార్క్ టైమ్స్ మారా గే, మాజీసీఎన్‌ఎన్ యాంకర్ డాన్ లెమన్ ఈ మాధ్యమాన్ని వీడి బ్లూ స్కైలో చేరారు. బ్రిటన్ మీడియా సంస్థ 'ది గార్డియన్' కీలక నిర్ణయం తీసుకుంది. ఎక్స్ వేదికగా ఎటువంటి పోస్టులు చేయబోమని ప్రకటించారు. అందుకే ఈ మాధ్యమంలో జాత్యహంకారం, కుట్రలతోపాటు కలవరపరిచే అంశాలు కనిపిస్తున్నాయి. ఈ వేదికలో ఆందోళన కలిగించే అంశాలే ఎక్కువగా కనిపిస్తున్నట్లు ఆ సంస్థ తాజాగా గుర్తించింది. మొత్తంమీద ఈ వేదికగా ప్రయోజనాల కంటే ప్రతికూలతలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరోవైపు ఎక్స్ ప్రత్యామ్నాయ సోషల్ మీడియా వేదిక 'బ్లూస్కై' 90 రోజుల్లోనే దాని యూజర్ బేస్‌ను రెండింతలు పెంచుకుంది. ఈ సంఖ్య 15 మిలియన్లకు చేరుకుంది. కేవలం ఒక్క వారంలోనే మిలియన్ కొత్త సైన్ అప్‌లను అందుకుంది.




# ఫార్చ్యూన్ జాబితాలో ముఖేష్ అంబానీ

**న్యూఢిల్లీ,నవంబరు 14:** రంగంలో ఫార్చ్యూన్ (ఫార్చ్యూన్) అత్యంత శక్తివంతమైన 100 మంది వ్యక్తులలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినత ముఖేష్ అంబానీ ఒకరుగా నిలిచారు. ఈ జాబితాలో చోటుదక్కించుకున్న భారతీయ వ్యాపారవేత్త ఆయనొక్కరే కావడం విశేషం. శక్తిమంతుల జాబితాలో ఆయన 12వ స్థానంలో నిలిచారు. ఇంకా ఈ జాబితాలో ఆరుగురు భారతీయ సంతతి వ్యక్తులు ఉన్నారు. ఈ జాబితాలో చోటు దక్కించుకున్నవారు 40 మంది పరిశ్రమల నుండి ఉన్నారు. వీరిలో 30 నుండి 90 ఏళ్ల వరకు పలు వయసుల వారు ఉన్నారు. ఇందులో వ్యవస్థాపకులు, ప్రముఖ సంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు, ఆవిష్కర్తలు, ఇతర ప్రభావవంతమైన వ్యక్తులు ఉన్నారు. ఇక ఇందులో స్థానం పొందిన ఐదుగురు భారతీయ సంతతి సీఈవోలలో నలుగురు టెక్ దిగ్గజాల సీఈవోలు కాగా, ఒకరు మేకప్ బ్రాండ్‌ను నడుపుతున్నారు. భారతీయ సంతతికి చెందిన సత్య నాదెళ్ల ఫార్చ్యూన్ జాబితాలో 3వస్థానంలో ఉండగా గూగుల్ సీఇ సుందర్ పిచాయ్ కూడా ఈసారి టాప్ 10 అత్యంత శక్తివంతమైన వ్యక్తుల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఇక అడోబ్ సీఈవో శంతను నారాయణ్ 52వ స్థానంలో, యూట్యూబ్ సీఈఓ నీల్ మోహన్ 69వ స్థానంలో ఉన్నారు. వెంచర్ కేపిటలిస్ట్ వినోద్ ఖోస్లా 74వ ర్యాంక్, మేకప్ బ్రాండ్ ఐస్ లిప్స్ ఫేస్ (ఇఎల్‌ఎఫ్) సీఈవో తరంగ్ అమిన్ 94వ ర్యాంక్ దక్కించుకున్నారు.




## వాణిజ్యం

### నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాల నేపథ్యంలో వరుసగా ఆరో ట్రేడింగ్‌లో సూచీలు నష్టాలను మూటగట్టుకున్నాయి. ముఖ్యంగా ఎఫ్‌ఎంసీజీ కంపెనీలైన హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ వంటి షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవడం సూచీలపై ప్రభావం చూపింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌ఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 77,636.94 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో కొనసాగాయి. తర్వాత కాసేపు లాభాల్లోకి వెళ్లినప్పటికీ ఆ




ఆనందం ఎంతోసేపు నిలవలేదు. ఆపై రోజంతా నష్టాల్లోనే సూచి కదలాడింది. ఇంట్రాడేలో 77,424.81 పాయింట్ల వద్ద కనిష్టానికి చేసిన సూచి చివరికి 110.64 పాయింట్ల నష్టంతో 77,580,31 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 26.35 పాయింట్ల నష్టంతో 23,532.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరింత క్షీణించి 84.41కి చేరింది. హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టపోగా, అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.23 డాలర్ల వద్ద ట్రేడయింది. అదేవిధంగా బంగారం ఔన్సు 2546 వద్ద కొనసాగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No.1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.